# మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | శనివారం • 1-4-2023 • సంపుటి:7 • సంచిక:60 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


చైత్రమాసం, శనివారం, తిథి: ఏకాదశి, పూర్తిగా, నక్షత్రం: అశ్లేష, పూర్తిగా, వర్జ్యం: సా.6.06-7.52 వరకు, దుర్ముహూర్తం: ఉ.11,55-మ.12.44, రాహుకాలం: ఉ.9.17-10.48 వరకు

## చిన్న మొత్తాల పొదుపు పథకాల వడ్డీ రేట్లు పెంపు




2

## భారత్‌కు కొత్త విదేశీ వాణిజ్య విధానం

2 లక్షల కోట్ల డాలర్ల ఎగుమతులే లక్ష్యం



2

# తలసరిలో మనమే నంబర్ 1

### మోదీకి ఇష్టం లేకున్నా చెప్పక తప్పదు

### కేంద్రం సహకరించకున్నా గణనీయమైన వృద్ధి

### ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్



హైదరాబాద్, మార్చి 31 (మనం న్యూస్): తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ విజనరీతో రాష్ట్రం ఆర్థిక వృద్ధిలో అగ్రగామిగా నిలుస్తున్నదని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. కేంద్రం సహకరించకున్నా తెలంగాణ ఆర్థికంగా అగ్రస్థానంలో నిలుస్తున్నదని ట్విట్టర్‌లో ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ విజనరీతో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉన్నది. 2014-15 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,000 మాత్రమే. కానీ సీఎం కేసీఆర్ పటిష్ట ఆర్థిక ప్రణాళికతో 2022-23 ఆర్థిక సంవత్సరానికి రూ.3,17,000కు ఎగబాకింది. తొమ్మిదేండ్లలోనే అత్యధికంగా ..మిగతా 2లో

## సమర్థమైన నాయకత్వం ఉన్నప్పుడే అభివృద్ధిసాధ్యం

### మంత్రి కేటీఆర్



హైదరాబాద్, మార్చి 31 (మనం న్యూస్): గ్రామంలో సర్పంచ్ నుంచి రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి వరకు సమర్థమైన నాయకత్వం ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయకపోతే అభివృద్ధి జరగదని తేల్చిచెప్పారు. రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ యూనివర్సిటీలో ఉత్తమ గ్రామ పంచాయతీలకు అవార్డులను అందించిన సందర్భంగా మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. తెలంగాణ ..మిగతా 2లో

## కొవిడ్ కేసుల పెరుగుదలపై ఆందోళన వద్దు

### ఢిల్లీ సీఎం కేజ్రీవాల్



న్యూఢిల్లీ, మార్చి 31: దేశంలో మరోసారి కరోనా కేసులు పెరుగుతుండటం కలవరానికి గురిచేస్తోంది. గత 24 గంటల వ్యవధిలో దేశవ్యాప్తంగా మొత్తం 3,095 కొత్త కేసులు నమోదయ్యాయి. మరోవైపు దేశ రాజధాని ఢిల్లీలో రోజువారీ కేసుల సంఖ్య ఇటీవల 300 దాటింది. గత ఏడాది ఆగస్టు తర్వాత ఈ స్థాయిలో కేసులు నమోదు కావడం ఇదే మొదటిసారి. దీంతో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. అయితే, కేసుల పెరుగుదల విషయంలో స్థానికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నారు ..మిగతా 2లో

## కరోనా తర్వాత పెరిగిన గుండెపోటు మరణాలు


### ఐసీఎంఆర్ అధ్యయనంలో షాకింగ్ విషయాలు



న్యూఢిల్లీ, మార్చి 31: కొన్ని నెలలుగా గుండెపోటుకు సంబంధించిన షాకింగ్ ఘటనలు భారీగా వెలుగు చూస్తున్నాయి. పెళ్లి సమయంలో కళ్యాణ మండపంలో గుండెపోటుతో కొందరు, క్రికెట్ ఆడుతూ కొందరు చనిపోతున్నారు. కరోనా మహమ్మారి తర్వాత, ఇలాంటి సంఘటనల సంఖ్య పెద్ద ఎత్తున పెరిగినట్లు అనిపిస్తోంది. ఈ ఘటనలు చూస్తుంటే గుండెపోటు మరణాలకు కరోనాతో సంబంధం ఉందా అనే ప్రశ్న తలెత్తుతుంది. దీన్ని తెలుసుకునేందుకు ఐసీఎంఆర్ (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్) అధ్యయనం చేస్తోంది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్సుఖ్ మాండవ్య వెల్లడించారు.గుండెపోటు, కోవిడ్ కారణంగా సంభవించే మరణాల మధ్య సంబంధాన్ని అంచనా వేయడానికి ఐఇఋ అధ్యయనం చేస్తోందని కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవియా తెలిపారు. దీని ఫలితాలు 2 నెలల్లో రానున్నాయి. మన్సుఖ్ మాండవియా మాట్లాడుతూ కరోనా తర్వాత గుండెపోటు మరణాల రేటు పెరిగిందని అంగీకరించాడు. దీనిపై ఐసీఎంఆర్ అధ్యయనం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. తమ వద్ద ఉన్న టీకా గణాంకాలు ఆధారంగా ఐఇఋ గత 3-4 నెలలుగా అధ్యయనం ..మిగతా 2లో

## బెంగళూరు యువతిపై ఘోరం

### కారులోకి లాక్కెళ్లి సామూహిక అత్యాచారం!



బెంగళూరు, మార్చి 31: కర్ణాటక రాజధాని బెంగళూరులో దారుణం చోటుచేసుకుంది. 19 ఏళ్ల యువతిని కారులోకి బలవంతంగా లాక్కెళ్లిన నలుగురు దుండగులు.. ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. నగరంలోని ఓ పార్కులో తన స్నేహితుడితో కలిసి కూర్చుని ఉండగా అక్కడికి వచ్చిన దుండగులు యువతిని ఎత్తుకెళ్లి ఈ దారుణానికి ఒడిగట్టారు. ఈ ఘటనపై పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్న ..మిగతా 2లో


# భానుడి భగభగ

### ఏడు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు

### ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ

హైదరాబాద్, మార్చి 31 (మనం న్యూస్): రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగలకు జనాలు విలవిలలాడిపోతున్నారు. అయితే సోమవారం వరకు రాష్ట్ర వ్యాప్తంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావారణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. కొన్ని జిల్లాల్లో సాధారణం కంటే రెండు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

**ఆ ఏడు జిల్లాలు అప్రమత్తంగా ఉండాల్సిందే..**



నేటి నుంచి ఏప్రిల్ 3వ తేదీ వరకు ఆ ఏడు జిల్లాల ప్రజలు, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, ..మిగతా 2లో

# జగదభి రాముడి మహా పట్టాభిషేకం

### - హాజరైన రాష్ట్ర గవర్నర్ తమిళి సై

### - తిలకించి పులకించిన భక్తజనం

భద్రాచలం, మార్చి 31 (మనం న్యూస్) : భద్రాచలం కళ్యాణ రాముడు రాజాధిరాజుగా మారి శుక్రవారం పట్టాభిషేకుడై భక్తులకు కనువిందు చేశారు. తిరుకళ్యాణ మహోత్సవంలో భాగంగా శుక్రవారం నాడు భద్రాద్రి రామయ్య మహా పట్టాభిషేకం కన్నుల పండుగ జరిగింది .మిథిలా ప్రాంగణంలో జరిగిన ఈ వేడుక అత్యంత భక్తిభావంతో ఆహ్లాదకరంగా సాగింది . రామాలయం నుంచి శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని ఊరేగింపుగా మిథిలా స్టేడియం లోకి తీసుకు వచ్చారు అక్కడ స్వామివారిని వేంచేయింపజేసి అర్చకస్వాములు ప్రత్యేక పూజలు చేశారు .స్వామివారికి పాదుకలు,రాజదండం ,స్వర్ణ కిరీటం ,ధనుర్బాణాలు చేశారు మంగళ హారతులు ఇచ్చారు. వివిధ రకాల పారాయణలు



పఠించారు. శ్రీరామ పట్టాభిషేకం వేడుక జరుగుతున్నంతసేపు భక్తులు రామనామ చేశారు. పట్టాభి రాముని తిలకించి అశేష భక్తజనులు పునీతులయ్యారు పట్టాభిషేకం ..మిగతా 2లో

## హౌరాలో రామనవమి రోజు హింస

### బెంగాల్ గవర్నర్‌ని నివేదిక కోరిన అమిత్ షా



కోల్‌కతా, మార్చి 31: శ్రీరామ నవమి రోజు పశ్చిమ బెంగాల్ హౌరాలో తీవ్ర హింస చెలరేగింది. హౌరాలోని కాజీపారా, శిబ్ పూర్ ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. ఇరు వర్గాల మధ్య ఘర్షణలు చెలరేగడంతో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ఇదిలా ఉంటే నవమి తర్వాత రోజు కూడా హౌరాలో హింసాత్మక ఘటనలు జరిగాయి ..మిగతా 2లో

## ట్విట్టర్ టిల్లు, లిక్కర్ క్వీన్, హ్యాపీ రావు

### • వీళ్లే తెలంగాణను ఏలుతున్నారు • ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చలేదు

### • మోదీని తిడుతూ టైంపాస్ పాలిటిక్స్ చేస్తున్నా

### • బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

హైదరాబాద్, మార్చి 31 (మనం న్యూస్): బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా రాష్ట్ర పర్యటన రద్దవడం పట్ల తెలంగాణ బీజేపీ చీఫ్ బండి సంజయ్ వివరణ ఇచ్చారు. కొన్ని కారణాల వల్ల నడ్డా రాలేక పోయారని, మరోసారి వస్తానని చెప్పారని తెలిపారు. జేపీ నడ్డా, ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలోనే బీజేపీ అతి శక్తి వంతమైన పార్టీగా అవతరించిందని బండి సంజయ్ చెప్పుకొచ్చారు. శుక్రవారం సంగారెడ్డిలో జిల్లా పార్టీ కార్యాలయాల ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'తెలంగాణలో కాషాయపు రాజ్యం రావాలి. గతంలో బీజేపీని ఉత్తరాది పార్టీ అని విమర్శించారు. ఇక్కడ ఏ ఉప ఎన్నిక జరిగినా బీజేపీ గెలుస్తోంది.



ముఖ్యమంత్రి కుటుంబాన్ని ఎక్కడికక్కడ ప్రజలు అడ్డుకుంటున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఈ సర్కార్ నెరవేర్చలేదు. మోదీని తిడుతూ టైం పాస్ పాలిటిక్స్ ..మిగతా 2లో

## వంద కోట్ల ఇస్తే.. కేటీఆర్‌ను ఇష్టమొచ్చినట్టు మాట్లాడొచ్చా?

### టీఎస్‌పీఎస్సీని అవినీతి అడ్డాగా మార్చారు: టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 31 (మనం న్యూస్): వంద కోట్లు ఇస్తే.. కేటీఆర్‌ను ఇష్టం వచ్చినట్టు మాట్లాడొచ్చా? అంటూ టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీపై ఈడీకి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఇతర నేతలు ఫిర్యాదు చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్‌ను అవినీతి పరులకు అడ్డగా మార్చింది బీఆర్ఎస్ సర్కార్ అంటూ విరుచుకుపడ్డారు. చైర్మన్, మెంబర్‌లపై ఏదో ఒక ఆరోపణలు ఉన్నాయని, అనర్హులను సభ్యులుగా నియమించారని మండిపడ్డారు. ఉద్యోగాలు రాక వందలాది మంది చనిపోయినా కల్వకుంట్ల కుటుంబానికి చీమకుట్టినట్టైనా కావడం లేదని రేవంత్ ఆరోపణలు గుప్పించారు. ఒకవైపు పేపర్లు లీక్ అవుతుంటే ఇతర రాష్ట్రాల్లో



పార్టీ విస్తరణపై కేసీఆర్ జూబ్లీహిల్స్‌లో పార్టీలు చేసుకోవడంపై కేటీఆర్ బిజీగా ఉన్నారని తీవ్రంగా మండిపడ్డారు. ఆధారాలు బయటపెట్టిన ప్రతిపక్షాలకు సిట్ ద్వారా నోటీసులు ఇచ్చి భయపెడుతున్నారు.. ఇది ఆటవికమైన చర్య అంటూ మండిపడ్డారు. ప్రశ్న ..మిగతా 2లో

## రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పట్టిన గతే బీజేపీకి

### ఆర్థిక, వైద్యారోగ్య మంత్రి హరీష్ రావు



హైదరాబాద్, మార్చి 31 (మనం న్యూస్: రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పట్టిన గతే బీజేపీకి పడుతుందని వ్యాఖ్యానించారు వైద్యారోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు. ఆయన ఇవాళ మీడియాతో మాట్లాడుతూ.. నాడు కిరణ్ కుమార్ రెడ్డి రూపాయి ..మిగతా 2లో

## దేశంలో పెరిగిన నిరుద్యోగం

### • పెద్ద ఎత్తున ఖాళీలు • భర్తీ చేయని కేంద్ర ప్రభుత్వం

### • నిరుద్యోగుల జీవితాలతో కేంద్రం చలగాటం

### • సత్వరమే అన్ని పోస్టులను భర్తీ చేయాలి

### • బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు డిమాండ్



ఖమ్మం, మార్చి 31 (మనం బ్యూరో) : నిరుద్యోగ నిర్మూళనలో కేంద్ర ప్రభుత్వం చెపుతున్న దానికి చేస్తున్న దానికి అసలే పొంత నేలేదని, దేశంలో భారీ ఎత్తున ఉద్యోగ ఖాళీలు పేరుకుపోయి నిరుద్యోగం పెరిగి యువత ఉద్యోగ అవకాశాలు లేక తీవ్ర భయాందోళను ..మిగతా 2లో

## ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేసిన దేశపతి, నవీన్‌కుమార్, చల్లా



హైదరాబాద్, మార్చి 31 (మనం న్యూస్): ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీలుగా ఏకగ్రీవంగా ఎన్నికైన దేశపతి శ్రీనివాస్, కుర్మయ్యగారి నవీన్‌కుమార్, చల్లా వెంకట్రామ్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. శుక్రవారం ఉదయం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తన ఛాంబర్‌లో కొత్త ఎమ్మెల్యేలతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు వేముల ప్రశాంత్రెడ్డి, మహమూద్ అలీ, శ్రీనివాస్‌గౌడ్, మల్లారెడ్డి, ఎమ్మెల్సీ కవిత.. పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరై నూతన ఎమ్మెల్సీలను అభినందించారు. దేశపతి శ్రీనివాస్, నవీన్ కుమార్, చల్లా వెంకట్రాంరెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే.. ఈ ముగ్గురు బీఆర్ఎస్ అభ్యర్థులు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల ..మిగతా 2లో

## ఎంసెట్ పరీక్ష షెడ్యూల్లో మార్పులు



హైదరాబాద్, మార్చి 31 (మనం న్యూస్): తెలంగాణ ఎంసెట్ పరీక్ష షెడ్యూల్‌లో మార్పులు చోటుచేసుకున్నాయి. మే 7 నుంచి 11 వరకు జరగాల్సిన ఎంసెట్ ఇంజినీరింగ్ పరీక్ష తేదీల్లో మార్పులు చేసినట్లు రాష్ట్ర ..మిగతా 2లో

### మంచిమాట

మనసు చెప్పినట్టు మనం వినడం కాదు..
మనం చెప్పినట్టు మనసు వినేలా చేసుకోవాలి.

శుభోదయం

## చిన్న మొత్తాల పొదుపు పథకాల వడ్డీ రేట్లు పెంపు

న్యూఢిల్లీ, మార్చి 31: చిన్న మొత్తాల పథకాల్లో పొదుపు చేసుకునే వారికి ఊరటనిస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తొలి త్రైమాసికానికి చిన్నమొత్తాల పొదుపు పథకాల వడ్డీ రేట్లను సవరించింది.దీంతో సీనియర్ సిటిజన్ల పొదుపు పథకాలు, సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాల వడ్డీ రేట్లు మారనున్నాయి. మరోవైపు పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, సాధారణ సేవింగ్స్ డిపాజిట్ వడ్డీ రేట్లలో ఎలాంటి సవరణలు ప్రకటించలేదు. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ శుక్రవారం విడుదల చేసిన నోటిఫికేషన్లో పేర్కొంది. చిన్న మొత్తాల పొదుపు పథకాల వడ్డీ రేట్లను 70 బేసిక్ పాయింట్ల వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఏప్రిల్ 1 నుంచి కొత్త వడ్డీ రేట్లు అమల్లోకి వస్తాయని తెలిపింది. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్, పబ్లిక్ ప్రావిడెండ్ ఫండ్, కిసాన్ వికాస్ పత్ర, సుకన్య సమృద్ధి యోజన వంటి చిన్న మొత్తాల పొదుపు పథకాలపై ప్రతి మూడు నెలలకోసారి కేంద్రం వడ్డీ నిర్ణయిస్తుంది. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ ప్రస్తుతం ఏడు శాతం వడ్డీ ఇస్తుండగా.. ఏప్రిల్ 1 నుంచి 7.7 శాతం వడ్డీ ఇవ్వనున్నారు. సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ వడ్డీ రేటును 8 శాతం నుంచి 8.2 శాతానికి పెంచారు.అలాగే మంత్లీ ఇన్కమ్ స్కీ వడ్డీని 7.1 శాతం నుంచి 7.4 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించింది. కిసాన్ వికాస్ పత్ర వడ్డీ రేటును 7.2 శాతం నుంచి 7.5 శాతానికి పెంచారు. మెచ్యూరిటీ అయ్యే నెలలను 120 నుంచి 115కి తగ్గించారు. ఏడాది కాలపరిమితితో డిపాజిట్ వడ్డీ రేటును 6.6 శాతం నుంచి 6.8 శాతానికి, రెండేళ్ల డిపాజిట్ వడ్డీ రేటును 6.8 శాతం నుంచి 6.9 శాతానికి, మూడేళ్ల డిపాజిట్కు 6.9 శాతం నుంచి 7 శాతానికి పెంచారు. ఐదేళ్ల కాలపరిమితి డిపాజి వడ్డీరేటును 7 శాతం నుంచి 7.5 శాతం పెంచుతున్నట్లు ప్రకటించింది. ఐదేళ్ల రికరింగ్ డిపాజిట్పై 5.8 శాతం నుంచి 6.2 శాతానికి పెంచారు. సుకన్య సమృద్ధి యోజన పథకానికి ప్రస్తుతం 7.6శాతం వడ్డీ ఇస్తుండగా, ఏప్రిల్ 1వ తేదీ నుంచి 8.0 శాతం ఇవ్వనున్నారు.

## భారత్‌కు కొత్త విదేశీ వాణిజ్య విధానం

న్యూఢిల్లీ, మార్చి 31: భారత ఎగుమతుల్ని 2030 నాటికి రెండు ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కొత్త 'విదేశీ వాణిజ్య విధానాన్ని' ప్రవేశపెట్టింది. దీన్ని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ శుక్రవారం ఆవిష్కరించారు. 2023 ఏప్రిల్ 1 నుంచి ఈ నూతన విధానం అమల్లోకి రానుంది.ఎప్పటిలా ఐదేళ్ల కాలపరిమితితో కాకుండా ఈసారి ఎఫ్‌టీపీ కి ఎలాంటి గడువును నిర్దేశించలేదు. కావాల్సినప్పుడల్లా మార్పులు చేర్పులు ఉంటాయని 'డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్' సంతోష్ సారంగి ప్రకటించారు. ఈ ఆర్థిక సంవత్సరం మొత్తం ఎగుమతుల విలువ 760– 770 బిలియన్ డాలర్లుగా నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. క్రితం ఏడాది ఇది 676 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు గుర్తుచేశారు. ఇప్పటి వరకు అమల్లో ఉన్న విదేశీ వాణిజ్య విధానాన్ని 2015 ఏప్రిల్ 1న ప్రవేశపెట్టారు. ఐదేళ్ల గడువుతో దీన్ని అమల్లోకి తీసుకొచ్చారు. కానీ, మధ్యలో కొవిడ్ కారణంగా పలు దఫాల్లో పొడిగిస్తూ వచ్చారు. చివరిసారి 2022 సెప్టెంబరులో సవరించి 2023 మార్చి 31 వరకు పొడిగించారు. కొత్త ఎఫ్టీపీలో కొత్త పట్టణాలను 'టౌన్స్ ఆఫ్ ఎక్స్‌పోర్ట్ ఎక్సలెన్స్' కింద ఎంపిక చేశారు. ఫరీదాబాద్, మొరాదాబాద్, మీర్జాపూర్, వారణాసి ఇందులో ఉన్నాయి. ఇప్పటికే దేశవ్యాప్తంగా 39 పట్టణాలు టీఈఈల జాబితాలో ఉన్నాయి.

## కొవిడ్ కేసుల పెరుగుదలపై ఆందోళన వద్దు

(మొదటిపేజీ తరువాయి)

కరోనా పరిస్థి తులపై శుక్రవారం ఉన్నతాధికారులతో సమీ క్షా సమావేశం అనంతరం కేజ్రీవాల్ మీడి యాతో మాట్లాడారు. ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. 'స్థానికంగా కొత్త కేసుల పెరుగుదలకు కొవిడ్ 'ఎక్స్‌బీబీ 1.16 వేరియంట్' ప్రధాన కారణం. మొత్తం పాజిటివ్ కేసుల్లో 48 శాతం ఈ వేరియంట్‌కు చెందినవే ఉన్నాయి. ఈ రకం వేగంగా వ్యాపిస్తుంది. కానీ, తీవ్రమైనది కాదు. కొవిడ్ బాధితుల కోసం దిల్లీ ఆసుపత్రుల్లో 7,986 పడకలు సిద్ధం చేశాం. ఐసోలేషన్ వార్డులను నిర్వహించాలని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను ఆదేశించాం. తగినన్ని ఆక్సిజన్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయి. మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నాం. వైరస్ వ్యాప్తిని అంచనా వేసేందుకు.. మురుగు పరీక్షలు చేపడుతున్నాం. కొత్త వేరియంట్లను సకాలంలో గుర్తించేందుకు వీలుగా.. అన్ని కేసులను జీనోమ్ సీక్వెన్సింగ్ కోసం పంపుతున్నాం' అని కేజ్రీవాల్ తెలిపారు. ఇదిలా ఉండగా.. మార్చి 30న దిల్లీలో మొత్తం 295 కొత్త కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మృతి చెందారు.

## బెంగళూరు యువతిపై ఘోరం

(మొదటిపేజీ తరువాయి)

యువతి కోరమంగళ నేషనల్ గేమ్స్ విలేజ్ పార్కు వద్ద రాత్రి 9.30గంటల సమయంలో కూర్చొని ఉంది. అక్కడికి వచ్చిన నలుగురు యువకులు ఆమెను బలవంతంగా కారులోకి ఎక్కించి.. కదులుతున్న కారులోనే అఘాయిత్యానికి పాల్పడినట్టు పోలీసులు వెల్లడించారు. అయితే, ఆ సమయంలో ఆమె పక్కన తన స్నేహితుడు ఉండగా.. అతడిని బెదిరించి యువతిని బలవంతంగా కారులోకి లాక్కెళ్లినట్టు సమాచారం. అనంతరం దోమ్‌లూర్, ఇందిరానగర్, అనేకల్, నైస్రోడ్మీదుగా కారును నడుపుతూ తనపై కిరాతకానికి పాల్పడ్డారని బాధితురాలు వాపోయింది. మరుసటి రోజు తెల్లవారుజామున 4గంటల సమయంలో తన ఇంటికి సమీపంలోని రోడ్డుపక్కన వదిలి వెళ్లిపోయారని తెలిపింది. ఈ విషయం గురించి పోలీసులకు చెబితే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరించారని బాధిత యువతి ఫిర్యాదులో పేర్కొన్నట్టు పోలీసులు తెలిపారు. ఇంటికి చేరుకున్నాక ఆమెను చికిత్సనిమిత్తం ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం యువతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. నలుగురు నిందితులను నగరంలోని ఇజీపురాకు చెందిన సతీశ్, విజయ్, శ్రీధర్, కిరణ్లను గుర్తించి అరెస్టు చేశారు. వీరి వయసు 22 నుంచి 26 ఏళ్ల లోపే ఉంటుందని పోలీసులు వెల్లడించారు. ఈ నలుగురు నిందితులు ప్రైవేటు సంస్థల్లో చిన్నచిన్న ఉద్యోగాలు చేస్తుంటారని పోలీసులు పేర్కొన్నారు.

## హౌరాలో రామనవమి రోజు హింస

(మొదటిపేజీ తరువాయి)

కొంతమంది గుంపు ఇళ్లపై రాళ్ల దాడులు చేశారు. ఇదిలా ఉంటే బెంగాల్ లో పరిస్థితి ఆరాతీయడానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద్ బోస్, రాష్ట్ర బీజేపీ చీఫ్ సుకాంత మజుందార్లకు ఫోన్ చేశారు. గవర్నర్ నుంచి అమిత్ షా నివేదిక కోరినట్లు తెలుస్తోంది. కాజీపారా, శిబ్ పూర్ ప్రాంతాల్లో పోలీసులు గట్టి భద్రతను ఏర్పాటు చేశారు. ఘర్షణల్లో పాల్గొన్నవారిలో ఇప్పటి వరకు 36 మందిని అరెస్ట్ చేశారు. ఈ ఘర్షణలపై అధికార త్రుణమూల్ కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీల మధ్య విమర్శలు చెలరేగాయి. బీజేపీ కొందరు గుండాలను పంపించి ఘర్షణలకు పాల్పడుతుందని సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు. ఒక వర్గాన్ని లక్ష్యం చేసుకుని దాడులు చేస్తున్నారంటూ విమర్శించారు. హిందువులు శ్రీరామ నవమిని జరుపుకోండి కానీ రంజాన్ మాసం అయినందు వల్ల ముస్లిం ఏరియాలకు వెళ్లవద్దని ఆమె సూచించారు. ఇదిలా ఉంటే బెంగాల్ లో మమతా బెనర్జీ హిందువులను పట్టించుకోవడం లేదని బీజేపీ ఆరోపించింది. బీజేపీ ఎంపి లాకెట్ ఛటర్జీ బెంగాల్లో హిందువులు ముప్పులో ఉన్నారు అని ఆరోపించారు మరియు రాష్ట్ర హోం మంత్రిగా ఉన్ బెనర్జీ బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడ్డారని ఆరోపించారు. తృణమూల్ నేత అభిషేక్ బెనర్జీ రామ నవమిలో తుపాకులతో పాల్గొన్న వారి వీడియోను షేర్ చేశారు. బీజేపీ ఈ అల్లర్లపై ఎన్ఐఏ విచారణ జరపాలని కోల్‌కతా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

### సమర్థమైన నాయకత్వం ఉన్నప్పుడే

# అభివృద్ధి సాధ్యం

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రం వచ్చిన తర్వాత ఏడాదిన్నర పాటు పని చేశాను అని కేటీఆర్ తెలిపారు. గ్రామీణ నేపథ్యం గురించి తనకు చాలా తక్కువ తెలుసు. పల్లెలకు ఏం కావాలి. పల్లెల్లో ఏ అవసరాలు ఉన్నాయో ముఖ్యమంత్రికి బాగా తెలుసు. సర్పంచ్ కంటే ఎక్కువగా కేసీఆర్ ఆలోచిస్తారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన నాయకుడు కాబట్టి.. పల్లెలను అభివృద్ధి చేస్తున్నారు. పల్లెకు, పల్లె ప్రజలకు ఏం కావాలో కేసీఆర్‌కు తెలిసినంతగా దేశంలో ఏ నాయకుడికి తెలియదు. కేసీఆర్ తొలిసారి ఎమ్మెల్యే అయిన పుడు ఎన్ఐఆర్డీలో శిక్షణకు హాజరయ్యారు. రాష్ట్రంలోని అన్ని స్థాయిల్లో ప్రజాప్రతినిధులు ఏం విధులు నిర్వహించాలో అధ్యయనం చేశారు. తొలిసారి గెలిచిన ప్రజాప్రతినిధులకు తమ విధులపై పూర్తి అవగాహన ఉండట్లేదు. మన దేశంలో ప్రభుత్వ వ్యవస్థ ఐదు అంచెలుగా ఉంది. ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయకపోతే అభివృద్ధి జరగదు. ఎంపీటీసీలు గ్రామాలకు మండలానికి మధ్య సమన్వయకర్తగా ఉండాలి. జడ్పీటీసీలు మండలానికి, జిల్లా పరిషత్‌కు మధ్య సమన్వయకర్తగా ఉండాలి. ఐదంచెల వ్యవస్థలో ఎవరి పాత్ర ఏంటని తెలుసుకోనంత కాలం.. ప్రజాప్రతినిధులైనా, వ్యవస్థ అయినా ఎక్కడ వేసినా గొంగడి అక్కడే అన్న చందంగా ఉంటుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలవాలనే ఆరాటంతో అనేక హామీలు ఇస్తాం. ఆ హామీలను నెరవేర్చాల్సిన అవసరం ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు. పంచాయతీ సెక్రటరీ పోస్టు ఖాళీ అయితే తక్షణమే భర్తీ చేయాలని కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకు సంబంధించిన అధికారులు రాష్ట్రంలో పని చేస్తున్నారు. తెలంగాణలో గ్రామాలు ఎలా ఉన్నాయి. వారి సొంత రాష్ట్రాల్లో గ్రామాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకోండి. మాటలు మాట్లాడితే సరిపోదు. ప్రజల వద్దకు పాలన తీసుకుపోవాలనే సంకల్పం ఉండాలి. రాష్ట్ర ఏర్పాటుతోనే వికేంద్రీకరణ ఆగలేదు. అంతటితో ఆగకుండా 10 జిల్లాలను 33 జిల్లాలుగా మార్చుకున్నాం. 142 మున్సిపాలిటీలు ఉన్నాయి. 12,769 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. దీంతో సూక్ష్మంగా పని చేసేందుకు వీలు కలిగింది. వికేంద్రీకరణ వల్ల వేగంగా పనులు జరుగుతాయి. ఇప్పటి వరకు 79 జాతీయ అవార్డులు గెలుచుకున్నాం. గ్రామీణాభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉంది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# దేశంలో పెరిగిన నిరుద్యోగం

(మొదటిపేజీ తరువాయి)

చెందుతున్నారని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు కేంద్రంపై విరుచుకుపడ్డారు. దేశంలోని వివిధ శాఖల్లో భారీగా పేరుకుపోయిన ఖాళీలే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమని చెప్పారు. ఇందుకు సంబంధించి లోక్ సభలో తాను అడిగిన లిఖితపూర్వక ప్రశ్నకు ప్రధానమంత్రి కార్యాలయం ఈ మేరకు సమాధానం ఇచ్చిందని నామ తెలిపారు. గత ఐదేళ్లలో దేశ వ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు, ఇతర ప్రభుత్వ ఏజెన్సీలు సహా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న మొత్తం పోస్టుల వివరాలను సంవత్సరాల వారీగా తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని లిఖితపూర్వకంగా కోరానని తెలిపారు.ఖాళీల భర్తీకి ప్రభుత్వం తీసుకున్న చర్యలు వివరించాలన్నారు. రిక్రూట్మెంట్ ను ఎప్పటిలోగా పూర్తి చేస్తారో కూడా తెలియజేయాలని కోరారు. గత ఐదేళ్లలో శాశ్వత పోస్టుల సంఖ్యను తగ్గించింది నిజమేనా అని కేంద్రాన్ని ప్రశ్నించారు. శాశ్వత పోస్టుల ఖాళీలను తగ్గించడానికి గల కారణాలను వివరించాలని కోరారు. ఒక వైపు ఇంత పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఖాళీలు ఉన్నా భర్తీ చేయకుండా ఎందుకు నిరుద్యోగుల జీవితాలతో చలగాటమాడుతున్నారని నామ ధ్వజమెత్తారు. దేశ వ్యాప్తంగా వివిధ శాఖల్లో 979327 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు కేంద్రం సమాచారం ఇచ్చిందని, కానీ ఇంతకు మించే ఖాళీలు ఉన్నాయని అన్నారు. ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టులను సత్వరమే భర్తీ చేయాలని నామ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. డిఫెన్స్ సివిల్ విభాగంలో ఏకంగా 2,64,706 పోస్టులు ఖాళీగా ఉండడం దారుణమన్నారు. హెూం ఎఫైర్స్ లో 143536 పోస్టులు, ఆడిట్ 25, 934, పోస్టల్ 90050, మైన్స్ 7063,రైల్వేలో 2,93,943 పోస్టులు ఖాళీగా ఉండగా, రెవిన్యూ లో 80243 పోస్టులు, అటామిక్ ఎనర్జీ 9,460, కల్చరర్ 3,788,వాటర్ రిసోర్స్కు సంబంధించి 6,860 పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. ఈ గణాంకాలన్నీ కేంద్ర ప్రభుత్వం అందించినవేనని నామ నాగేశ్వరరావు తెలిపారు. ప్రధానమంత్రి కార్యాలయంలో సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్లు శాఖా మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ సమాధానం ఇస్తూ ప్రభుత్వ శాఖల్లో ఖాళీలు ఏర్పడడం, తమ అవసరాలకు అనుగుణంగా వాటిని భర్తీ చేసుకోవడం నిరంతర ప్రక్రియ అన్నారు.

### ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేసిన

## దేశపతి, నవీన్‌కుమార్, చల్లా

(మొదటిపేజీ తరువాయి)

9వ తేదీన నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు మినహా ఇతర పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయలేదు. దీంతో ఈ ముగ్గురు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టుగా అధికారులు ప్రకటించారు. దీంతో రొటర్నింగ్ అధికారి నుండి ఎన్నికైనా అభ్యర్థులు ధృవీకరణ పత్రాలు అందుకున్నారు.ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన నేపథ్యంలో నవీన్కుమార్, దేశపతి శ్రీనివాస్, చల్లా వెంకట్రాంరెడ్డి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్రావును ప్రగతిభవన్లో మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వారిని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. నవీన్ కుమార్ ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్నారు. ఆయనకు ఎమ్మెల్సీగా కేసీఆర్ మరోసారి అవకాశం కల్పించారు. కొత్తగా దేశపతి శ్రీనివాస్ కు కేసీఆర్ అవకాశం ఇచ్చారు. ఆలంపూర్ నియోజకవర్గంతో పాటు రాయలసీమలో ప్రభావం చూపే అవకాశం ఉన్నందున చల్లా వెంకట్రాంరెడ్డికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారు.

## ఎంసెట్ పరీక్ష షెడ్యూల్లో మార్పులు

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నత విద్యా మండలి వెల్లడించింది. ఎంసెట్ ఇంజినీరింగ్ స్ట్రీమ్ పరీక్షలను మే 12, 13, 14 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఉన్నత విద్యామండలి కార్యదర్శి డా.ఎన్.శ్రీనివాసరావు ఓ ప్రకటనలో వెల్లడించారు. మే 7న నీట్ (యూజీ) పరీక్ష, మే 7, 8, 9 తేదీల్లో టీఎస్పీఎస్సీ పరీక్షలు ఉండటంతో ఈ మార్పులు చేసినట్టు పేర్కొన్నారు. ఎంసెట్ అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్‌ల షెడ్యూల్‌లో ఎలాంటి మార్పులూ లేవని.. మే 10, 11 తేదీల్లోనే ఈ పరీక్షలు యథాతథంగా నిర్వహిస్తామని తెలిపారు. ఎంసెట్ దరఖాస్తుల గడువు ఏప్రిల్ 4తో ముగియ నుంది. ఆలస్య రుసుముతో మే 2 వరకు ఎంసెట్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 30 నుంచి ఎంసెట్ హాల్టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చని ఉన్నత విద్యామండలి పేర్కొంది. ఇంకోవైపు, తెలంగాణ ఎంసెట్ (ఇంజినీరింగ్)కు గురువారం సాయంత్రం వరకు 1,14,989మంది దరఖాస్తు చేసుకోగా.. అగ్రికల్చర్, మెడికల్ స్ట్రీమ్కు 65,033 మంది, రెండింటికీ 218 మంది విద్యార్థులు చొప్పున మొత్తంగా 1,80,240మంది దరఖాస్తు చేసుకున్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పట్టిన గతే బీజేపీకి

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వం, ఏం చేసుకుంటారో చేస్కోండి అన్నడని, తెలంగాణ కాంగ్రెస్ నాయకులు నోరు మెదపలేదన్నారు. కానీ, ప్రజలు గుణపాఠం చెప్పారు, కాంగ్రెస్ గల్లంతు చేశారని ఆయన గుర్తు చేశారు. నెత్తి లేని, కత్తి లేని నేతలు నత్తి నత్తి మాట్లాడుతరు అంటూ ఆయన ఎద్దేవా చేశారు. పెట్రోల్, డీజిల్ పై సెస్సుల పేరిట కేంద్రం 8 ఏళ్లలో 89 వేల కోట్లు వసూలు చేసిందని ఆయన మండిపడ్డారు. సెస్సుల పేరిట కేంద్రం అడ్డదారిలో ప్రజలను దోపిడీ చేస్తున్నదని మంత్రి హరీష్ రావు ధ్వజమెత్తారు. ఇదిలా ఉంటే.. ఏప్రిల్ నుంచి ఔషధాల ధరలు 12 శాతం పెంచనుండడంపై నిన్న ట్విర్ వేదికగా మంత్రి హరీష్ రావు స్పందించారు. దేశంలో బీజేపీ పాలనకు రోజులు దగ్గర పడ్డాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై 'ప్రజల ప్రాణాలు కాపాడే ఔషధాల ధరలు 12% పెంచాలని కేంద్రం నిర్ణయించడం దారుణం. ఇది పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్యాన్ని దూరం చేసే చర్య. జ్వరం, ఇన్ఫెక్షన్స్, బీపీ, చర్మ వ్యాధులు, ఎనీమియా తదితర చికిత్సల్లో వినియోగించే మందులతో పాటు పెయిన్ కిల్లర్లు, యాంటీ బయోటిక్స్, యాంటీ ఇన్ఫెక్టివ్స్ వంటి 800 పైగా నిత్యావసర మందుల ధరలు పెంచితే, అది పేద, మధ్య తరగతి ప్రజలకి భారం అవుతుంది. సామాన్యుడిని ఇబ్బంది పెట్టడమే బిజెపి ప్రభుత్వం పనిగా పెట్టుకుంద'ని హరీష్ రావు ట్వీట్ చేశారు.

## అమరావతికి మద్దతిస్తే దాడులు చేస్తారా?

అమరావతి, మార్చి 31 (మనం న్యూస్): రాజధాని రైతులకు మద్దతుగా నిలిస్తే దాడులు చేస్తారా? అని మండిపడ్డారు జనసేన అధినేత పవన్ కళ్యాణ్. బీజేపీ జాతీయ కార్యదర్శి సత్య కుమార్‌పై దాడి గర్హనీయం. ఆంధ్రప్రదేశ్ రాజధాని కోసం భూములిచ్చిన రైతులు 1200 రోజులుగా చేస్తున్న దీక్షలకు మద్దతు పలికిన వై.సత్య కుమార్‌పై వైసీపీ శ్రేణులు దాడికి పాల్పడటం గర్హనీయం. అధికారంలో ఉన్న వైసీపీ దాదాగిరీ పరాకాష్టకు చేరిందనే వాస్తవం ఈ దాడితో మరోమారు తేటతెల్లమయింది. ఆదినారాయ ణ రెడ్డి తప్పించుకున్నారు' అని వైసీపీ ఎంపీ ప్రకటించారు అంటూ సత్య కుమార్ చెప్పిన మాటలపై పోలీసులు దర్యాప్తు చేపట్టా లని ఆయన డిమాండ్ చేశారు. రాజధాని ప్రాంతంలో వైసీపీ శ్రేణులు చేసిన ఈ దాడి ఘటనను బీజేపీ అధినాయకత్వం తీవ్రంగా పరిగణిం చాలి. కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ చేయాలి. మూడు రాజధా నులు అంటూ ప్రజలను మభ్యపెడుతున్న వైసీపీ ముఖ్యమంత్రినీ, ఆయన పార్టీనీ ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లోని పట్టభద్రులే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తిరస్కరించారు. క్షోభపడుతున్న రాజధాని రైతులకు అండగా నిలుస్తున్న రాజకీయ పక్షాలను, సంఘాలను వైసీపీ ముఖ్యమంత్రి, ఆయన అనుచరులు వర్గ శత్రువులుగా చూస్తున్నారు.

## కరోనా తర్వాత పెరిగిన గుండెపోటు మరణాలు

(మొదటిపేజీ తరువాయి)

కొనసాగిస్తోంద న్నారు. ఆరు నెలల్లో నివేదిక ఇవ్వాల్సి ఉంది. ఇప్పుడు ఈ అధ్యయన నివేదిక వచ్చే రెండు నెలల్లో వస్తుందని మాండవియా చెప్పారు. ఢిల్లీలోని ఎయిమ్స్ గుండెపోటు కారణంగా మరణించిన వారి డేటాను కూడా సమీక్షిస్తోంది. భారతదేశ అవసరాలను తీర్చడమే కాకుండా ఎగుమతి కోసం కూడా కరోనా వ్యాక్సిన్ ఉత్పత్తిని పెంచామని మాండవియా పేర్కొన్నారు.

భారతదేశం వినాశకరమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని మొదట్లో చెప్పామని కేంద్ర మంత్రి అన్నారు. కానీ నేడు భారతదేశం అత్యుత్తమ వ్యాక్సిన్ ప్రచారం, కరోనా నిర్వహణ కోసం ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటుందన్నారు. బిల్ గేట్స్ కూడా భారత్‌పై ప్రశంసలు కురిపించారని చెప్పారు. ఇండియన్ హార్ట్ అసోసియేషన్ ప్రకారం, 50ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్నవారిలో 50%, 40 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారిలో 25% మంది గుండె జబ్బులకు గురయ్యే ప్రమాదం ఉంది. అంటే యువతలో గుండెపోటు రేటు పెరుగుతోందని, మహిళల కంటే పురుషులే ఎక్కువగా గుండె జబ్బులతో బాధపడుతున్నారని అర్థం. అధిక రక్తపోటు, షుగర్, ఒత్తిడి, ఊబకాయం, తగినంత నిద్ర లేకపోవడం, క్రమబద్ధమైన జీవనశైలి గుండె జబ్బులకు ప్రధాన కారణాలుగా పరిగణించబడతాయి. కోవిడ్ ఇన్ఫెక్షన్ తర్వాత శరీరంలో రక్తం గడ్డకట్టే రేటు వేగంగా పెరిగిందని, ఈ పెరిగిన గుండె జబ్బుతో కరోనాకు ఏదైనా సంబంధం ఉందా అని నిర్ధారించడానికి అధ్యయనాలు కూడా జరుగుతున్నాయని చాలా మంది నిపుణులు ఊహించారు.

## తలసరిలో మనమే నంబర్ వన్

(మొదటిపేజీ తరువాయి)

155 శాతం వృద్ధిరేటును నమోదు చేసింది. కేంద్ర ప్రభుత్వం చేయూత ఇవ్వనప్పటికీ, ఆర్థికంగా అవస్థలు పెడుతున్నప్పటికీ తెలంగాణ మాత్రం ప్రగతిపథం వైపు దూసుకెళుతున్నది. అంటూ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. కేటీఆర్ ట్వీట్‌కు అనూహ్య స్పందన లభించింది. ఇది తెలంగాణ సాధించిన ఘనత.. సీఎం కేసీఆర్ పనితీరుకు, నిబద్ధతకు నిదర్శనం జయహో కేసీఆర్, జయహో బీఆర్ఎస్.. ఇలా అనేక మంది ట్విట్టర్‌లో తమ అభిప్రాయాలను తెలియజేశారు.

## భానుడి భగభగ

(మొదటిపేజీ తరువాయి)

నారాయణపేట, వనపర్తి, జోగులాంగ గద్వాల, నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎండలు మండిపోయే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మిగిలిన జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అయితే ఆ ఏడు జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరోసారి సూచించింది.

**కామారెడ్డి జిల్లాలో గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు**

గురువారం కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలంలో రాష్ట్రంలోనే గరిష్ఠంగా 43.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, సిద్దిపేట, నల్లగొండ, జగిత్యాల, ఆదిలాబాద్, మహబూబ్నగర్, గద్వాల, వికారాబాద్, యాదాద్రి, ఆసిఫాబాద్, జనగాం, రంగారెడ్డి జిల్లాల్లో 40 డిగ్రీల పైనే ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

**ఉష్ణోగ్రతల్లో తేడాలను గుర్తించేందుకే ఎల్లో, ఆరెంజ్, రెడ్ అలరట్స్**

ఉష్ణోగ్రతలు 35.9 డిగ్రీలు దాటితే వాతావరణ శాఖ మూడు రకాల అలర్టును జారీ చేస్తుంది. 36 నుంచి 40 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉంటే ఎల్లో అలర్ట్, 41 నుంచి 45 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు పెరిగితే ఆరెంజ్ అలర్ట్, 45 డిగ్రీల పైన నమోదైతే రెడ్ అలర్ట్‌లను జారీ చేస్తుంది వాతావరణ శాఖ.

## జగదబి రాముడి మహా పట్టాభిషేకం

(మొదటిపేజీ తరువాయి)

ముగిసిన తర్వాత భక్తులపై పుణ్య నది జలాలు చల్లారు. ఈ మహా పట్టాభిషేకానికి రాష్ట్ర గవర్నర్ తమిళి సై హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు ముందుగా రోడ్డు మార్గాన భద్రాచలం చేరుకున్న గవర్నర్, ముందుగా రామాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడినుంచి మిథిలా ప్రాంగణంలోని స్వామివారి మహా పట్టాభిషేకం లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో మంత్రి సత్యవతి రాథోడ్ జిల్లా కలెక్టర్ అనుదీప్ ఎస్పీ వినీత్, ఆలయ ఈవో తదితరులు పాల్గొన్నారు.

## ట్విట్టర్ టిల్లు, లిక్కర్ క్వీన్, హ్యాపీ రావు

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్నారు. కేసీఆర్ కొడుకు, ట్విటర్ టిల్లును ఉరికించి కొడుతారు. మోదీని బ్రోకర్ అంటవా..! నువ్వు బ్రోకర్, నీ అయ్య పాస్ పోర్ట్ బ్రోకర్. తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే. మునుగోడులో పోలింగ్ ఏజెంట్లు దొరకని పార్టీ బీఆర్ఎస్. టీఎస్పీఎస్సీ నిర్వాకం వల్ల 30 లక్షల మంది భవిష్యత్ నాశనం అయితే మీ అయ్యా ఎందుకు మాట్లాడలేదు. టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేయాలి. నీ కుటుంబం ప్రమేయం లేకపోతే సిట్టింగ్ విచారణతో జరిపించాలి. నా పైన పరువు నష్టం దావా వేశారు. ట్విట్టర్ టిల్లు, లిక్కర్ క్వీన్, హ్యాపీ రావు, అగ్గిపెట్టె రావు వీళ్లే తెలంగాణను ఏలుతున్నారు. రాబోయే రోజుల్లో యుద్ధం కొనసాగిస్తాం. కచ్చితంగా బీజేపీ ప్రభుత్వం తెలంగాణలో ఏర్పాటు చేస్తాం' అని పేర్కొన్నారు.

## వంద కోట్లు ఇస్తే.. కేటీఆర్‌ను ఇష్టమొచ్చినట్టు మాట్లాడొచ్చా ?

(మొదటిపేజీ తరువాయి)

పత్రాలు అమ్ము కున్న వాళ్లను, కోట్ల రూపాయలు కొల్లగొట్టిని వాళ్ళను అరెస్ట్ చేయాలని ఆలోచన తెలంగాణ సర్కార్‌కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.శంకర్ లక్ష్మిని విట్ నెస్‌గా మార్చింది సిట్ అని తెలిపారు. పేపర్ లీక్ వ్యవహారంలో ప్రభుత్వ పెద్దలకు ప్రత్యక్షంగానో పరోక్షంగానో సంబంధా లు ఉన్నాయని ఆరోపణలు గుప్పించారు. అందుకే సిట్ ద్వారా కేసును తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కింది స్థాయి వాళ్లను బలి పశువులు చేసి కేసును మూసి వేయాలని సర్కార్ ఆలోచన చేస్తుందని, పేపర్ లీకేజీ కేసులో ఇతర దేశాల్లో ఉన్నవాళ్లు కూడా ఉన్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు రేవంత్ రెడ్డి. పేపర్లు అమ్మి డబ్బులు తీసుకున్న వాళ్లు ఇతర దేశాలకు హవాలా రూపంలో డబ్బులు పంపారని ఆరోపణలు ఉన్నాయని, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన నేరం ఏదైనా ఈడీ విచారణ చేయాల్సిందే అని డిమాండ్ చేశారు. ఐటీ మంత్రి కేటీఆర్ మొదలు పబ్లిక్ సర్వీసు కమిషన్ లో ఉన్న చిన్న స్థాయి ఉద్యోగి వరకు ఈడి విచరించాలి, ఈడి సిట్ నుంచి అన్ని ఆధారాలు తీసుకుని విచారణ చేయాలని కోరామన్నారు. పబ్లిక్ డొమైన్ లో లేని సమాచారం కేటీఆర్ వద్దకు ఎలా వచ్చింది ? ప్రశ్నించారు. ఎవరికి ఎన్ని మార్కులు వచ్చాయి అనేది కేటీఆర్ ఎలా తెలుస్తోంది ? కటాఫ్ మార్కులు ఎన్ని అనేది కేటీఆర్ కు ఎలా తెలుస్తోంది? కేటీఆర్ కు పేపర్ దొంగలు సమాచారం ఇచ్చారా మరి కేటీఆర్ ఏమి చెబుతున్నారో సిట్ అదే చేస్తుందని ఆరోపించారు. అసలు కేటీఆర్‌కు పరువుందా లేదా అనేది తేలాలని సంచలన వ్యాఖ్యలు చేశారు.

## అంతిమ విజయం అమరావతిదే

### అమరావతి ఐకాస ధీమా..1200 రోజులకు ఉద్యమం..

### మందడంలో ప్రత్యేక కార్యక్రమాలు

అమరావతి, మార్చి 31 (మనం న్యూస్): వైసీపీ ప్రభుత్వంతో చేస్తున్న యుద్ధంలో అంతిమ విజయం అమరావతిదేనని అమరావతి పరిరక్షణ సమితి నేతలు చెప్పారు. రాజధానిగా అమరావతినే కొనసాగించాలంటూ ఆ ప్రాంత రైతులు, మహిళలు చేస్తున్న ఉద్యమం నేటికి 1200 రోజులకు చేరుకుంది. ఈ సందర్భంగా ఐకాస ఆధ్వర్యంలో రాజధాని పరిధిలోని మందడంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. 'దగా పడ్డ రైతులు, దోపిడీకి గురవుతున్న ఆంధ్రా పౌరులు' పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన, వామపక్షాల నేతలు పాల్గొన్నారు. ప్రత్యేక అతిథిగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. ఉద్యమానికి తరలిరాకపోతే చరిత్ర క్షమించదని.. వైసీపీ ప్రభుత్వాన్ని పారదోలడమే తమ లక్ష్యమని ఐకాస నేతలు చెప్పారు. అనంతరం వివిధ పార్టీల నేతలు మాట్లాడారు.

జగన్ ధ్యాసంతా ఆదాయంపైనే: కన్నా లక్ష్మీనారాయణ

అధికార వైసీపీ తప్ప అన్ని రాజకీయ పక్షాలు అమరావతికి మద్దతిచ్చాయని టీడీపీ నేత, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మాట తప్పను.. మడమ తిప్పను అని చెప్పిన జగన్.. ఆ తర్వాత మాట మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ''అత్యంత ధనికుడిగా మారాలనేదే జగన్ లక్ష్యం. ఇసుక దొరక్కపోవడంతో భవన నిర్మాణ కార్మికులు రోడ్డునపడే పరిస్థితి వచ్చింది. సీఎంకు ప్రజల గోడు పట్టదు.. ఆయన ధ్యాసంతా ఆదాయంపైనే. వైసీపీ నేతల భూకబ్జాలకు ప్రజలు భయపడే పరిస్థితి వచ్చింది. జగన్‌కు దోపిడీ తప్ప.. ఇంకో పనిలేదు. సంక్షేమ కార్యక్రమాలన్నీ బూటకం. పేదలపై దోపిడీ తప్ప వారిపై జగన్‌కు అభిమానం లేదు'' అని కన్నా లక్ష్మీనారాయణ అన్నారు.

ఏడో నెలలో జగన్ ఏడవడం ఖాయం: సీపీఐ రామకృష్ణ

అణచివేసేందుకు జగన్ ఎన్నో కుట్రలు చేశారని.. అయినా అమరావతి ఉద్యమం ఆగలేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఉద్యమం ఇది అని చెప్పారు.



## కామ్రేడ్ నిమ్మగడ్డ బేబక్క ఆశయాలను కొనసాగిద్దాం

- ఏప్రిల్ 6న కొత్తగూడలో జరుగు బేబక్క సంతాప సభను జయప్రదం చేయండి


కొత్తగూడ, మార్చి 31, (మనం న్యూస్): కామ్రేడ్ నిమ్మగడ్డ సరోజన అలియాస్ బేబక్కసంతాప సభల కార్యక్రమల్లో భాగంగా ఈరోజు కొత్తగూడలో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనం లో బేబక్క చిత్రపటానికి పువ్వులు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించడం జరిగింది. ఈసందర్భంగా పి ఓ డబ్ల్యూ (పిఓడబ్ల్యూ )రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆగబోయిన నర్సక్క మాట్లాడుతూ కామ్రేడ్ బేబక్క తన చిన్న వయసు నుండి విప్లవోద్యమంలో పనిచేస్తూ అంచలంచలుగా ఎదుగుతూ ఏజెన్సీ ఆదివాసి గిరిజన ప్రాంతంలో పనిచేసి ఆదివాసి గిరిజన బడుగు బలహీన పేద వర్గాల కోసంసమాజం లో స్త్రీలు ఎదురుకొంటున్న సమస్య లపై మద్యపానం సారా పోరాటాలను వరకత్నం మహిళ ల పై జరుగుతున్న లైగిక దాడులకు వ్యతిరేకంగా పోరాటాలను చేసీ పూర్షదిక్య సమాజం కై విప్లవ ప్రతిఘటన ఉద్యమంలో పనిచేసి మహిళలకు పేద ప్రజలకు అండగా నిలిచారాని అన్నారు.ఎమర్జెన్సీ చీకటి రోజుల్లో అనేక నిర్బంధాలను ఎదుర్కొని దోపిడీ పాలకవర్గ పార్టీలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేస్తూ ఆదివాసి గూడాలను గుంపులను తిరుగుతూ వారికి బాసటగా నిలిచారు కామ్రేడ్ బేబక్క తమ్ముడైన కామ్రేడ్ పాలడుగు కృష్ణ పేద ప్రజల కోసం పోరాడి 1979 నవంబర్ 7న పాకాల కొత్తగూడలో హత్యకు గురైన ఇసుమంతైనా చెల్లించకుండా గుండె నిబ్బరంతో విప్లవోద్యమంలో నడిచారు కామ్రేడ్ బేబక్క పాలడు కృష్ణన్న నాయకత్వంలో కొత్తగూడ గంగారం నర్సంపేట ఏరియా ప్రాంతాలలో అనేక పోడు భూములను కొట్టించి ఫారెస్ట్ దాడులను ఎదుర్కొని పేద ప్రజలకు పోడు భూములను పంచిన చరిత్ర కామ్రేడ్ బేబక్కది పోడు భూములే కాకుండా వడ్డీ నాగులకు మేకలపుల్లారకు తునికాకు కూలి రేట్లకై పోరాడుతూ నిత్యం ప్రజలతో మమేకమై ఉండేది అంతేకాకుండా పాకాల కొత్తగూడా ఏరియా ప్రాంతంలో పనిచేస్తున్న అజ్ఞాత దళాలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ తను తుది శ్వాస వరకు నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన కామ్రేడ్ బేబాక్క ఆశాయ సాధనకై మనమంతా ఉద్యమి ఏప్రిల్ 6కొత్తగూడ లో జరుగు బేబాక్క సంతాప సభను ప్రజలు అధిక సంఖ్యలోపాల్గోని జయప్రదం చేయాలని అన్నారు. ఈయొక్క కార్యక్రమం లో పార్టీ నాయకులు గట్టి సురేందర్ యాదగిరి యుగేందర్ బూర్క బుచ్చిరాములు ఇఫ్ట్ ఏరియా కమిటీ కార్యదర్శి పసునూరి రాజమల్లు శ్రీశైలం చేరాలు పూర్ణచందర్ జిట్టబోయిన రామచంద్రు భద్రజీ ఐలబోయిన నరేష్ కల్తీ రాజేందర్ పాల్గోన్నారు.

## రేపు జరిగే బీజేపీ బూత్ కార్యకర్తల సమ్మేళనం విజయవంతం చేయండి



కొత్తగూడ, మార్చి 31, (మనం న్యూస్): ఏప్రిల్ 2న ములుగు నియోజకవర్గం లోని లీలా గార్డెన్ లో జరిగే బీజేపీ బూత్ కార్యకర్తల సమ్మేళనం ను విజయవంతం చెయ్యాలని బీజేపీ పాలసీ రీసర్చ్ రాష్ట్ర ఇంచార్జి భూక్యా. రాజు నాయక్ పిలుపునిచ్చారు. కొత్తగూడ మండల కేంద్రం లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తోటకూరి. మధు గారి అధ్యక్షతన జరిగిన సమావేశం లో పాల్గొన్న బీజేపీ పాలసీ రీసర్చ్ రాష్ట్ర ఇంచార్జి భూక్యా. రాజు నాయక్ మాట్లాడుతు పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చెయ్యడమే లక్ష్యంగా ములుగు జిల్లా కేంద్రం లో ఏప్రిల్ 2న లీలా గార్డెన్ లో జరిగే బూత్ కార్యకర్తల సమ్మేళనం ను పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు అయి విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి. సంజయ్ గారు, బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి తరుణ్ చూగ్ గారు, బీజేపీ రాష్ట్ర సంఘటన కార్యదర్శి సునీల్ బన్సల్ గారు, మాజీ రాజ్యసభ సభ్యులు,బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి. మోహన్ రావు గారు, మరియు జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు పెద్ద ఎత్తున హాజరు అవుతున్నారని. కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమం బీజేపీ ములుగు నియోజకవర్గ నాయకుడు భూక్యా. జవహర్ లాల్, బీజేపీ ములుగు అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ.బలరాం, బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ.నవీన్ నాయక్, బీజేపీ జిల్లా కార్యదర్శి భూపతి. తిరుపతి, బీజేపీ గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసం. నరేష్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి వజ్జ. రవి,గిరిజన మోర్చా మండల అధ్యక్షులు గుగులోత్. రూప్ల నాయక్ ,సీనియర్ నాయకులు సిరబోయిన. యాకయ్య, మోకాళ్ళ.శివకుమార్,మాలోత్. రావొజీ నాయక్, బానోత్. హరిలాల్ నాయక్, కొత్తగూడ బూత్ అధ్యక్షులు గంగాపురం. బిక్షపతి, ఈసం. రామస్వామి, అశోక్, పెనుక. రామయ్య,తదితరులు పాల్గొన్నారు.


## జయశంకర్ సార్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ



పెద్దవంగర, మార్చి 31 (మనం న్యూస్): తెలంగాణ జాతిపిత యావత్తు రాష్ట్ర ప్రజలకు ఆదర్శంగా నిలిచిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ చేయడం జరిగింది, శుక్రవారం రోజున మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ముందు విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు విగ్రహ నిర్మాణ అధ్యక్షులు బోగోజు భద్రయ్య చారి నిర్మాణ సారధ్యంలో పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ వెనుకదాసుల లక్ష్మీ రామచంద్రయ్య శర్మ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు, ఈ సందర్భంగా భద్రయ్య చారి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహ ప్రతిష్టించడం విశ్వకర్మ జాతి ఔన్నత్యాన్ని పెంపొందించడం అని, యావత్తు తెలంగాణ రాష్ట్ర ప్రజల ఔన్నత్యానికి నిదర్శనమని అన్నారు, విగ్రహ దాత తహసిల్దార్ రమేష్ బాబు, స్టాండ్ దాత రవీందర్ రెడ్డి విగ్రహ ఏర్పాటులో వారి వంతు కృషి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు, ఈ సందర్భంగా రామచంద్ర శర్మ మాట్లాడుతూ ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ వారి సహాయ సహకారంతో పాటు నా పూర్తి సహాయ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణుల సంఘం అధ్యక్షులు తంగళ్ళపల్లి మల్లికార్జున చారి, గౌరవ సలహాదారు విశ్వనాధుల జ్ఞానేశ్వర చారి, పెద్దవంగర అధ్యక్షులు బోగోజు రత్న విలాచారి, డాక్టర్ సంకపల్లి రవీందర్ రెడ్డి, డా,, ఎల్ వెంకటరామిరెడ్డి, డా.అప్పలశెట్టి నాగవాణి మహబూ బాబాద్ జిల్లా చైల్ పర్సన్ చైర్మన్, పోలోజు సోంబ్రహ్మచారి, తేలుకుంట్ల నరేంద్రా చారి, బోగోజు వీరాచారి,ఉపేంద్ర చారి, గుగ్గిళ్ళ సాయి కిరణ్, స్థానిక ఎంపీటీసీ ఏదునూరి శ్రీనివాస్, మండలం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, నాయకులు శ్రీరాం సుధీర్, పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీది రాజీలేని పోరాటం

- రాహుల్ గాంధీ సభ్యత్వ రద్దు అప్రజాస్వామికం
- మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్



జనగామ, మార్చి 31, మనం ప్రతినిధి : దేశ ప్రజల బతుకు బాగు కోసం అహర్నిశల కష్టపడుతున్న రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయడం సభ్యసమానికి సిగ్గుచేటని మాజీ మంత్రి జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సంభాని చంద్రశేఖర్ అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో డాక్టర్ లక్ష్మీ నారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా సన్మాన చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడారు. ప్రశ్నించే గొంతుకను ఎవ్వరూ ఆపలేరని ఈడీ లకు భయపడే వ్యక్తిత్వం రాహుల్ గాంధీ ది కాని బిజెపి పాలన వచ్చిన తర్వాత ప్రతిపక్ష నాయకులపై ఈడి ఎంక్వయిరీ పెట్టడం వాళ్ళ దుర్మార్గ చర్య అని అంబానీ ఆదానికిపెట్టే పెట్టుబడి ఎందుకని బిజెపిని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయడం సభ్య సమాజానికి సిగ్గుచేటు అని అన్నారు. ఆదానికి పెట్టుబడి పెట్టడంలో ప్రభుత్వ చీకటి ఒప్పందం ఏంటో తెలపాలని అన్నారు ప్రతిపక్ష పార్టీలన్నీ రాహుల్ గాంధీని సమర్థిస్తున్నాయని రాహుల్ గాంధీ పోరాటానికి దేశంలో ప్రతిపక్షాలన్నీ కలిసి వస్తాయిని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి జనగామ పట్టణ అధ్యక్షులు బుచ్చిరెడ్డి సీనియర్ నాయకులు వై సుధాకర్, సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ రాజమౌళి, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్, మల్లేశం, శ్రీరామ్ సత్యనారాయణ, అల్వాల నర్సింగరావు, భాస్కర్ రెడ్డి, గంగం బుచ్చిరెడ్డి, మాజీ ఎంపిటిసి గణిపాక మహేందర్, బనుక శివరాజ్ యాదవ్, దిలీప్ రెడ్డి, బసవగాని అనిల్, రాపాక సత్యనారాయణ, కోళ్ల రవి, ఇది కష్ణమూర్తి, శిరీస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### యూనివర్సిటీలో అధికారులుగా ఉంటూ

## యూనివర్సిటీ విద్యార్థుల మీద కేసు పెట్టిస్తున్న వీసీ రిజిస్ట్రార్ కబడ్ధార్

- నాడు తెలంగాణ ఉద్యమానికి వ్యతిరేకి వీసీ
- తెలంగాణ విద్యార్థుల మీద ఆంధ్ర రిజిస్టర్ శ్రీనివాస రావు కేసులు పెట్టించి అర్ధరాత్రి అరెస్టులు చేపించడం సిగ్గుచేటు
- 30 లక్షల విద్యార్థుల జీవితాలతో చెలగాటం అడిగిన టిఎస్‌పిఎస్‌సి చైర్మన్, సభ్యులను అరెస్టు చేయని ప్రభుత్వం విద్యార్థుల పక్షాన మాట్లాడితే కేసులా
- తక్షణమే టిఎస్‌పిఎస్‌సి సభ్యులను అరెస్టు చేసి కేసు నమోదు చేయాలి
- నూతన కమిటి ని నియమించాకే ఉద్యోగ పరీక్షలు చేపట్టాలి
- అర్ధరాత్రి అక్రమ అరెస్టులు దుర్మార్గం



కేయూ, మార్చి 31, మనం న్యూస్ : కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థి నిరుద్యోగుల భరోసా కై చేసిన ధర్నా అనంతరం విద్యార్థి నాయకులను అరెస్టు చేసి కేసులు పెట్టి అదే రోజు రాత్రి 10 గంటలకు విడుదల చేసాక మళ్ళీ యూనివర్సిటీ వీసీ రిజిస్టర్ కావాలని కొంత మంది మీద పిర్యాదు చేసి కేసుల పాలు చేయాలి అనుకోవడం సిగ్గుమాలిన పిరికి చర్య అన్నారు తెల్లారగట్ల కెయూ వివేకానంద, పోతన హాస్టల్ లో మరియు ఇతర ఇళ్లల్లో అక్రమంగా చొరబడి అరెస్టులు చేయడం విద్యార్థులను భయాందోళనకు గురి ప్రాంక్ సరికాదన్నారు

ఇప్పటికి అయిన యూనివర్సిటీ అధికారులు విద్యార్థుల సంక్షేమం పక్షమో అధికార పార్టీ నాయకుల విద్య సంస్థలు బాగు కోసం పని చేస్తారో తేల్చుకోవాలని హెద్దేవా చేశారు బాధ్యతలు చేపట్టి 2సంవత్సరాలు దాటినా విద్యార్థులకు,ఉద్యోగులకు వారి సమస్యల కోసం పని చేయని అధికారులు యూనివర్సిటీ ని నాశనం చేయడమే వారి బాధ్యతలు గా ఎవరి కోసం వ్యవరిస్తున్నారో చెప్పాలన్నారు అరెస్టు అయిన విద్యార్థి నాయకులు ఇట్టబోయిన తిరుపతి యాదవ్ కెయూ జాక్ చైర్మన్ మేడ రంజిత్ కుమార్ టీజీవిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాడపాక రాజేందర్ బిఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గుగులోత్ రాజు నాయక్ గిరిజన శక్తి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మోగిలి వెంకట్ రెడ్డి పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి బొట్ల మనోహర్ బిఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యకులు బండిగ రాకేష్ కష్ణన్, ఎన్ఎస్‌యుఐ కెయూ ఇంచార్జ్ అరెగంటి నాగరాజు బీసీ విద్యార్థి సంఘం కెయూ ఇంచార్జ్ కామగాని శ్రవణ్ కుమార్ పిడిఎస్‌యు కెయూ ఇంచార్జ్ జాక్ నేతలు రంజిత్, మహేష్, తదితరులు ఉన్నారు

## డాక్టర్ కారుకాల అనితా రెడ్డికి శ్రీ శోభోకత ఉగాది-2023 పురస్కారం



బాలసముద్రం, మార్చి 31, మనం న్యూస్ : తెలంగాణ భాషా సాంస్కత శాఖ, తెలంగాణ సాహిత్య అకాడమీ వారు, హైదరాబాద్ పాత నగర కవుల వేదిక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాల్లో భాగంగా రవీంద్ర భారతి, హైదరబాద్ లో ఊహలకు ఉపిరి వస్తే పుస్తక ఆవిష్కరణ, విభిన్న రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఉగాది-2023 పురస్కారాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ తెలంగాణా రాష్ట్ర వైస్ చైర్మన్, అనురాగ్ హెల్పింగ్ సొసైటి ప్రెసిడెంట్ డాక్టర్ అనితా రెడ్డి అతిధిగా, అవార్డు గ్రహితగా పాల్గొన్నారు. సామాజిక రంగంలో విశేష సేవలు అందించినందుకు గాను బెస్ట్ సోషల్ ఆక్టివిస్ట్ గా డాక్టర్ కారుకాల అనితా రెడ్డి కి ముఖ్య అతిథి శాసన మండలి సభ్యురాలు సురభి వాణిదేవి, అతిథులు చేతుల మీదుగా శ్రీ శభోకత్ ఉగాది పురస్కరాన్ని అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అనితా రెడ్డి మాట్లాడుతూ ఈ పురస్కారం మరింత బాధ్యతను పెంచిందని, తనను గుర్తించడం సంతోషంగా ఉందని, ఇలాంటి అవార్డులు ఇంకా అనేక మంచి కార్యక్రమాలు చెయ్యాలన్న ప్రొత్సాహన్ని అందిస్తాయని అన్నారు. ఇక ముందు కూడా దివ్యాంగులకు, వద్దులకు, అనాథలకు, మహిళలకు, అవసరార్ధులకు మరిన్ని సేవలను అందిస్తానన్నారు. గత 30 సం. లుగా సేవా రంగంలో అనురాగ్ హెల్పింగ్ సొసైటి ద్వారా సమాజానికి సేవలను అందిస్తున్నామని, ముఖ్యంగా వినియోగదారుల హక్కుల చట్టం పట్ల పజలను చైతన్య పరిచే కార్యక్రమాలు నిర్వహించడం, కరోనా సమయంలో అందించిన సేవలను గుర్తించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కే హరినాథ్, పులిపాక సత్యమూర్తి, కామేశ్వరరావు, శ్రీ సుధామ, రాపోలు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య భీమా పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

- డోర్నకల్ మండలం బిజెపి పార్టీ అధ్యక్షుడు బసాని నగేష్

డోర్నకల్, మార్చి 31 (మనం న్యూస్): దేశంలో 10 కోట్లకు పైగా పేద కుటుంబాలకు ఆరోగ్య బీమా కల్పించేందుకు ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పథకాన్ని 2018 -19 సంవత్సరంలో జాతీయ ఆరోగ్యసంరక్షణ పథకంలో భాగంగా ప్రకటించిన్న విషయం తెలిసిందే. డోర్నకల్ మండల కేంద్రంలోని వెన్నారం గ్రామంలోనీ ఆయుష్మాన్ భారత్ పథకం ఈరోజుతో ముగుస్తుందన్న వదంతుతో భారీగా బారులు తీరిన దరఖాస్తుదారులు మీసేవ సెంటర్లో ఆయుష్మాన్ భారత్ కార్డు దరఖాస్తు చేసుకోవడం కోసం భారీగా తరలివచ్చిన ప్రజలనుచూసి లబ్దిదారులకు ఈ పథకం గురించి బిజెపి మండల అధ్యక్షుడు భాసాని నగేష్ ఆయుష్మాన్ భారత్ పథకాల గురించి వాటి ప్రాముఖ్యత గురించి ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ పథకం యొక్క తొలి ఆరోగ్య కేంద్రాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చత్తీస్గడ్ లో బీజాపూర్ ప్రారంభించారని. ప్రపంచంలో అతిపెద్ద ప్రభుత్వ ఆరోగ్య పథకంగా చెప్పుకునే ఈ ఆయుష్మాన్ పథకం ద్వారా దేశంలో దారిద్రరేఖకు దగ్గరగా ఉన్న సుమారు 50 కోట్ల మందికి సంవత్సరానికి 5 లక్షల రూపాయల ఆరోగ్య భీమా కల్పించవచ్చని ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు అయ్యే వైద్య ఖర్చులు భరించలేక అనేక కుటుంబాలు వీధిన పడుతున్నాయని అలాంటి వారికి అండగా నిలిచేందుకే ఈ పథకం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని. కేంద్ర ప్రభుత్వం ఈ పథకం బాధ్యతలను రాష్ట్రాల వారిగా రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పచెప్పిందని ఇప్పటికే ఈ పథకం చాలా రాష్ట్రాల్లో అమలవుతుందని తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న అందరికీ ఈ పథకం వర్తిస్తుందని ఉచితంగా కార్పొరేట్ వైద్య సదుపాయం ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పొందవచ్చని అన్నారు ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో అప్పటి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని, ఇప్పటికీ అదే పేరుతో తెలంగాణ రాష్ట్రంలో అమలవుతుందని ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో 949 చికిత్సలు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పొందుతున్నారని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా 1350 రకాల చికిత్సలకు ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాల ఆసుపత్రిలో ఉచితంగా చేయించుకునే విసులు బాటు ఉంటుందని తెలియజేశారు మందులు వైద్య పరీక్షలు కూడా ఉచితంగా చేయించుకోవచ్చని అంతేకాకుండా సుమారు మూడు రోజుల హాస్పిటల్ బెడ్ చార్జెస్ హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయిన 15 రోజుల వరకు ప్రభుత్వమే భరిస్తుందని తెలియజేశారు తెలంగాణలో సంవత్సరానికి ఒక కుటుంబం రెండు లక్షల మాత్రమే లబ్ధి పొందగలరు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ఐదు లక్షలు పొందవచ్చని తెలియజేశారు లబ్ధిదారులు దేశంలో ఎక్కడైనా ఉచిత వైద్య సదుపాయాలు అవకాశాలు ఉందని తెలియజేశారు. ఆయుష్మాన్ భారత్ లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్డులను ఇవ్వనందని ఈ సందర్భంగా బసాని నగేష్ తెలియజేశారు. ఈ పథకం దరఖాస్తు ఈరోజుతో ముగుస్తుంది అన్న వదంతులు

## మిర్చి పంటపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించిన ప్రగతి సీడ్స్

- ప్రగతి సీడ్స్‌తో రైతులకు అధిక దిగుబడి



మహబూబాబాద్ టౌన్, మార్చి 31 (మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా శివారులోని ఏబి ఫంక్షన్ హాల్లో ప్రగతి సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ వారు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు మిర్చి పంటలో వచ్చే నల్లి నివారణకు అలాగే అధిక దిగుమతులు సాధించడానికి ఏ రకం విత్తనాలు , ఫెర్టిలైజర్స్ వాడాలి అని అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సీడ్స్ ఎండి తిరుమల రావు మాట్లాడుతూ ప్రగతి సీడ్స్ వారి ప్రియస్విని డబుల్ టు డబుల్ టు వాడి దిగుబడి సాధించిన రైతులు తమ అనుభవాలను మిగతా రైతులతో పాలు పంచుకున్నారు అని అదేవిధంగా వేరే విత్తనాలు వాడినప్పుడు రైతులు పడ్డ కష్టాలను కూడా చెప్పారు. ఈ కార్యక్రమం కి మహబూబాబాద్ జిల్లాలోని వివిధ మండలాల నుండి రైతులు భారీగా తరలివచ్చారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా

## బొగ్గు ఉత్పత్తి టార్గెట్ ను ముందే చేరుకున్న ఏఏమ్మార్ సంస్థ

- దేశంలోని టాప్ 10 గనుల్లో స్థానం సాధించిన ఏఏమ్మార్
- మైన్లో రక్షణ చర్యల పట్ల జాతీయ అవార్డు
- భద్రతా పోటీల్లో బెస్ట్ ప్రాక్టీసెస్ ఇన్ సేఫ్టీ అవార్డ్
- ఏఏమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి



మల్హార్, మార్చి 31, మనం న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం తాడిచర్ల పరిసర ప్రాంతాల్లో బొగ్గు నిక్షేపాలు వెలికితీస్తున్న ఏఏమ్మార్ సంస్థ బొగ్గు ఉత్పత్తిలో నిర్దేశించిన సమయానికన్నా ఒక రోజు ముందే లక్ష్యాన్ని చేరుకుందని ఏఏమ్మార్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, సీనియర్ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, మేనేజర్ కేఎస్ఎన్ మూర్తిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022-23 ఆర్థిక సంవత్సరంలో బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్దేశించిన 25 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని ఒక రోజు ముందుగానే చేరుకున్నామని, గత 25 సంవత్సరాలలో ఎన్నడూ లేనంత భారీ వర్షాలు కురిసినప్పటికీ అన్ని అడ్డంకులను అధిగమించి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో అధికారులు, సూపర్ వైజర్లు, కార్మికుల కృషి అభినందనీయమని అన్నారు. సమీప మానేరు నది వరదల నుండి మైన్ లోకి వరద నీరు రాకుండా 15.6 కోట్ల నిధులతో మానేరు తీరాన రక్షణ కట్ట నిర్మించామని, కట్ట పైన గ్రామస్తుల సౌకర్యార్థం రహదారి నిర్మాణం కూడా పూర్తి చేశామని, ఇదే సంవత్సరము కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ నిర్మాణం కూడా పూర్తి చేసి మైన్ ను పూర్తి స్థాయి సామర్థ్యానికి చేర్చామని తెలిపారు. ఉత్పత్తిలోనే కాకుండా రక్షణలో కూడా ముందుండే తాడిచెర్ల -1 కోల్ బ్లాక్ ఓపెన్ కాస్ట్ మైన్ ఎన్నో రక్షణ సంబంధిత అవార్డులను జాతీయ స్థాయిలో గెలుచుకుందని అన్నారు. తాడిచెర్ల బొగ్గు గని టాప్ 10 లో స్థానం సంపాదించిందని, దేశంలోనే అత్యుత్తమ ర్యాంకింగ్ సాధించిందని అన్నారు. గ్రామస్తుల శ్రేయస్సు కోసం మైన్ అవరణలో దేవాలయాలు నిర్మించామని, దైవ దర్శనానికి బయట వ్యక్తులు దేవాలయాలకు నేరుగా రావడానికి ప్రత్యేక మార్గము ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.నిర్దేశించిన ఉత్పత్తిని సాధించినందుకు టీఎస్ జెన్కో సిఎండి డి. ప్రభాకర్ రావు, డా. టి.ఆర్.కె. రావు డైరెక్టర్, పి. బాలరాజు సి.ఈ, పి. మోహన్ రావు, ఏఏమ్మార్ ఎండీ అల్లూరి మహేష్ రెడ్డి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు డి.వి శ్వనాథ్ రాజు, టి. శ్రీధర్ హర్షం వ్యక్తం చేస్తూ ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ ప్రమాద రహిత ఉత్పత్తిని సాధిస్తూ ముందుకు సాగాలని సంస్థ సిబ్బందికి సూచించారు.

## అధైర్య పడకండి అండగా ఉంటాం


- రైతు బందు సమన్వయ సమితి మండలాధ్యక్షులు గోనె శ్రీనివాస రావు



మల్హార్, మార్చి 31, మనం న్యూస్: ఇంటి పెద్దను, కుటుంబ సభ్యులను కోల్పోవడం అత్యంత బాధాకరమని, అధైర్య పడవద్దని బీఆర్ఎస్ పార్టీ మీ కుటుంబాలకు అండగా ఉంటుందని మల్హార్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గోనె శ్రీనివాస రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం చిన్న తూండ్ల గ్రామ పంచాయతీలో ఇటీవల మృతి చెందిన సూదమల రంగయ్య, సమ్మయ్యా, అంకుసు, సుధమల్ల సమ్మమ్మ కుటుంబాలను రైతుబంధు సమన్వయ సమితి మండల అధ్యక్షులు గోనె శ్రీనివాస రావు శుక్రవారం నాడు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షులు ఎండీ. తాజొద్దీన్, గ్రామ సర్పంచ్ పులిగంటి మమత నర్సయ్య, మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, గ్రామ శాఖ అధ్యక్షులు పులి రామన్న, సింగల్ విండో డైరెక్టర్ పొట్ల రాజమ్మ రాజయ్యా, మాజీ సర్పంచ్ గడ్డం లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు గ్రామ సమైక్య భవనాలు మంజూరు

- గండ్ర వెంకట రమణారెడ్డి, జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా చొరవతో మంజూరు



టేకుమట్ల, మార్చి 31, మనము న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో శుక్రవారం రోజున మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి మూడు గ్రామాలకు మహిళల గ్రామ సమైక్య భవనాలు మంజూరు లేఖలు ఆయా గ్రామాల సర్పంచులకు అందజేశారు. అనంతరం ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి మరియు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా చొరవతో టేకుమట్ల మండలంలోని రాఘవపూర్, రామకృష్ణాపూర్ వి, రాఘవ రెడ్డి పేట గ్రామాలకు గ్రామ సమైక్య సంఘ భవనాలు నిర్మించుకొనుటకు మంజూరు ఏర్పాటుకు కృషి చేశారని అన్నారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ఒక్కొక్క భవనానికి 20 లక్షల చొప్పున మూడు గ్రామాల భవనాలకు 60 లక్షల రూపాయలు మంజూరు అయినవి భవనాల ప్రొసీడింగ్ కాపీలను ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఆయా గ్రామాల సర్పంచులు చదువు మధుర మహేందర్ రెడ్డి, నందికొండ శోభ రాణి, అడగానీ లతా రామారావు మహిపాల్ రెడ్డి సర్పంచులకు అందజేశారు. అదేవిధంగా టేకుమట్ల మండల కేంద్రంలో గ్రంథాల భవన నిర్మాణ కొరకు 10 లక్షల రూపాయలతో మంజూరైన ప్రొసీడింగ్ కాపీని స్థానిక ఎంపిటిసి ఆది సునీత రఘుకు అందించారు. ఈ భవనాల నిర్మాణం కొరకు సహకరించిన ఎమ్మెల్యే రమణారెడ్డి కలెక్టర్ బవేష్ మిశ్రా మంత్రి సత్యవతి రాథోడ్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సెర్ప్ సిబ్బంది ఏపిఎం రమేష్, సీసీలు మంజుల, శ్రీనివాస్, రాజేందర్, వివోఏలు, గ్రామ దీపికలు భూపెల్లి విజయ పాల్గొన్నారు.

# నగర అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నాం

- కరీంనగర్‌ను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడమే లక్ష్యం
- కరీంనగర్ మేయర్ సునీల్ రావు

కరీంనగర్, మార్చి 31 (మనం న్యూస్)ః కరీంనగర్ నగర అభివృద్ధే ద్యేయంగా తమ పాలకవర్గం పని చేస్తోందని మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ కలెక్టర్ ఆడిటోరియంలో శుక్రవారం నగరపాలక సంస్థ సాధరణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు అధ్యక్షతన కమిషనర్ సేవా ఇస్లావత్ సమక్షంలో 14 అభివృద్ధి ఎజెండా అంశాలకు పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ప్రశ్నోత్తర సమయంలో పాలకవర్గ సభ్యులు డివిజన్ ల వారిగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సభా దృష్టికి తెచ్చారు. పలు డివిజన్ లలో తలెత్తుతున్న పారిశుధ్యం, మంచి నీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, మౌలిక వసతుల కల్పనలో భాగంగా నగరపాలక సంస్థ ద్వారా డివిజన్ లలో చేపట్టే రోడ్లు, డ్రైనేజీ సమస్యలు, స్మార్ట్ రోడ్డు అభివృద్ధి పనులు తదితర అంశాల పై సుదీర్ఘంగా సభలో చర్చించారు. నగరంలో కుక్కలు, పందులు, కోతుల సమస్యలతో ప్రజలు ఎదుర్కుంటున్న ఇబ్బందులను సభ దృష్టికి తెచ్చారు. సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల వేగవంతంపై సునీల్ రావు నగరపాలక సంస్థలోని వివిధ విభాగాల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ సహకారంతో కరీంనగర్ నగరం దినదినం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. స్మార్ట్ సిటీ నిధులు, నగరపాలక సంస్థ వివిధ గ్రాంట్లకు చెందిన వెయ్యి కోట్ల నిధులతో నగర వ్యాప్తంగా అన్ని డివిజన్ లలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. ఇప్పటి వరకు దాదాపు 75 శాతం పనులు పూర్తయినట్లు, 25 శాతం పనులను జులై మాసం లోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. విలీన గ్రామాల డివిజన్లతో పాటు శివారు ప్రాంతాల డివిజన్ల అభివృద్ధి పై ప్రధాన దృష్టి సారించి, పెద్ద మొత్తంలో నిధులను కేటాయించి అభివృద్ధి పనులు సాగుతున్నాయని తెలిపారు. అంతే కాకుండా మరో 120 కోట్ల రూపాయలతో మరిన్ని అభివృద్ధి పనులు చేసేందుకు టెండర్ ప్రక్రియ చేపట్టామని త్వరలోనే డివిజన్ల వారిగా పనులు ప్రారంభించి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రధానంగా మంచి నీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు గత రెండున్నర సంవత్సరాలుగా ప్రతి రోజు నీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. వేసవి కాలంలో కూడ నీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా సమ్మర్ ఆక్షన్ ప్లాన్ పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్టాండ్ బై మోటార్లు, జనరేటర్లు, ఇతర సామాగ్రిని సమకూర్చుకొని నీటి సరఫరా లో ఎక్కడ ఇబ్బందులు రాకుండా చర్యలు తీస్కుంటున్నట్లు తెలిపారు. నగరంలో ఎక్కడైనా టెక్నికల్ సమస్యలు తలెత్తితే తప్ప నీటి సరఫరా లో అంతరాయం లేకుండ ప్రజలకు త్రాగు నీరు అందిస్తున్నామని తెలిపారు. నగరంలో కుక్కలు, పందులు, కోతుల సమస్య విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. నగర ప్రజల



ఆరోగ్యం, క్షేమం ముఖ్యం కాబట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా కుక్కలకు బర్త్ కంట్రోల్ ఆపరేషన్ చేయడంతో పాటు వ్యాక్సినేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ ను నిరంతరంగా కొనసాగించేందుకు నగరపాలక సంస్థ స్థలంలో కుక్కల ఆపరేషన్ కోసం థియేటర్, సంరక్షణ కోసం ప్రత్యేక గదులు నిర్మాణం చేసుకొని నిరంతర ప్రక్రియగా దీన్ని కొనసాగిస్తామని తెలిపారు. నగరంలో స్త్వర విహారం చేస్తున్న పందులను కూడ తరలించ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కోతుల బెడద నుండి ప్రజలను విముక్తి చేసేందుకు కోతులను పట్టి సుదూర ప్రాంతంలో వదిలే కార్యక్రమం నిరంతరంగా కొనసాగిస్తున్నామన్నారు. ఈ సర్వ సభ్య సమావేశంలో పాలకవర్గ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ నూతన కార్యాలయాన్ని వర్చువల్ పద్ధతిలో ప్రారంభించిన జేపీ నడ్డా

- భవిష్యత్తులో భావితరాలు, యువతరాలు కోసం బీజేపీ పార్టీ కార్యాలయాలు
- భవిష్యత్తులో మహబూబాబాద్ ప్రాంతానికి బీజేపీ రూపంలో కలిసి రాబోతుంది
- తెలంగాణాలో ఎన్నికల వేడి మొదలు కాబోతుంది బీజేపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి
- బీజేపీ నిర్మాణం కోసం గ్రామ స్థాయి నుంచే బూత్ కమిటీలను పటిష్టం చేయాలి
- సొమ్మొకడిది..సోకొక్కడిది తీరులో బి ఆర్ ఎస్ ప్రచారం
- రానున్న ఎన్నికలలో మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాలలో బీజేపీ జెండా ఎగురవేస్తం
- మాజీ ఎంపీ, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహన్‌రావు

మహబూబాబాద్ టౌన్, మార్చి 31 (మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా నూతన కార్యాలయ ప్రారంభ మహోత్సవ సమావేశంలో నేటి విశిష్ట అతిథి మాజీ ఎంపీ, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహన్ రావు , మాజీ మంత్రివర్యులు రవీందర్ , జిల్లా ఇంఛార్జి కట్ట సుధాకర్ తో కలిసి పాల్గొన్న బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జాటోతు హుస్సేన్ నాయక్. ఈ సందర్భంగా గరికపాటి మాట్లాడుతూ పార్టీకి ఆఫీస్ ఉండాలని ఉద్దేశంతో ఒక ఎకరా స్థలంలో ఒక కోటి రూపాయలు వెచ్చించి ఆఫీసు నిర్మాణం జరిగిందని తెలంగాణలో ఈ రోజు మహబూబాబాద్ సహా మరో నాలుగు జిల్లాల్లో మొత్తం ఐదు పార్టీ ఆఫీసులను వర్చువల్ పద్ధతిలో జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రారంభించబోతున్నారని అలానే ఆంధ్రప్రదేశ్లో చిత్తూరు అనంతపురంలో కూడా వర్చువల్ గా పార్టీ ఆఫీసులను ప్రారంభించబోతున్నారని పేర్కొన్నారు. మహబూబాబాద్ పార్టీ కార్యాలయం పచ్చని పొలాల మధ్య ఆహ్లాదకరంగా ఉందని ప్రకృతి ఆశీర్వాదం మాకు కలుగుతుందని 2024 లో మళ్లీ మోడీ ప్రధానమంత్రిగా తిరిగి వస్తారని వచ్చే 8, 9 నెలల్లో ఎన్నికలు రాబోతున్నందున బూత్ కమిటీల నుంచి యువతకు ప్రాధాన్యం కల్పించాలని ఆయన కోరారు యువనాయకత్వం ప్రజల్లో ఉత్సాహంగా పనిచేస్తుందని పార్టీలో యువ నాయకులు చాలామంది ఉన్నారని యువతకు అవకాశం ఎక్కువ కల్పించాలని ఆయన కోరారు అలాగే బీజేపీ ప్రతినిధులు కేంద్రం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా ఇంటింటికి అందజేయాలని ఆయన నాయకులను కోరారు. మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో దుష్టపాలన జరుగుతుందని లక్షల కోట్ల అవినీతికి కేసీఆర్ ప్రభుత్వం అడ్డగా మారిందని కేసీఆర్ రాష్ట్రంలో దోచుకుంటుంటే మంత్రులు జిల్లాలో ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో దోచుకుంటున్నారని గడిచిన తొమ్మిది ఏళ్లలో 22 లక్షల కోట్లు దుర్వినియోగం



కాగా ఏడు లక్షల కోట్లు కేసిఆర్ ఖర్చు పెట్టిండని మిగతా 15 లక్షల కోట్లు కేసిఆర్ జేబులోకి వెళ్లినాయని, అలానే ట్విట్టర్ పిట్ట కేటీఆర్ టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ ను డాక్టర్ ప్రీతి మరణం కూడా చిన్న విషయమని కొట్టి పారేస్తున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామచంద్ర రావు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాచకొండ కొమరయ్య ,జిల్లా ప్రధాన కార్యదర్శిలు వల్లబు వెంకన్న ,చెల్పురి వెంకన్న ,చీకటి మహేష్ ,జిల్లా ఉపాధ్యక్షులు మేరెడీ సురేందర్ , పాపారావు , జిల్లా కోశాధికారి శ్యాంసుందర్ , సింగారపు సతీష్ ,యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎంపిటిసి మధన్ నాయక్ , గిరిజన జిల్లా మోర్చా అధ్యక్షులు రాంబాబు , మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఇందు భారతి , యువ మోర్చా జిల్లా అధ్యక్షులు సిరికొండ సంపత్,మండలాల అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ ,మోతీలాల్ ,నవీన్, నరసింహారెడ్డి , చందు రాజు,నగేష్ ,నాగరాజు , యువమోర్చా నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాఫీగా సాగిన మున్సిపల్ సర్వసభ్య సమావేశం



మెట్ పల్లి, మార్చి 31, (మనం న్యూస్): మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ అధ్యక్షతన పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మున్సిపల్ సర్వసభ్య సమావేశం సాఫీగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధి కోసం 34 అంశాలను సుదీర్ఘంగా చర్చించిన అనంతరం మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోయిన పల్లి చంద్రశేఖర రావు, కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తేనెటీగల దాడిలో ఒకరి మృతి



కొత్తగూడ, మార్చి 31 (మనం న్యూస్): మండలంలోని యదుళ్లపల్లి గ్రామంలో శుక్రవారం రోజు పొలం పనులు చేసుకుంటుండగా సమీపంలోని చెట్టుపై ఉన్న తేనెటీగలు అక్కడే పనిచేస్తున్న ఇద్దరు అన్నదమ్ములపై దాడి చేయడంతో తేనెటీగల దాడి నుండి తప్పించుకోవడానికి సమీపంలోని వ్యవసాయ బావిలో దూకారు. ఈత వచ్చిన తమ్ముడు జనార్ధన్ ప్రాణాలతో బయటపడగా ఈత రాకపోవడంతో కోన్ రెడ్డి సంజీవ (45)అనే రైతు బావిలో మునిగి చనిపోయాడు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సంజీవ మరణ వార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు వ్యవసాయ బావి వద్దకు చేరి మృతదేహం వద్ద కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు అవసరం



నెక్కొండ, మార్చి 31, మనం న్యూస్ : పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతగానో దోహదపడతాయని నెక్కొండ తహసిల్దార్ డీఎస్ వెంకన్న అన్నారు. శుక్రవారం ఆయన జన్మదినం సందర్భంగా మండలంలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన వన ప్రేమికుడు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ వెంకన్న మాట్లాడుతూ పశు వైద్య శాఖలో గోపాలమిత్రగా విధులు నిర్వహిస్తున్న సమ్మయ్య బాధ్యతగా నెక్కొండ మండల వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో మొక్కలు నాటడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ అతనిని ఆదర్శంగా తీసుకొని మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటి వాటి సంరక్షణకు కషి చేస్తున్న సమ్మయ్యను తాహసిల్దార్ డీఎస్ వెంకన్న అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ రాజ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరేందర్, జూనియర్ అసిస్టెంట్ రఘు, వీఆర్ఏలు అశోక్, రవి, రాజేష్, నెక్కొండ పిఎసిఎస్ డైరెక్టర్ రావుల హరీష్ రెడ్డి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సత్యాగ్రహ సంకల్ప దీక్ష

మహబూబాబాద్ టౌన్, మార్చి 31 (మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ (ఓబీసీ) అధ్యక్షులు మేకల వీరన్న యాదవ్ అధ్వర్యంలో జరిగిన సత్యాగ్రహ సంకల్ప దీక్ష చేపట్టారు. ఈరోజు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వం రద్దు చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఓబిసి,ఎస్సీ,ఎస్టీ మహిళా కాంగ్రెస్,కిసాన్ సెల్, యూత్ కాంగ్రెస్,ఎన్స్.యస్.యు.ఐ , వి.యన్.టి.యు.సి. అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సంకల్ప దీక్ష చేపట్టారు బి.జె.పి. కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామిక విధానలకు వ్యతిరేకంగా సంకల్ప దీక్షలో ముఖ్యఅతిథిగా హాజరైనా డా'తేజవత్ బెల్లయ్య నాయక్. మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నునావత్ రాధ ,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ నాయక్ ,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న ,మాజీ జడ్పీటీసీలు హెచ్.వెంకటేశ్వర్లు ,జిన్నారెడ్డి పద్మజ వెంకటేశ్వర్లు ,ఎంపీటీసీల రాష్ట్ర ఫోరం కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ , యస్ టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ వెంకట్ నాయక్ మరియు కాంగ్రెస్



పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

## చాగంటి రమేష్ ను పరామర్శించిన ఎమ్మెల్యే వినయ్ భాస్కర్

వరంగల్ ఎంజీఎం, మార్చి 31, మనం న్యూస్: ఇటీవల అనారోగ్యానికి గురై ఎంజీఎం హాస్పిటల్ మెయిల్ సర్జికల్ వార్డ్ లో వైద్య సేవలు పొందుతున్న తెలంగాణ ఉద్యమకారుడు చాగంటి రమేష్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీప్ విప్ దాస్యం వినయ భాస్కర్ శుక్రవారం పరామర్శించారు. ఎమ్మెల్యే ఎంజీఎం సూపరింటెండెంట్, ఆర్ఎంఓ ను రమేష్ ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట తెలంగాణ మైనార్టీ కమిషన్ సభ్యుడు జుని దర్శన్ సింగ్, సురేందర్, ప్రణయ్, సాయి భరత్, సోమ మధుకర్ తదితరులు ఉన్నారు.



## మహ్మద్ సలీం కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి



ఎల్బీనగర్, మార్చి 31, (మనం న్యూస్): మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ మైనార్టీ ఉద్యమ నాయకుడు మహమ్మద్ సలీం సతీమణి అనారోగ్యము తొ బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొన్న రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సరూర్ నగర్ లోని సలీం ఇంటికి వెళ్లి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, అన్ని విధాలుగా ఆదుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బేర బాలకిషన్ , డివిజన్ అధ్యక్షుడు మహేందర్ యాదవ్ , మాజీ అధ్యక్షులు ఐ. అంకిరెడ్డి , రిషి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ | రంగారెడ్డి వికారాబాద్

### బైండ్ల భవనీయ సంఘం ఆధ్వర్యంలో తెలుగు సంవత్సరాది నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



ఎల్బీనగర్, మార్చి 31, (మనం న్యూస్): బైండ్ల భవనీయ సంఘం నూతన సంవత్సర కాలెండర్ ను రాష్ట్ర నాయకత్వం చేతులమీదుగా శుక్రవారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బైండ్ల భవనీయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏదుల్ల గౌరీశంకర్ మాట్లాడుతూ తెలుగు సంవత్సరాదిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం తెలుగు క్యాలండర్ ను ఆవిష్కరణ చేయడం జరుగుతుందని అన్నారు.అంతే కాకుండ ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే డా. బి ఆర్ అంబేద్కర్ ఉత్సవ కమిటీకి చైర్మన్ గా ఇప్పటివరకు ఎస్సి ఉపకులాల వారికి కేటాయించలేదని ఈ సారి ఎస్సీ ఉపకులాలకు అవకాశం కల్పించాలని గౌరీ శంకర్ డిమాండ్ చేశారు. దళిత బందును ఉప కులాల వారికి ప్రాధాన్యత నిస్తూ ప్రభుత్వ ఫలాలను అందరికి వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏర్పుల భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల గాలయ్య , పులి యాదగిరి, రాష్ట్ర కార్యదర్శులు తగరం సత్యనారాయణ, ఇంద్రపల్లి సంజీవ, కోశాధికారి ముప్పాళ్ళ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### రైతు హక్కుల సాధన సమితి అధ్యక్షురాలిగా మంజుల రెడ్డి



ఎల్బీనగర్, మార్చి 31, (మనం న్యూస్): తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా టేకుల మంజులా రెడ్డి నీ అమ్మకం అయ్యారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి గౌరవ సలహాదారుడు శీలం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు బాలు యాదవ్, అనుబంధ రంగాల కార్యదర్శి నగేష్ యాదవ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మంజుల రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శిగా చేస్తున్న సేవలను గుర్తించి అధ్యక్షురాలుగా ఎన్నుకోవడం మరింత బాధ్యత పెంచింది అన్నారు. నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.రైతు మహిళల్లో చైతన్యం తీసుకొస్తాను అని రాష్ట్రస్థాయి రైతు మహిళా సంఘాలను ఏర్పాటు చేస్తాను అని అన్నారు. రాష్ట్రంలో మహిళా సంఘాలను ఏర్పాటు చేసి వారికి చేయూతని ఇస్తానని, ప్రస్తుత సమాజంలో మహిళలని సంఘటితం చేయాల్సిన అవసరం ఎంతగానో ఉంది అని అన్నారు. అందుకు నేను సాయి శక్తుల ప్రయత్నం చేసి రాష్ట్ర అధ్యక్షులు బాలు యాదవ్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో పత్తి రైతుల సమస్య ల పై పోరాటం, రైతుబంధు పథకాన్ని కౌలుదారులకు కూడా వర్తించే విధంగా తను ప్రయత్నం చేస్తున్నందుకు, గ్రామీణ వాతావరణంలో మహిళలు గ్యాస్ సిలిండర్ వాడడం వలన రోజుకు 30 రూపాయలు ఖర్చు అవుతున్న నేపథ్యంలో వారి జీవనోపాధి డబ్బును వెచ్చించడం ఆ ప్రభావం చేత సిలిండర్ తీసుకోకపోవడం కట్టెలపోయే వాడుతుండడంతో అనారోగ్యాల పాలవుతున్నారని గ్రామీణ ప్రాంత మహిళలకు గ్యాస్ బండపై 80 శాతం సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చేసిన పోరాటాలను గుర్తించి అధ్యక్షురాలుగా నియమించడం జరిగింది అని తెలిపారు.

### నిరుపేద బ్రతుకులలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా వెలుగులు

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి



ఎల్బీనగర్, మార్చి 31, (మనం న్యూస్): కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా నిరుపేద బ్రతుకులలో వెలుగులు నింపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కుతుందని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గంలోని సరూర్ నగర్ తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. మంత్రి మాట్లాడుతూ సరూర్‌నగర్, ఆర్కే పురం డివిజన్లకు చెందిన 63 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అహర్నిశలు నిరుపేద ప్రజల కోసం ఆలోచిస్తున్నటువంటి ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో కూడా లేనివిధంగా అమలు పరుస్తున్నామని ,గతాన్ని మర్చిపోవద్దు కష్టకాలంలో ఉన్నా సరే సంక్షేమ పథకాలు ఎక్కడ కూడా ఆగకుండా ముందుకు తీసుకెళ్లిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా,ఆర్డీవో సూరజ్, తహసిల్దార్ జయశ్రీ, నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిలు అరవింద్ శర్మ, బేర బాలకిషన్, ఆర్కే పురం డివిజన్ కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, సరూర్నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ అనిత దయాకర్ రెడ్డి , బిఆర్ఎస్ అధ్యక్షులు మహేందర్ యాదవ్, లోకసాని కొండల్ రెడ్డి, సాజీద్, ఋషి, సలీం, రాఘవేంద్ర గుప్తా, నేలకొండ శ్రీనివాస్ రెడ్డి, శ్రీమన్నారాయణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ సూర్యాపేట-యాదాద్రి

### జనని చిల్డ్రన్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ

హుజూర్‌నగర్,మార్చి31,మనంన్యూస్ః హుజూర్‌నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జనని చిల్డ్రన్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో బాలింతలకు, రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనని చిల్డ్రన్స్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు పబ్బతి ప్రవంతి మాట్లాడుతూ.... పిల్లలకు సేవలందించాలని లక్ష్యంతో స్థాపించిన జనని చిల్డ్రన్స్ ట్రస్ట్ ద్వారా విసృత సేవకార్యక్రమాలు అందించే లక్ష్యంతో పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరెండెంట్ డా. కరణ్‌కుమార్, డా. రవికుమార్, జనని ట్రస్ట్ ఉపాధ్యక్షురాలు మేరే జ్యోతి, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

### అంగన్‌వాడి కేంద్రం-3లో పోషన్‌పక్వాడ

హుజూర్‌నగర్,మార్చి31,మనంన్యూస్ః అంగన్‌వాడి కేంద్రాల్లో శిషువులకు, గర్భిణీలకు, బాలింతలకు, కిషోరబాలికలకు పోషణ విలువలతో కూడిన ఆహారం అందిస్తున్నట్లు మహిళాశిషు వికలాంగుల, వయో వృద్దుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి జ్యోతిపద్మ అన్నారు. పట్టణంలోని అంగన్‌వాడి కేంద్రం-3లో శుక్రవారం నిర్వహించిన పౌష్టికాహార పంపిణీ అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... పోషకలోపం ఉన్న పిల్లలకు అంగన్‌వాడి కేంద్రాల ద్వారా సంపూర్ణ ఆరోగ్యం కోసం పోషకాహారం అందిస్తుందన్నారు. ఇట్టి ఆవకాశాన్ని గర్భిణీలు, కిషోరబాలికలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో హేమాదేవి, పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ లక్మల్ల కృష్ణయ్య, డిసీపీవో రవి, సూపర్‌వైజర్ సోమమ్మ, వసంతలక్ష్మీ, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ రాజేష్, హెల్త్ సిబ్బంది, అంగన్‌వాడి టీచర్లు, ఆశవర్కర్లు, గర్భిణీలు, కిషోరబాలికలు పాల్గొన్నారు.

### జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం

హుజూర్‌నగర్,మార్చి31,మనంన్యూస్ః పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఒక పెద్దావిడకు బీ పాజిటీవ్ రక్తం అత్యవసరం కాగా శుక్రవారం ట్రస్ట్ అధ్యక్షులు పినపారాళ్ళ వంశీ, పారా సాయి,శివశంకర్‌లకు తెలుపగా తక్షణమే స్పందిచి డోనర్ పుట్టా శరతచంద్రప్రసాద్‌తో మాట్లాడి ఆసుపత్రి వద్దకు వెళ్ళి బీ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. జనచైతన్య ట్రస్ట్ తరుపున 446 వ్యక్తిగా రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులు శరతచంద్రప్రసాద్‌ను అభినందించారు. ఈ సందర్భంగా రక్తం అవసరం ఉన్న వారికి జనచైతన్య బ్లడ్ డోనేషన్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్తందానం చేయాలని కోరారు.

### శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి పాలకవర్గం ప్రమాణస్వీకారం

హుజూర్‌నగర్,మార్చి31,మనంన్యూస్ః మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవాలయం నూతన పాలకవర్గం శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా గండు సైదులు, ధర్మకర్తలుగా బండ్ల పవన్, ఆకుల గుర్వయ్య, గువ్వల రామకృష్ణ, పార్ధనబోయిన మట్టపల్లి, సురభి కుషేలు, నందిగామ ఆంజమ్మ, ఎక్స్ ఆఫిషియో మెంబర్‌గా ముడుంబై హరిష్‌కుమార చార్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ఈ. రమేష్, ఈవో ఎంపీ. లక్ష్మణ్‌రావు, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ సలీమారంజాన్, ఎంపీటీసీలు చీకూరి రాజరావు, ముడెం గోపిరెడ్డి, కరక్కాయలగూడెం, మగ్రిగూడెం సర్పంచ్లు కీత జయమ్మధనమూర్తి, గల్లా సైదులు, నాయకులు దొంతగాని శ్రీనివాస్, శీలం ఆదెమ్మ, ఎస్‌కే. అలీ, గువ్వల ఆయోధ్య, చిమట సైదులు, నందిగామ రాములు, పరుశురాం, శ్రీనివాస్, నాగరాజు, లింగయ్య, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

### తేనేతీగల పెంపకంతో యువతకు ఉపాధి

గరిడేపల్లి,మార్చి31,మనంన్యూస్ః వ్యవసాయంతో పాటు ఇతర అనుబంధ రంగాల్లో యువత వృత్తి నైపుణ్యత శిక్షణ పొందడం ద్వారా స్వయం ఉపాది అవకాశాలను పెంపొందించుకోవచ్చని ఆరబిందో గ్రామీణ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ గంట అమరేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన శాస్త్రీయ పద్దతిలో తేనేతీగల పెంపకం శిక్షణ కార్యక్రమం ముగింపు జరిగింది. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన యువతకు వ్యవసాయంతో పాటు చేపల పెంపకం, పట్టుపురుగులు, పుట్టగొడుగులు, కోళ్లు, తేనేతీగల పెంపకం వంటి రంగాల్లో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు కిరణ్, నరేష్, సుగంధి, ఆదర్శ్, రైతులు పాల్గొన్నారు.

### గ్రామ పంచాయితీ కార్మికుని ఆర్థిక సహాయం అందజేత

నడిగుడెం మార్చి 31 మనం న్యూస్ః మండల పరిధిలోని గ్రామ పంచాయితీ కార్మికుడు లింగయ్య కుటుంబానికి దాతల సహాకారంతో శుక్రవారం ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేయుత ఫౌండేషన్ సభ్యులు మేకల వీరబాబు, మామిడి రామకృష్ణ, శ్రీను, నవీన్‌కూమార్, నమృత్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావ్యతిరేకి నరేందర్ మోడీ




పెన్ పహాడ్ మార్చి 31 మనం న్యూస్ః ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న నరేందర్ మోడీ ప్రభుత్వం గద్దెదిగటం ఖాయమని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టపెల్లి సైదులు అన్నారు. శుక్రవారం సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘంలా ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న జీపు ప్రచార జాతర మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.... సంవత్సరానికి కోటి ఉద్యోగాలు కల్పిస్తామని మాయ మాటలు చెప్పి లక్షలాది ఉద్యోగాలను కొల్లగొట్టారని విమర్శించారు. నోట్ల రద్దుతో ఒరిగిందేమిలేదని, కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ చేతిలో కీలుబొమ్మగా మారిందని ఎద్దేవా చేశారు. పెట్రోల్,డీజీల్ ధరలు పెంచడం మూలంగా సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారు. అదేకాకుండా నిత్య అవసర ధరలు ఆకాశాన్ని అట్టుతున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాంబాబు, మండల కన్వీనర్ రణపంగ కృష్ణ, నాయకులు గంజా వెంకటేశ్వర్లు, ధనియాకుల శ్రీను, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను గాలికి వదిలిన ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు పివి శ్యాంసుందర్రావు**



భువనగిరి, మార్చి 31 (మనం న్యూస్): భారతీయ జనతా పార్టీ ఆలేరు శాఖ ఆధ్వర్యంలో రైల్వే అండర్పాస్ నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తామని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పివీ శ్యాంసుందర్రావు అన్నారు. శుక్రవారం ప్రారంభించిన రిలే నిరాహార దీక్షకు ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్,హరి శంకర్ గౌడ్, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పివి శ్యాంసుందర్రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేయవలసిన అండర్ బ్రిడ్జిని పూర్తి చేసి నాలుగు సంవత్సరాలు పూర్తయిన దీనికి అప్రోచ్ రోడ్డు నిర్మించడంలో స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పూర్తిగా వైఫల్యం చెందారని, ఈ ఆలేరు పట్టణాన్ని రెండు వైపులా విభజించినట్టుగా ఈ అండర్పాస్ పూర్తిగా నిర్మాణానికి నోచుకోకపోవడం కారణమైందని, ఒకవైపు ప్రభుత్వ కార్యాలయాలు, ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీసులు, ఆసుపత్రి, బ్యాంకులు, పోస్ట్ ఆఫీస్, ముఖ్యంగా చిన్నపిల్లలు చదువుకునే విద్యాలయాలు ఉండడం వలన పట్టణానికి చెందిన ప్రజలంతా ఈ రైల్వే ట్రాక్ ను దాటుకుంటు రావడం వలన ఎన్నో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇది పూర్తిగా నిర్మాణం అయ్యేంతవరకు భారతీయ జనతా పార్టీ చేపట్టిని రిలే దీక్షలు ఆగవని, దీనికి పూర్తి మద్దతుగా అనేక రకాలుగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ ఆలేరు పట్టణంలో ఉన్నటువంటి రైల్వే బ్రిడ్జ్ అండర్ పాస్ యొక్క అప్రోచ్ రోడ్ గత 3,4 సంవత్సరాలుగా పెండింగ్ ఉండటం స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వం తీరుకు నిదర్శనమన్నారు. ఈ దీక్షలో అసెంబ్లీ కన్వీనర్ చిరిగె శ్రీనివాసు, పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్, రూరల్ మండల అధ్యక్షులు దూసరి రాఘవేంద్ర, కౌన్సిలర్ సంఘ భూపతి, బందెల సుభాష్ లకు పూలవమాలవేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా హరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఈ అండర్పాస్ అసంపూర్తిగా నిలిచిపోవడం వలన చనిపోయిన శవాలను కూడా తీసుకపోవాలంటే మూడు కిలోమీటర్లు ఇబ్బంది పడవలసిన పరిస్థితి ఉన్నదని, ఇకనైనా ఎమ్మెల్యే మేల్కొని దీనిని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీ వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గొంగిడి సునీత తన సొంత ఆస్తులను సంపాదించుకోవడానికి ఉన్నది కానీ ఆలేరు నియోజకవర్గం అభివృద్ధిని విస్మరించారని అందుకు నిదర్శనమే ఈ ఆలేరు రైల్వే అండర్ పాసు నిర్మాణమని విమర్శించారు. పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈ అండర్పాస్ పూర్తి నిర్మాణం కొరకు అనేక ఉద్యమాలు చేసినప్పుడల్లా ఎమ్మెల్యే ఏదో పత్రిక ప్రకటనలు ఇచ్చి చేతులు దులిపేసుకుంటుందని, బీజేపీ కార్యక్రమం చేపడుతుంది అంటేనే ఎమ్మెల్యేకు గుర్తుకొస్తదని, ఇక వదిలిపెట్టేది లేదని, ఇది పూర్తిగా నిర్మాణం అయ్యేంతవరకు ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## రైతులకు అండగా సహకార సంఘాలు



నడిగుడెం మార్చి 31 మనం న్యూస్ః రైతులకు అండగా వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలని డైరీ, ఫౌల్ట్రీ రైతులకు కోటి రూపాయల చెక్కులను శుక్రవారం మండల పరిధిలోని వ ల్లభపురం గ్రామంలో 35 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోధాం ను స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ...... గత ప్రభుత్వ హయంలో సహకార సంఘాలు నిర్వీర్యం అయ్యాయని బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంఘాలను చైతన్య పరిచి తద్వారా రైతులకు దీర్ఘకాలిక రుణాలతో పాటు ఎరువులు, పురుగుల మందులను అందజేయడమే కాక రైతులు పంటను నిల్వ చేసుకునేందుకు సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం కోట్ల రూపాలయాలను వెంచించి గోధాములను ఏర్పాటుచేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులకు సిఎంకేసిఆర్ ఎల్లప్పుడు అండగా ఉంటాడని, దేశంలో ఎక్కడలేని విధంగా రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. సహకార సంఘాల ద్వారా వివిధ సబ్సిడీలతో మంజురైన కోటీ రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ చైర్మన్ పుట్ట రమేష్, ఎంపిపి జ్యోతి, రైతు సమితి నాయకులు కాస వెంకటేశ్వర్లు, సురేష్, ప్రసాద్, చంద్రయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వెంకట నర్సయ్య, రాములు, డైరెక్టర్‌లు వెంకన్న, కోటిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పద్మ, రమాదేవి, జయమ్మ, సోమ్లు, కృష్ణప్రసాద్, జనార్ధన్, ఈదయ్య, శ్రీనివాస్, పలువురు ఎంపిటిసిలు సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి క్షేత్రంలో అమ్మవారికి ఉంజన్ సేవోత్సవం



యాదగిరిగుట్ట, మార్చి 31 (మనం న్యూస్): యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో సువర్ణ పుష్పార్చనలు అండాల అమ్మవారికి ఉంజల్ సేవా పర్వాలు శుక్రవారం శాస్త్రోక్తంగా కొనసాగాయి. సుప్రభాతంతో స్వయంభులను మేల్కొలిపిన అర్చకులు నిత్య విధి కైకర్యాలు నిర్వహించారు అదేవిధంగా ప్రధానాలయంలోని సువర్ణమైన ప్రతిష్ట అలంకార కవచమూర్తులను 108 సువర్ణ పుష్పాలతో అర్పించారు. మూలవరులను అభిషేకించి తులసీ దళాలు కుంకుమలతో సహస్రనామార్చనలు జరిపారు. అంతర్రాకారమంటపంలో హోమా, నిత్య కల్యా ణోత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కొండపైన అనుబంధ ఆలయమైన రామలింగేశ్వరుడికి ముఖ మంటపంలోని స్పటిక లింగానికి నిత్య పూజా కైంకర్యాలు నిర్వహించారు. సాయంత్రం ప్రధానాలయంలో కొలువుదీరిన ఆండాళ్ అమ్మవారికి అష్టభుజి అంతర్రాకారమంటపంలో అద్దాల మంటపంలో ఆండాళ్ అమ్మవారికి ఉంజన్ సేవోత్సవం నిర్వహించారు. సాయంత్రం వెండి జోడు స్వామివారి తిరువీధులలో తిప్పగా భక్తులు స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. స్వామి వారి హు ౦డి ఆదాయం ఒక కోటి 23.లక్షలు శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి 15 రోజుల హుండీ ఆదాయం రూ:-1,23,89,437 ఒక కోటి ఇరవై మూడు లక్షల ఎనభై తొమ్మిది వేల నాలుగు వందల ముప్పై ఏడు రూపాయలు రాగా మిశ్రమ బంగారము 0-063-000 అరవై మూడు గ్రాములు మిశ్రమవెండి 01-970-000 ఒక కేజీ తొమ్మిది వందల డెబ్బై గ్రాములు వచ్చాయని తెలిపారు. విదేశీ రూపాయలు అమెరికా - 1,566డాలర్లు, యూఏఈ - 20దిరామ్స్, ఆస్ట్రేలియా -50 డాలర్స్, కెనడా -100 డాలర్స్, క్వార్టర్ -2 రియాల్స్, నేపాల్ -5 రూపాయలు న్యూజిలాండ్ -5 డాలర్స్ వచ్చాయని ఆలయ అధికారులు తెలిపారు.

## కేసిఆర్ కుటుంబం బంగారు కుటుంబంగా మారింది

తిరమలగిరి మార్చి 31 మనం న్యూస్ః రాష్ట్రం ఏర్పడినాక ముఖ్యమంత్రి కేసిఆర్ బంగారు తెలంగాణ అని చెప్పి తన కుటుంబాన్ని బంగారు కుటుంబంలాగా మార్చుకున్నారని, బీజేపి రాష్ట ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావు విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యయంలో బూతు సర్వశక్తి కరుణ అభియాన్ వర్క్ షాపును నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సిఎం కేసిఆర్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని, ప్రగతి భవన్ నిర్మాణంలో ఉన్న శ్రద్ధ పేదలకు ఇచ్చే డబుల్ బెడ్‌రూంలలో లేదని ఎద్దేవా చేశారు. జిల్లాలో ఐకెపి కేంద్రాలలో జరిగిన ధాన్యం కొనుగోలు పై విచారణ జరిపి బాధితులను శిక్షిం చాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో సాండ్, ల్యాండ్ మాఫీయా కొనసాగుతుందని అనారు. విద్యుత్ 09, బస్ చార్జీలను 7 సార్లు పెంచారని రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచి ప్రజలను నిలువున దోపిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్న వాటిని భర్తి చేయకపోవడం ఇటివల పేపర్ లీకేజీ దుర్మర్గమైన పని అని దీనికి సంబంధించి ఎంతటివారినైన వదిలిపెట్టేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడియం రామచంద్రయ్య, పేరాల పులమ్మ, రవి, సాయిబాబా, నాగార్జున, యాదగిరి, వై దీనాదయాళ్, వెంకన్న, శంకర్, రవి తదితరులు పాల్గొన్నారు




### చలివేంద్రం ప్రారంభం

తిరుమలగిరి మార్చి 31 మనం న్యూస్ః మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలోని ఏర్పాటు చేసిన చలివేంద్ర కేంద్రాన్ని స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ పోతురాజు రజిని శుక్రవారం ప్రారంభించారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు సాగంటి అనసుర్య, బత్తుల శ్రీను, కమీషనర్ దండు శ్రీను, మున్సిపల్ సిబ్బంది ఆర్బీలు తదితరులు పాల్గొన్నారు.

### అండర్ 13, 17 బాలబాలికలకు పోటీలు

సూర్యాపేట టౌన్ మార్చి 31 మనం న్యూస్ః అండర్ 13, 17 బాలబాలికలకు జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని జనగాం క్రాస్‌రోడ్డులో గల టిటిడి కళ్యాణ మండపంలో ఏప్రిల్ 2వ తేదిన చెస్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని, చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల లోపు బాలబాలికలు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, పోటీలో విజేతలకు నగదుతో పాటు సర్టిఫికేట్‌ను ఇవ్వడం జరుగుతుందని, అదేవిధంగా గెలిపొందిన బాలబాలికలకు 8వ తేదిన హైదారాబాద్‌లో జరిగే రాష్ట్ర చెస్ పోటీలకు కూడా పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు చరవాణి సంఖ్య 8555008996, 9394753343లను సంప్రదించాలని కోరారు.

### దుస్సారామ్మూర్తికి సన్మానం

తిరుమలగిరి మార్చి 31 మనం న్యూస్ః జై భారత్ బీసి పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన దుస్సారామ్మూర్తి ఎస్టీ పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీనివాస్ నాయక్‌లకు బీసి సంక్షేమ సంఘం ప్రజా ఉద్యమకారుల నేతృత్వంలో శుక్రవారం మండల కేంద్రంలోని పద్మశాలి భవన్‌లో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ... బీసిలను సామాజిక ఆర్థికంగా చితికి పోయారని, అన్ని రంగాలలో బిసీలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు రాజ్యాధికారం రావాలంటే అందరు కలిసి లక్ష్యం దిశగా ఉద్యమం నడపాలని పిలుపు నిచ్చారు. నాయకులు గుండా వెంకన్న, వంగరి బ్రహ్మం, ఉయాకుబ్, జయరాములు, రవి, రమేష్, వెంకటయ్య, శేషగిరి, సోమకృష్ణ, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

### సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం అప్రస్వామికం

సూర్యాపేట టౌన్ మార్చి 31 మనం న్యూస్ః దేశంలోని సమస్యలపై ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టడం బిజేపికే చెల్లిందని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యుడు వి హనుమంతరావులు అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో డీసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఏసిసి అగ్రనేత రాహుల్ గాంధీ బిజేపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలకు తెలియజేయాలనే సంకల్పంతో హాత్ సే హాత్ భారత్ జోడో యాత్రను ప్రారంభించారని, ఈ యాత్ర ద్వారా రాహుల్‌కు ప్రజల ఆధరణ లభించడం రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందనే భయంతో అక్రమ కేసులను పెట్టి, పార్లమెంట్ నుండి అనర్హత వేటును మోడీ ప్రభుత్వం వేసిందన్నారు. పార్లమెంట్‌లో మోడీ ఆప్త మిత్రులైన ఆధాని చేసిన అవినీతి ఎక్కడ బయట పెడతాడోననే అక్కసుతోనే ఇలా చేశాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చకిలం రాజేశ్వరావు, తిరుమల ప్రగఢ అనురాధ, కోతి గోపాల్‌రెడ్డి, వీరన్న నాయక్, అంజద్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్ పద్మ, తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ గ్రామ పంచాయతీల అవార్డుల ప్రదానోత్సవం

భువనగిరి, మార్చి 31 (మనం న్యూస్): రాష్ట్ర స్థాయి ఉత్తమ గ్రామ పంచయతీలకు అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం హైదరాబాదులోని రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించడం జరింది. ఈ కార్యక్రమంలో పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ (మెప్మా), ఆలేరు మునిసిపాలిటి లోని మహిళ సంఘాలు కలసి వాగ్మి బ్రాండ్ పేరును రిజిస్ట్రేషన్ చేపించి సుమధుర, కటాక్ష పేరుతో అగర్బత్తిలు, ఆకృతి పేరుతో కొబ్బరి చిప్పల బొమ్మలు, దేదీప్య పేరుతో కాటన్ వత్తుల తయారు చేస్తున్నారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో వారు స్టాల్ ఏర్పాటు చేశారు.



## దేశాయిపల్లిలో కంటివెలుగు కార్యక్రమం

వీణవంక, మార్చి 31, (మనం న్యూస్): మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గాలేటి జ్యోతి సురేందర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి హాజరయ్యారు. కంటివైద్యులు డా॥ వంశీకృష్ణ దాదాపు రెండువందల మందికి కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కంటి అద్దాలు అందజేశారు. ఈ కంటి వెలుగు కార్యక్రమం పది రోజుల పాటు కొనసాగుతుందని గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హెల్త్ అసిస్టెంట్ పాముల వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అజయ్, ఉపసర్పంచ్ నల్ల తిరుపతిరెడ్డి, వార్డు సభ్యులు ,ఏఎన్ఎం వెంకటరాజం, విజయ, అంగన్‌వాడీ టీచర్ రమాదేవి, ఫార్మాసిస్ట్ దివ్య, స్వప్న, ఆశాకార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉన్నతమైన ఆలోచన విదానమే విద్యార్థి ఉన్నతికి మూలం

● చొప్పదండి తహసీల్దారు అంబటి రజిత



కరీంనగర్, మార్చి 31, (మనం న్యూస్): ఉన్నతమైన ఆలోచన విదానమే విద్యార్థి ఉన్నతికి మూలమని చొప్పదండి తహశీల్దారు అంబటి రజిత అన్నారు. విద్యార్థుల యొక్క వార్షిక పరీక్షల సందర్భంగా జాన్సన్ గ్లోబల్ హై స్కూల్ ఆద్వర్యంలోమహా శక్తి ఆలయంలో ఏర్పాటు చేసిన ఆశీర్వాద కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థి అనేవాడు విద్యను అభ్యసిస్తునపుడు ఎంత ఉన్నతంగా ఆలోచిస్తే వారి రాబోయె భవిషత్తు కూడా అంత ఉన్నతంగా ఉంటుందని తహ శీల్దారు రజిత అన్నారు. రాబోయే వార్షిక పరీక్షలు ఒక పండుగలాగా స్వీక రించి ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో రాసి మంచి మార్కులు సాదించాలని కోరారు. అనంతరం పిల్లలను ఆశీర్వదించారు. పూజ అనంతరం హాల్ టిక్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాన్సన్ గ్లోబల్ హై స్కూల్ డైరెక్టర్ వుట్కూరి మహిపాల్ రెడ్డి, వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంపులో పడి యువకుడి మృతి




శంకరపట్నం, మార్చి 31, (మనం న్యూస్): శంకరపట్నం మండలం వంకాయ గూడెం గ్రామంలో ప్రమాదవశాత్తు వికలాంగుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం వెలుగు లోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే ఇజ్జిగిరి సతీష్ (35) అర్ధరాత్రి వేళ మలవిసర్జనకు వెళ్లగా ప్రమాదవశాత్తు కాలుజారి సంపులో తలక్రిందులుగా పడడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఉదయం సతీష్ కోసం గాలించగా ఇంటి ముందు ఉన్న సంపులో తేలుతూ కనిపించడంతో పోలీసులకు సమాచారమందించడంతోసంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పరీక్ష సామాగ్రి పంపిణీ చేసిన కౌన్సెలర్



జమ్మికుంట, మార్చి 31, (మనం న్యూస్): జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి హైస్కూల్లో శుక్రవారం రోజున స్థానిక వార్డు కౌన్సిలర్ బొద్దుల అరుణ రవీందర్ సోమవారం నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేయగా, మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్ విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాద్యాయులు గంకిడి సమ్మిరెడ్డి, ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయులు చంద్రశేఖర్ రెడ్డి ,హైస్కూల్ ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్



జమ్మికుంట, మార్చి 31, (మనం న్యూస్): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాధి జమ్మికుంటకు చెందిన సట్ల సునీల్ గౌడ్ తల్లి సట్ల సుశీల ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా మృతురాలి కుటుంబ సభ్యులను శుక్రవారం రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతురాలి ఫోటోకు పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న-కోటి పబ్బు రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసామ్య విలువలను బీజేపీ మంట కలుపుతోంది

- కక్షపూరితంగానే రాహుల్‌పై అనర్హత వేటు
- 5వ తేదీనుండి రాహుల్‌గాంధీ సత్యమేవ జయతే యాత్ర
- మోదీపై దేశవ్యాప్త పోరాటం చేస్తాం
- టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు గోపిశెట్టి నిరంజన్




పెద్దపల్లి, మార్చి 31, (మనం ప్రతినిధి): దేశంలో ప్రజాసామ్య విలువలను బీజేపీ ప్రభుత్వం మంట కలుపుతుందని, కక్షపూరితం గానే కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీపై బీజేపీ కుట్రలో భాగంగానే అనర్హత వేటు వేసిందని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు గోపిశెట్టి నిరంజన్ ఆరోపించారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటి ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా పలు జిల్లా కేంద్రాలలో నిర్వహిస్తున్న మీడియా సమావేశాలలో భాగంగా భూషణవేన రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నేత, పార్లమెంట్ సభ్యులు రాహుల్‌గాంధీ దేశంలో ఆర్థిక నేరాలు చేస్తున్న వారిలో లలిత్ మోదీ, నీరోమోదీ, నరేంద్రమోదీలను ఉద్దేశించి తన ప్రసంగంలో విమర్శించారు. దేశంలో ఉన్న ఇతర మోదీలను విమర్శించలేదని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న విమర్శలను తట్టుకోలేకనే మోదీ ప్రభుత్వం ఆయనపైరాజకీయ కుట్ర చేస్తుందని మండిపడ్డారు. రాహుల్‌పై అనర్హత వేటు వేసినంత మాత్రాన ప్రధాని మోదీ ఆయన గొంతును నొక్కలేరని అన్నారు. పార్మమెంట్‌లోపల ఉన్నా, బయట ఉన్నా గాంధీ కుటుంబం విలువ ఏమాత్రం తగ్గిపోద న్నారు. గాంధీ కుటుంబంపై ప్రధాని మోదీ ఎంత కక్షపెంచుకున్నారో చెప్పడానికి రాహుల్‌గాంధీపైన అనర్హత వేటు వేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. పార్లమెంట్‌లో గాంధీపేరు వినిపించకూడదని మోదీ, బీజేపీ కక్షగట్టాయని ఆరోపించారు. ఆదానీ అంశంపై పార్లమెంటులో చర్చ జరగకుండా దృష్టి మళ్లించేందుకే రాహుల్‌పై అనర్హత వేటు వేశారని అన్నారు. రాహుల్‌కుటుంబ సంపదంతా దేశానికి అంకితం చేశారని, ఈచరిత్ర ఎవరికి లేదని తెలిపారు. దేశంలో జోడోయాత్రలో భాగంగా రాహుల్‌గాంధీకి వచ్చి అనుహ్య స్పందనను చూసి బీజేపీకి కంటిమీద కులుకు లేకుండా చేసిందన్నారు. రాహుల్ అనర్మత వేటు అంశంపై పోరాడేందుకు ప్రణాళికలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశంలో ప్రజాసామ్యాన్ని రక్షించడానికి కాంగ్రెస్‌పార్టీ ఎన్నిత్యాగాలకైనా సిద్దంగా ఉంటుందన్నారు. ఈనెల 5నుండి ప్రజాస్వా పరిరక్షణకై రాహుల్‌గాంధీ కోలార్ నుండి సత్యమేవ జయతే యాత్రను ప్రారంభించి దేశ వ్యాప్తంగా యాత్రను కొనసాగిస్తూ బీజేపీ కుట్రలను ఎండగట్టనున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ భూషణవేన రమేష్‌గౌడ్, పట్టణాధ్యక్షులు భూషణవేన సురేష్‌గౌడ్, పీసీసీ సెక్రటరీ పెర్కశ్యాం, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు కల్వల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బండారి సునిల్‌గౌడ్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పూదరి చంద్రశేఖర్ పటేల్, ఎస్కే అక్బర్‌అలీ, యండీ సర్వర్, పట్టణ ఉపాధ్యక్షుడు వేముల రాజు,సంతోష్,విజయ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిభిరం ప్రారంభం



ఇల్లంతకుంట, మార్చి 31, (మనం న్యూస్ ): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కంటి వెలుగు వైద్య శిబిరాన్ని వంతడుపుల గ్రామంలో ఇల్లంతకుంట ఎమ్మార్వో రవికాంత్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఇల్లంతకుంట వైస్ ఎంపీపీ సుదగోని శ్రీనాథ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసు కుందని అన్నారు. అందత్వ నిర్మూలనే లక్ష్యం గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. కంటి వెలుగు శిబిరంలో భాగంగా ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు చేయడమే కాకుండా ఉచితంగా మందులు, అద్దాలను ప్రభుత్వమే అందిస్తుందని అన్నారు. అవసర మెన వారికి కంటి ఆపరేషన్లు ప్రభు త్వమే ఉచితంగా చేపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు ఉపయోగించు కోవాలని కోరారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఉచితంగా కంటి పరీక్షలు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ రవికాంత్ , వైద్యాధికారి కట్ట రమేష్, ఉప సర్పంచ్ బోయిని పద్మ - పర్శరాం, వార్డు సభ్యులు అన్నాడి నవీన్ రెడ్డి, దురుముట్ల శ్రీనివాస్ , వి. ఆర్.ఓ సింగారెడ్డి పంచాయితీ కార్యదర్శి సరస్వతి , ఏ ఎన్ ఎం జ్యోతి , స్టాఫ్ నర్స్ సంధ్య, ఆశాలు పద్మ, విజయ, సౌమ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇందుర్తిలో పోషణ అభియాన్


- పౌష్టిక ఆహారంతీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి
- ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి అన్నారు

చిగురుమామిడి, మార్చి 31, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులకు మరియు కిశోర బాలికలకు పౌష్టిక ఆహారం పట్ల చిరు ధాన్యాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.ఈ సంధర్భంగా ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు గాని గర్భవతులు గాని పౌష్టిక ఆహారం సమయానికి తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టిక ఆహారాలను గర్భవతులు ఉపయోగించుకోవాలని తెలిపారు.11 నుండి 18 సంవత్సరాల కిశోర బాలికలకు ఐరన్ ఎక్కువగా ఉన్న ఆకుకూరలు పండ్లు, బెల్లం, నువ్వులు, డ్రై ఫ్రూట్స్, పాలు ,కోడిగుడ్లు తీసుకుంటే రక్తహీనతకు గురికాకుండా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అనంతరం గర్భవతులకు శ్రీమంతం, ఏడు నెలల పిల్లలకు అన్నప్రాసనలు అక్షరాభ్యాసాలు చేపించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జయశ్రీ, అరవింద, సర్పంచ్ అందే స్వరూప, ఎంపిటిసి అందే స్వప్న, ఎంపీటీసీ 2 కోమటిరెడ్డి చంద్రకళ, వార్డ్ సభ్యులు చింతపూల శ్యామల, చింతపూల మౌనిక, అప్పాల యశోద, బుర్ర విజయ అంగన్వాడి టీచర్స్ లక్ష్మి ,విజయ, సరస్వతి, మావురవ్వ, తల్లులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## పదో తరగతి విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్‌లు అందజేత

ఇల్లంతకుంట, మార్చి 31, (మనం న్యూస్): మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 44 మంది పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు హరీష్ పెన్నులు,ప్యాడ్ లు అందజేశారు. యువసేన సభ్యులు మామిడి హరీష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పాఠశాల లోనే విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులుగా తమ వంతు పాఠశాలకు సేవ చేయడానికి తమకు అవకాశం కల్పించిన ప్రధానోపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళలా ముందువుంటా మని అన్నారు. పదవ తరగతి పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ పరీక్షలో 10 జిపిఎ సాధించిన విద్యార్థులందరికి ప్రతి ఒక్కరికి 3016/- రూపాయలు ప్రోత్సహం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు మహేష్ చంద్ర, యువసేన సభ్యులు, ఏలుక వర్ధన్, గొట్టె అఖిల్ పూర్వ విద్యార్థులు బద్దం ఎల్లారెడ్డి,నాగసముద్రాల సంతోష్, పున్ని సంపత్, పున్ని రాజు, దామెర కృష్ణ, పొన్నం కృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వివాదాస్పద స్థలాన్ని పరిశీలించిన అధికారులు



హుజురాబాద్, మార్చి 31 (మనం న్యూస్): హుజురాబాద్ పట్టణ శివారులోని మోడల్ చెరువు నుండి గుండ్ల చెరువుకు నీటిని తరలించే గొలుసు కాలువ ప్రాంతంలో పలువురు గోడ నిర్మించ డంతో పంట పొలాల్లోని నీరు చేరి పంటలకు నష్టం వాటి ల్లుతుందని పేర్కొంటూ సోషల్ మీడియా ద్వారా వైరల్‌గా మారింది. దీనికి స్పందించిన హుజురాబాద్ తహసిల్దార్ సిహెచ్. కోమల్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి వివాదాస్పదంగా మారిన గోడ ప్రాంతాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కోమల్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గోడ నిర్మాణాన్ని పరిశీలించినట్లు, రెవిన్యూ, ఇరిగేషన్ శాఖల రికార్డులను పరిశీలించిన తర్వాత చర్యలు తీసుకుంటామన్నారు. రికార్డులు పరిశీలించిన తర్వాత గోడ నిర్మాణం తప్పని తేలితే ఉన్నతాధికారులకు వివరించి చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. మోడల్ చెరువు ఆయకట్టు తదితర వివరాలను పరిశీలించిన తర్వాత ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు.

## వాణిజ్య బ్యాంకుల కన్నా తక్కువ వడ్డీకే రుణాలు

● పోరండ్ల సొసైటీ అధ్యక్షుడు సింగిరెడ్డి స్వామి రెడ్డి



తిమ్మాపూర్, మార్చి 31 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంపోరండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 65వ అర్ధ వార్షిక సాధారణ సర్వసభ్య సమావేశంను శుక్రవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలో సింగిరెడ్డి స్వామి రెడ్డి ( చైర్మన్ ) అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సింగిరెడ్డి స్వామి రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘాల ద్వారా రైతులకు వాణిజ్య బ్యాంకుల కన్నా తక్కువ వడ్డీకే సహకార సంఘం ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నామని చెప్పారు. స్వల్ప, దీర్ఘ కాలిక రుణాలపై రైతులకు అవగాహన ఉండాల న్నారు. జిల్లాలో సహకార సంఘం ముందు వరసలో ఉండేందుకు సంఘం సభ్యులందరూ కృషి చేయాలని చైర్మన్ సూచించారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు ఎల్లాల రమణారెడ్డి, సీఈవో కొల్లెం చుక్క రెడ్డి, మాజీ సర్పంచ్ దుండ్ర రాజయ్య, డైరెక్టర్లు రెడ్డి అంజి రెడ్డి, గంకిడి సత్యనారాయణ రెడ్డి, అట్ల పోచమల్లు యాదవ్, గోపు మల్లారెడ్డి, అంజయ్య గౌడ్, తదిత రులు ఉన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కరించండి

● ఒకటో డివిజన్ కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్

కరీంనగర్, మార్చి 31, (మనం న్యూస్): నగరపాలక సంస్థ పరిధిలోని ఒకటో డివిజన్ తీగలగుట్టపల్లిలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించడానికి , నీటి సరఫరాపైప్ లైన్ పనులను సత్వరం పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ కోరారు. శుక్రవారం కరీంనగర్ నగరపాలక సంస్థ సాధారణ సర్వసభ్య సమావేశం కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగింది. ఇట్టి సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తీగల గుట్టపల్లి ప్రాంతంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం చేపట్టినపైప్ లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలని, పనులను ఆలస్యం చేస్తున్న సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని , డివిజన్ ప్రజలకు తాగునీటి కష్టాలు తలెత్తకుండా, పైప్ లైన్ పూర్తి చేసి ప్రజలకు తాగునీరు అందించాలని కోరారు. అలాగే కుక్కలు పందుల బెడద డివిజన్లో తీవ్రంగా మారిందని, వాటి నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. డివిజన్ లోని అనేక ప్రాంతాల్లో గత రెండు నెలలుగా విద్యుత్ దీపాల నిర్వాహ సక్రమంగా లేకుండా పోయిందని, అనేక ప్రాంతాల్లో విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని, వెంటనే నూతన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. అలాగే డివిజన్లో నెలకొన్న సమస్యలపై మేయర్, కమిషనర్ దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కరీంనగర్
పెద్దపల్లి

## ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు

● అందుకున్న తిమ్మాపూర్ సర్పంచ్



తిమ్మాపూర్, మార్చి 31 (మనం న్యూస్): రాష్ట్ర స్థాయి ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి సంస్థలకు ఉత్తమ అవార్డులను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని రాజేంద్ర నగర్ వ్యవసాయ విశ్వవిద్యా లయం ఆడిటోరియంలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన మున్సిపల్, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్, పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావుల చేతుల మీదుగా క్లీన్ అండ్ గ్రీన్, ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డును కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ దుండ్ర నీలమ్మ-రాజయ్య అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తిమ్మాపూర్ గ్రామపంచాయతీకి ఉత్తమ అవార్డు రావడం గర్వకా రణమని, ఇదే స్ఫూర్తితో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు.

## అంబరాన్నంటిన పారమిత లిటిల్ జీనియస్ పాఠశాల వార్షికోత్సవ సంబరాలు



కరీంనగర్ కలెక్టరేట్, మార్చి 31, (మనం న్యూస్): నగరంలోని మంకమ్మతోట పారమిత లిటిల్ జీనియస్ ప్రీ ప్రైమరీ పాఠశాలలో ముదిత పేరిట వార్షికోత్సవ సంబరాలు శుక్రవారం అట్టహాసంగా నిర్వహించారు. నేటి నుంచి రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఉత్సవాలను పారమిత విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ప్రీప్రైమరీ పాఠశాల అత్యంత కీలకమైందన్నారు. ఈ సమయంలో చిన్నారులు ఆడుతూ పాడుతూ విద్యనభ్యసిస్తారని, పిల్లల మనస్తత్వానికి అనుగుణంగా విద్యాబోధన సాగిస్తూ వివిధ కార్యక్రమాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగాను ముదిత అనే పేరుతో వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, వివిధ సాంస్క ృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు కవితప్రసాద్, ఆనంద్ కమలాకర్, ప్రశాంత్, బాలాజీ, ఏస్ఓడి తిరుపతిరావు, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం



ఇల్లంతకుంట, మార్చి 31, (మనం న్యూస్): ప్రధాని నరేంద్ర మోడీ పట్ల అనుచిత వ్యాఖ్యలకు పాల్పడ్డారని నిరసిస్తూ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నాగసముద్రాల సంతోష్ ఆధ్వర్యంలో మంత్రి కెటిఆర్ దిష్టిబొమ్మను శుక్రవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ దేశ ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలకు పాల్పడ్డ కెటిఆర్ తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు పున్ని సంపత్, దళిత మోర్చా మండల ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్, శక్తి కేంద్రాల ఇంచార్జిలు బద్దం ఎల్లారెడ్డి, పొన్నం కృష్ణ, బూత్ అధ్యక్షులు పున్ని రాజు, చుక్క రమేష్, దళిత మోర్చా నాయకులు ఎలుక వర్ధన్, గొర్రె అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ బోర్డు కోర్సు పరీక్షకు 695మంది విద్యార్థులు హాజరు

● ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

పెద్దపల్లి, మార్చి 31, (మనం ప్రతినిధి): జిల్లాలో ఇంటర్ బ్రిడ్జీ కోర్సు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని, శుక్రవారం ఇంటర్ జనరల్ బ్రిడ్జీ కోర్సు మాథ్స్ పేపర్-1, వొకేషనల్ బ్రిడ్జీ కోర్సు ఫిజికల్ సైన్స్ పేపర్-1 పరీక్ష జరుగగా (695)మంది పరీక్షకు హాజరుకాగా (76)మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ప్రకటనలో తెలిపారు.

జిల్లాలో 10పరీక్షా కేంద్రాలలో బ్రిడ్జీ కోర్సు సంబంధించి జనరల్, వొకేషనల్ కలిపి (771)మంది పరీక్ష రాయాల్సి ఉండగా, జనరల్ అభ్యర్థులు ఒకరు పరీక్ష రాయాల్సి ఉండగా, గైర్హాజరు అయ్యారని, అలాగే వొకేషనల్ (770) మందికి గాను (695)మంది హాజరు కాగా (75)మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. జిల్లాలో శుక్రవారం 90.14శాతం హాజరయ్యారని, మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, ప్రశాంతంగా పరీక్ష జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఆప్రకటనలో తెలిపారు.

## జాతీయ స్థాయి పోటీల్లో అల్ఫోర్స్ విద్యార్థిని లాస్యశ్రీ ఉత్తమ ప్రతిభ

కొత్తపల్లి, మార్చి 31 (మన ం న్యూస్): ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ డాక్టర్ కెవి.రావు సైంటిఫిక్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో అల్ఫోర్స్ పాఠశాల విద్యార్థిని జి.లాస్యశ్రీ అత్యుత్తమ ప్రదర్శన చూపి, రన్నరప్‌గా నిలిచింది. 10వ తరగతి విద్యార్థులకు రూపొందించిన 'ఫ్రాక్టల్స్' జాతీయ స్థాయిలో మన్ననలను పొందడమే కాకుండా జాతీయ స్థాయి మొదటి రనరప్‌తో పాటు నగదు బహుమతిని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా కొత్తపలి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఏర్పాటు చేసిన విద్యార్థిని అభినందన సభకు ముఖ్య అతిథిగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి హాజరై లాస్యశ్రీని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఉత్తేజభరితంగా కొనసాగిన పోటీల్లో తమ పాఠశాల విద్యార్థిని ప్రదర్శించిన నమూన తెలంగాణ రాష్ట్ర కీర్తిపతాకాన్ని రెపరెపలాడించిందన్నారు.విద్యార్థులకు గణిత శాస్త్రం కీలకమైందని, పలు పోటీ పరీక్షల్లో విజయం సాధించేదుకు ఇది ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. గణిత శాస్త్రాన్ని ఆకళింపు చేసుకుంటే ఘనవిజయాలను సొంతం చేసుకోవచ్చన్నారు. తమ విద్యాసంస్థల్లోని విద్యార్థుల అభిలాషకు అనుగుణంగా వివిధ సబ్జెక్టుల్లో నిష్ణాతులైన బోధకులచే శిక్షణనిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే ప్రతి రంగంలో తమ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు విజయకేతనం ఎగురవేస్తున్నారని సంతోషం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్
### నారాయణపేట-వనపర్తి

## డాక్టర్ వి చంద్రశేఖర్‌ను ఘనంగా సన్మానించిన బత్తిని సుదర్శన్ గౌడ్




వరంగల్ ఎంజీఎం, మార్చి 31, మనం న్యూస్ : వైద్య ఆరోగ్య సంఘాల ఐక్య వేదిక సెంట్రల్ కోర్ కమిటీ నాయకులు బత్తిని సుదర్శన్ గౌడ్ ఆద్వర్యంలో డాక్టర్ వి చంద్రశేఖర్ ఎంజీఎం ఆసుపత్రిలో సూపరింటెండెంట్ గా భాద్యతలు చేపట్టి మార్చి 31 నాటికి సంవత్సరం పూర్తయిన సందర్భముగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భముగా బత్తిని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే హైదరాబాద్ తర్వాత అతి పెద్ద హాస్పిటల్ ఎంజీఎం అని ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటుగా ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర లోని కొన్ని జిల్లాల ప్రజలు కూడా వైద్యం కొరకు ఎంజీఎం ఆసుపత్రికి వస్తున్నారని వారందరికీ కూడా అన్ని రకాల వైద్య సేవలు అందిస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల మన్ననలు పొందుచున్న మన సూపరింటెండెంట్ నిస్వార్థ హృదయులుగా, నిరాడంబరత తో అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందించుటకు నిరంతరం కృషి చేస్తున్నాడని, డాక్టర్ వి చంద్రశేఖర్ బాధ్యతలు చేపట్టి ఒక సంవత్సరంలో రోగులకు వయో వద్దులకు సపరేట్ ఓపి, ట్రాన్స్‌జెండర్స్ కు సపరేట్ ఓపి 211 మందికి, జేరియాట్రిక్స్ 51,051 మందికి, హెపటైటిస్ ఓపి 3508, రుమాటాలజి ఓపి 2169, పేద ప్రజలకు ఆంజియోగ్రామ్ 1149 మందికి, సర్జరీ ఆంకాలజీ 1966, మోకాలు చిప్ప మార్పిడి 285 మందికి, పిటిసిఎస్ 462 మందికి, సిఏజి 1264 మందికి, పిఓబిఏ 5 గురికి స్పెషల్ వైద్య సేవలు అందించారని ఈ సంవత్సరంలో స్పెషల్ గా ఇంటరెస్ట్ తీసుకుని వైద్య సేవలు చేయించినందుకు ప్రత్యేక అభినందనలు తెలియచేయుచున్నామని రాబోవు రోజుల్లో కూడా ఇలాగె మెరుగైన వైద్య సేవలు అందించాలని బత్తిని సుదర్శన్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ వి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎంజీఎం లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన వద్దకు వచ్చి చెప్పుకున్నట్లైతే తప్పకుండా పరిష్కరిస్తా అని హామీ ఇచ్చినారు. ఈ కార్య క్రమంలో ఐక్య వేదిక కేంద్ర కమిటీ నాయకులు మంచిక ప్రమోద్ కుమార్ గౌడ్, రామా రాజేష్ ఖన్నా, ఎంజీఎం ఆసుపత్రి నుండి ఫార్మసీ సూపర్వైజర్ యెంకి పద్మావతి, ఉమ, సునీత, రమాదేవి, జమున, సుచరిత, రజని, ఐక్య వేదిక జిల్లా నాయకులు ఎల్ సతీష్, అంజి, ఆకుల కుమార్, మురళి మోహన్, శ్యామ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో నాయకులకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే


- గత ప్రభుత్వాల పాపమే చెన్నారావుపేట అభివృద్ధిని నోచుకోక పోవడానికి కారణం...
- మళ్లీ అధికారంలోకి వచ్చేది మన ప్రభుత్వమే.. పెద్ది





చెన్నారావుపేట, మార్చి 31, మనం న్యూస్ : చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని రైతు సమితి అధ్యక్షుడు బుర్రి తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కెసిఆర్ పాలనలోనే గిరిజన తండాలు ప్రగతి పథంలో నడుస్తున్నాయి. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాతనే నియోజకవర్గంలో రెండు పంటలకు సమద్ధిగా సాగునీరు అందుతుందని మండలంలోని అన్ని తండాలకు, గ్రామాలకు సిసి రోడ్లు, బిటి రోడ్లు నిర్మాణం, ప్రతిపక్ష పార్టీల తప్పుడు ఆరోపణలను కార్యకర్తలు తిప్పి కొట్టాలి కాంట్రాక్టర్ పేరుమీద టెండర్లు వేసి అభివద్ధిని అడ్డుకున్న నాయకులకు బుద్ధి చెప్పాలి అన్నారు. చెన్నారావుపేట మండల అభివద్ధిని అడ్డుకున్నది ఆనాటి పాలకులే ప్రతీచోట అడ్డంకులు సష్టించి అసత్య ప్రచారాలు చేస్తున్నరుఅన్నారు. పార్టీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు గర్వపడేలా మండల అభివద్ధిని చేస్తున్నానుపంట నష్టపరిహారం పార్టీలకతీతంగా ప్రతి రైతుకు ప్రతి ఎకరానికి అందిస్తామని చెప్పుకొచ్చారు. కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ అభివద్ధి కోసం నాయకులు కషి చేయాలన్నారు. ఎంపిపి బాదావత్ విజేందర్, జిల్లా కోఆప్షన్ నెంబర్ ఎండి రఫీ, యువ నాయకుడు కంది కష్ణ చైతన్య రెడ్డి, చెన్నారావుపేట సొసైటీ చైర్మెన్ ముద్దసాని సత్యనారాయణ, బాల్ని వెంకన్న, మాజీ ఎంపీపీ జక్కా అశోక్, జిల్లా సర్పంచుల పోరం అధ్యక్షుడు కుండే మల్లయ్య, రవి, మండల పార్టీ అధ్యక్షులతో పాటు, మండల నాయకులు, క్లస్టర్ బాధ్యులు, అమీనాబాద్, పత్తి నాయక్ తండా, లింగగిరి, తోపనగడ్డ తండా, బాపు నగర్, కందిగడ్డ తండా, శంకరం తండా, ఖాదర్ పేట, సూర్యాపేట తండా, గొల్లభామ తండా, గొల్లపల్లి గ్రామాల సర్పంచులు, ఎంపీటీసి లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విజయభాను కళా సమితి ఆధ్వర్యంలో స్వర్ణోత్సవాలు



సూర్యాపేట టౌన్, మార్చి 31, మనం న్యూస్: పట్టణంలోని పబ్లిక్ క్లబ్‌లో విజయభాను కళా సమితి స్వర్ణోత్సవాలను నిర్వహిస్తున్నట్లు కళాసమితి అధ్యక్షుడు గిలకత్తుల పుల్లయ్య గౌడ్, శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నేటి నుండి ప్రారంభ మై ఏప్రిల్ 2 న ముగించనున్నట్లు పేర్కొన్నారు. స్వర్ణోత్సవాలకు ముఖ్య అతితిగా రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. సాయంత్రం 6 గంటనుండి ఈ ఉచిత నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలంతా ఈ ఉచిత కళాప్రదర్శనను తిలకించాలని కొరారు.

## 9 ఏండ్ల కేసీఆర్ పాలనలో దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణ

- ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించాలి..
- పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయాలి..
- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



గీసుగొండ, మార్చి 31, మనం న్యూస్ : తెలంగాణలో జరిగిన అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా అమలు కావాలంటే సీఎం కేసీఆర్ ఒక్కరితోనే సాధ్యమని ఆయనే దేశానికి శ్రీరామ రక్ష అని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. నియోజక వర్గంలోని గీసుగొండ మండలం బొడ్డుచింతలపల్లి, గీసుగొండ, రాంపూర్, మనుగొండ, చంద్రయ్యపల్లి, కోనాయిమాకుల, అనంతారం గ్రామాల కార్యకర్తలతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో జరిగిన అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా అమలు కావాలంటే సీఎం కేసీఆర్ ఒక్కరితోనే సాధ్యమని ఆయనే దేశానికి శ్రీరామ రక్ష అని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గడిచిన 9 ఏండ్ల కేసీఆర్ పాలనలో దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భంచిందని అన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో మండల ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల సర్పంచు లు, ఎంపిటిసిలు, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, యూత్ అనుబంధ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.



## పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి





వరంగల్, మార్చి 31, మనం ప్రతినిధి : ఐనవోలు మండలం కక్కిరాలపల్లి, ఒంటిమామిడిపల్లి గ్రామాలకు చెందిన కాతా నాగయ్య, పెండ్లి జెన్నయ్య, అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే దష్టికి రావడంతో వారికి ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా కాతా నాగయ్య, పెండ్లి జెన్నయ్య లకు 1 లక్ష 50 వేల రూపాయలు,1 లక్ష రూపాయల చెక్కులను హన్మకొండ ప్రశాంత్ నగర్ ఎమ్మెల్యే నివాసంలో బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్దన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్, ఎంపీటీసి లు దామెర అనూష అనిల్, కద్దూరి రాజు, తాటికాయల రమేష్, సర్పంచ్ కంజర్ల రమేష్, తెరాస నాయకులు రాఘవులు, గ్రామపార్టీ అధ్యక్షులు సంపత్, యాకయ్య పాల్గొన్నారు.

## పరిశోధనాల వల్ల విజ్ఞాన వంతమైన సమాజం ఏర్పడుతుంది

- నూతన పరిష్కారాలు పుట్టుకొస్తాయి, డిగ్రీ స్థాయిలో విద్యార్థులకు పరిశోధన పట్ల సరైన అవగాహన కల్పించాలి
- కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అధికారి డాక్టర్ కె.రాజ్‌కుమార్
- పరిశోధన పద్ధతులు ప్రాజెక్టు రిపోర్టుపై ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వర్క్‌షాప్



వనపర్తి ప్రతినిధి, మార్చి 31, (మనం న్యూస్): వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్యార్థుల ప్రయోజనార్థం, యూనివర్సిటీ సిలబస్ లో భాగంగా పరిశోధన మెథడాలజీ ప్రాజెక్టు రిపోర్టుపై వర్క్ షాప్ (కార్యశాల) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలమూరు విశ్వవిద్యా లయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అధికారి డాక్టర్.కె.రాజ్ కుమార్ వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్.యం.అనురాధ రెడ్డి హాజరయ్యారు. అనంతరం డాక్టర్.కె.రాజ్ కుమార్ మాట్లాడుతూ పరిశోధనాల వల్ల విజ్ఞాన వంతమైన సమాజం ఏర్పడుతుందని, నూతన పరిష్కారాలు పుట్టుకొస్తాయని, డిగ్రీ స్థాయిలో విద్యార్థులకు పరిశోధన పట్ల సరైన అవగాహన ఉండటం వల్ల, వారిలో విజ్ఞాన వికాసం జరుగుతుందని, నిత్యజీవనంలో ఉన్నత విద్యలో ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.డాక్టర్.యం.అనురాధ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పరిశోధనల వల్ల ప్రాక్టికల్ పరిజ్ఞానం అలబడుతుందని, అర్జించిన పరిజ్ఞానాన్ని సామాజిక సమస్యల పరిష్కారానికి వినియోగించినప్పుడు ఆ విద్యకు సార్థికత ఏర్పడుతుందని, పేర్కొంటూ పరిశోధన పద్ధతులు మరియు ప్రక్రియ గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.ఎన్.శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, రమేష్, రామ ఓబులేసు, సునీత, రఘునందన్, ఆంజనేయులు, స్వప్న, జమీల్ పాషా లు పాల్గొన్నారు.

## స్వచ్ఛ మషాల్ మార్చ్




సూర్యాపేట టౌన్, మార్చి 31, మనం న్యూస్: పట్టణంలోని మున్సిప లిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛ మషాల్ మార్చ్‌ని శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకోవాలని, తడి, పోడి, హనికరమైన చెత్తను వేరుచేసి మున్సిపల్‌సిబ్బందికి అందజే యాలని సూచించారు. ఈ ర్యాలి పట్టణ ంలోని సద్దల చెరువు నుండి కొనసాగింది. అనంతరం స్థానిక 22 వార్డులో నిర్వహించిన కంటివెలుగు కార్యక్రమానికి హజరైయ్యారు. ఈ కార్యక్ర మంలో వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, కమీషనర్ రామాంజులరెడ్డి, సిబ్బంది సారగండ్ల శ్రీనివాస్, జనార్థన్‌రెడ్డి, సురేష్, తదితరులు పాల్గోన్నారు.

**అనుమతిలేని ఇండ్ల నిర్మాణం చేపట్టడం నిబంధనలకు విరుద్ధం: కమిషనర్**

మున్సిపాలిటీ పరిధిలో అనుమతిలేకుండా అక్రమంగా ఇళ్ల నిర్మాణం చేపడితే కఠిన చర్యలు తప్పవని కమిషనర్ రామాంజుల రెడ్డి హెచ్చరి ంచారు. శుక్రవారం నిబంధనలకు విరుద్ధంగా అనుమతిలేకుండా ఇండ్ల నిర్మాణ చేపట్టిన 26 మందిపై కోర్టులో కేసు వేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ నేపథ్యంలో జ్యూడిషయల్ మేజిస్ట్రేట్ 2 క్లాస్ 3గురిపై జరిమాన విధించిందని పేర్కొన్నారు. దామిడి అశోక్‌రెడ్డికి రూ. 48683, ప్రగాడపు ఉషారాణి రూ. 20943, కొండ సౌభాగ్యవతి, కొండ రాజయ్యలకు రూ. 46703 లను జరిమాన విధించినట్లు తెలిపారు.

## వనపర్తి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా మోహన్ యాదవ్




వనపర్తి ప్రతినిధి, మార్చి 31, (మనం న్యూస్): వనపర్తి న్యాయవాదుల సంఘం అధ్యక్ష ఎన్నికలలో మోహన్ కుమార్ యాదవ్ 52 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.శుక్రవారం వనపర్తి బార్ అసోసియేషన్ లో జరిగిన ఓటింగ్ లో పలువురు న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.బార్ అసోసియేషన్ మిగితా పదవులు ఏకగ్రీవం కాగా అధ్యక్ష పదవి కోసం న్యాయవాదులు మున్నూరు రవీందర్ ,మోహన్ యాదవ్ లు పోటీ పడ్డారు.ఎన్నికల అధికారులుగా డి. అశోక్ రావ్,వెంకట రమణలు వ్యవహరించారు. వనపర్తి బార్ అసోసియేషన్ లో మొత్తం 198 మంది న్యాయవాదులు ఉండగా 132 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.మున్నూర్ రవీందర్‌కు 40 ఓట్లు రాగా మోహన్ యాదవ్‌కు, 92 ఓట్లు వచ్చాయి. దీంతో 52 ఓట్ల తేడాతో మోహన్ యాదవ్ వనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా విజయం సాధించారు.

## నాగర్‌కర్నూల్
### గద్వాల-కల్వకుర్తి

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- ఐసీడిఎస్ సూపర్‌వైజర్ సునితాదేవి



నర్మెట్ట, మార్చి 31, మనం న్యూస్ : పౌష్టికాహారంతో పాటు దినచర్యలో యోగాను పాటిస్తే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడిఎస్ సూపర్‌వైజర్ సునితాదేవి అన్నారు. మండలంలోని బొమ్మకూర్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గర్భిణీ లు, బాలింతలు, తల్లులకు పౌష్టికాహారంతో లాభాలు, మోగా ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో ఆసనాలు వేసి యోగాపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, స్వప్నాదేవి, నర్సింహరెడ్డి, రాజ్‌కిరణ్, అంగన్వాడీ టీచర్స్ బి నాగమ్మ, ఆర్ ఉమారాణి పాల్గొన్నారు.

## ఓపెన్ టాప్ కారుపై సిపికి వీడ్కోలు

- మర్యాద పూర్వకంగా తాడుతో కారును లాగిన పోలీసులు












నిజామాబాద్ క్రైమ్, మార్చి 31, (మనం న్యూస్): నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కె.ఆర్. నాగరాజు పదవి విరమణ సందర్భంగా ఓపెన్ టాప్ కారుపై పోలీసులు వీడ్కోలు పలికారు. పోలీస్ కార్యలయంలో శుక్రవారం పోలీస్ కమీష నర్ కుటుంబసభ్యులతో సహా వాహనంలో ఎక్కించి త్రాడుతో లాగి వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, ఆర్మూడ్ రిజర్వు విభాగం, పోలీస్ కార్యాలయం సిబ్బంది అలైడ్ బ్రాంచ్ సిబ్బంది అందరూ కలిసి త్రాడుతో లాగి వీడ్కోళ్లు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా అదనపు డి.సి.పిలు, ఎ.సి.పిలు, సి.ఐలు, ఎస్.ఐలు సిబ్బంది పాల్గొన్నారు.





# ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు**
**పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**




ఖమ్మం, మార్చి 31 (మనం బ్యూరో): బీజేపీ నేతృత్వంలో ఖూని చేయబడుతున్న ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ సూచించారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశానుసారం టీపీసీసీ పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అఖిల భారత కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ పై బీజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.గుజరాత్ సూరత్ కోర్టులో 2021లోనే రాహుల్ గాంధీ పై విచారణ ముగిసిందని ఉద్దేశపూర్వకంగా మళ్ళీ 2022 లో పిటిషనర్ పుర్నేష్ మోడీ రాహుల్ గాంధీ ని మళ్ళీ కోర్టు కి పిలిపించాలని అప్పుడున్న జడ్జీ ను కోరడంతో ఇన్ని సార్లు ఒక వ్యక్తిని విచారణ పేరిట పిలవడం వేదింపులు కిందకు వస్తుందని అది నేరమని సదరు జడ్జీ పిటిషనర్ కి చెప్పడం జరిగిందని అన్నారు. అయితే పూర్నేష్ మోడీ హైకోర్టు కి వెళ్లి స్టే తెచ్చుకొని కొన్నాళ్లపాటు ఆగి ఎప్పుడైతే రాహుల్ గాంధీ పార్లమెంట్లో మోడీ అక్రమాలపై, అదాని ఆస్తులపై ప్రశ్నించడం మొదలు పెట్టారో మళ్ళీ కేస్ ను ప్రారంబించి వెను వెంటనే విచారణ రెండు ఏండ్లు జైలు శిక్ష విధిస్తూ తీర్పు రావడం జరిగింది తెలిపారు.ఇదంతా చూస్తుంటే దేశంలో ప్రధాన ప్రతి పక్ష పార్టీ అయిన కాంగ్రెస్ ను దెబ్బతీయాలని ఆ తర్వాత చిన్న పార్టీలను వినాశనం చేసి దేశంలో రాజ్యాంగాన్ని అంతం చేసి మోడీ అదానీల రాజ్యాంగం తీసుకురావాలని మోడీ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు అని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, విద్వేషాలు తొలగిపోయి ప్రేమానురాగాలు పెరిగి దేశమంతా ఒకతాటిపై ఉండి దేశాబివృద్ధి జరగాలనే ఆకాంక్షతో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నిర్వహించడం జరిగిందని అన్నారు. హిడెన్బర్గ్ అనే సంస్థ ఆదాని యొక్క ఆస్తులు ఏవిధంగా డొల్ల కంపెనీలతో కృత్రిమంగా సృష్టించ బడ్డది దానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏవిధంగా సహకరించింది. ఇలాంటి అనేక అంశాల మీది నివేదిక తయారు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల సొమ్ము దోపిడీ గురించి రాహుల్ గాంధీ వేసిన ప్రశ్నకు సమాధానం చెప్పలేక భయందోలనకు గురై నియంత తరహాలో అణిచివేసే ప్రయత్నం మొదలు పెట్టారని అన్నారు. ఈ రోజు మోడీ నాశనం చేస్తున్న దేశ ప్రజాస్వామ్యాన్ని నిర్మించడానికి రాహుల్ గాంధీ కుటుంబం తమ రక్తాన్ని చిందించిందని ఈ కుటుంబం భారత దేశ ప్రజల గొంతులను పెంచింది మరియు తర తరాలుగా సత్యం కోసం పోరాడిందని తెలిపారు. ప్రధానమంత్రి, కేబినేట్ మంత్రులు, మొత్తం వ్యవస్థ కలిసి ఒక వ్యక్తిని కాపాడటానికి ఇంతగా ఎందుకు ప్రయత్నిస్తున్నరనేది ప్రజలు ఆలోచించాలని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి పార్టీలకతీతంగా ప్రజాస్వామ్యవాదులు జర్నలిస్టులు అందరూ ఒకే తాటిపై ఉండి దేశ ప్రజాస్వామ్యన్ని కాపాడుకోవాలని కోరారు.నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ...రాష్ట్రంలో కేసీఆర్ దేశంలో మోడీ రాచరిక పాలన చేస్తున్నారని అన్నారు. మోడీ రాజ్యాంగ సంస్థలను తన గుప్పిట్లో పెట్టుకొని వాటికున్న స్వయం ప్రతిపత్తిని దెబ్బ తీస్తున్నారని ఆరోపించారు.పదవి ప్రజలు అన్ని గమనిస్తున్నారని నియంతృత్వాన్ని గద్దె దింపడం ఖాయమని ఆయన అన్నారు. మీడియా సోదరులు వాస్తవాలని ప్రజలకు తెలియపరచి ప్రజాస్వామ్యాన్ని కాపాడటంలో తమ వంతు ప్రయత్నం చేయాలనీ అన్నారు. అనంతరం పాలేరు పిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ...మాయ మాటలు చెప్పి 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపి అదాని అంబానీ ల ఆస్తులు పెంచే పనిలో నిమగ్నమైందని అన్నారు. దానికి అడ్డు వస్తున్నాడనే కారణంతో మా అగ్ర నేత రాహుల్ గాంధీని కక్ష పూరితంగా పార్లమెంట్లో కి రాకుండా సభ్యత్వం రద్దు చేయించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సృష్టించిన జాతి సంపదను మోడీ తన స్నేహితులకు ధారాధత్తం చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి నియంతకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అనంతరం మండల పీ సీ సీ మెంబర్ల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బైరెడ్డి మనోహర్ రెడ్డి,శీలం ప్రతాప్ రెడ్డి,మాలోత్ రాందాస్ నాయక్, రాష్ట్ర జెడ్పీటీసీల సంఘ అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్,జిల్లా మైనారిటి అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది వీరారెడ్డి,నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు,మలీదు వెంకటేశ్వర్లు,పల్లెబోయిన భారతి చంద్రం,లకావత్ సైదులు నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజడ్ల సతీష్,అనుమోలు కృష్ణార్జునరావు, దగ్గుల రఘుపతి రెడ్డి, చావా వేణు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి,భూక్యా బాలాజీ నాయక్,గాలి దుర్గారావు,శీలం వెంకటనర్సిరెడ్డి,తలారి చంద్రప్రకాష్,స్వర్ణ నరేందర్,సూరంశెట్టి కిషోర్, బొడ్డు కృష్ణయ్య,ఖమ్మం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవి కుమార్,నగర కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకటయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఖమ్మం కొత్తగూడెం

## రొంపేడు గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి




ఇల్లందు, మార్చి 31 (మనం న్యూస్): ఇల్లందు మండలం రొంపేడు గ్రామపంచాయతీ లో శుక్రవారం ఏర్పాటుచేసిన ఉపాధి హామీ కూలీల ప్రత్యేక సమావేశంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కు సారంగపాణి. అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు స్వర్ణ పాక నాగేశ్వరరావు. పాల్గొని మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని. గత నెల రోజులుగా ఉపాధిహామీ పనులు చేస్తున్నప్పటికీ నేటి వరకు ఒకరోజుకు కూడా కూలి డబ్బులు చెల్లించలేదని విమర్శించారు.గత సంవత్సరం ఊరు చెరువులో పనిచేసిన వారిలో డబ్బులు సగం మందికి రాలేదని, అజ్మీర బావ్ సింగ్ కుంటలో గత సంవత్సరం పని చేసిన వారికి రెండు వారాల డబ్బులు చెల్లింపులు జరగలేదని, బాలకుంటలో పని చేసిన కూలీలకు వారం రోజుల డబ్బులు రాలేదని, గత మూడు సంవత్సరాల క్రితం చెక్ పోస్టు నుండి మిట్టపల్లి వరకు రోడ్డు ఇరువైపులా చేసిన పనులకు డబ్బులు నేటి వరకు చెల్లింపులు జరగకపోవడంతో కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పెండింగ్లో ఉన్న ఉపాధి వేతనాలను చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వారం రోజులకు ఓసారి కూలి డబ్బులు చెల్లించాలని, పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని,365 రోజులు పని కల్పించాలని, కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 750 రూపాయలు కూలి చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమస్యల పరిష్కారంకై ఐఎఫ్టియు, ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో మండల,జిల్లా స్థాయిలో నిర్వహించే పోరాట కార్యక్రమాల్లో కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు తొగర సామెల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర శంకర్, ఉప సర్పంచ్ పాదం మల్లేశ్వరి,వార్డు మెంబర్ పోశం వసంత నాయకులు మంద రమేష్, పులియాల అప్పయ్య, వాంకుడోత్ లాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించిన డా.కోట రాంబాబు

మధిర,మార్చి 31 (మనం న్యూస్): మధిర మండలం మర్లపాడు గ్రామంలో రే'అఖ మినిస్ట్రీస్ వారి ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యులు జిల్లా నాయకులు డా.కోట రాంబాబు హాజరై శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.కోట రాంబాబు మాట్లాడుతూ గ్రామాల్లో మహిళలకు ఉపయోగపడే విధంగా వారి ఆర్థిక చేయూత కు తోడ్పాటు అందించే విధంగా ఇలాంటి శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. మూడు నెలలు పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న పాస్టర్ టైటస్ ను వారి సతీమణి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మర్లపాడు గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి , సైదల్లీపురం గ్రామ సర్పంచ్ చిట్టిబాబు , కాంగ్రెస్ పార్టీ మధిర మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ , కటికల సీతారామి రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం డిగ్రీ కళాశాలకు బి ప్లస్ ప్లస్ గ్రేడ్

భద్రాచలం, మార్చి 31 (మనం న్యూస్): భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల బి ప్లస్ ప్లస్ (బి++) గ్రేడును సమిష్టి కృషితో సొంతం చేసుకుంది. గతంలో ఉన్న గ్రేడ్ కంటే రెండు గ్రేడ్లు ఎక్కువ సొంతం చేసుకుని ఏజెన్సీ ఏరియాలోని అతిపెద్ద కళాశాలగా బి++ గ్రేడ్ పొందడం ఎంతో సంతోషాన్ని కలిగించింది. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ప్రధానాచార్యులు డి భద్రయ్య , ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ వి కామేశ్వర రావు గారు, వైస్ ప్రిన్సిపాల్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సంబరాలలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ,విద్యార్థులు పాలుపంచుకున్నారూ. ఈ గ్రేడ్ సాధించుటలో కళాశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ మెటల్ ,జాయింట్ డైరెక్టర్లు బి రాజేంద్ర సింగ్ , జి యాదగిరి ,అకాడమిక్ గైడెన్స్ అధికారి డి తిరువెంగళ చారి ఎంతో ప్రోత్సహించారని కళాశాల ప్రధానాచార్యులు డి భద్రయ్య ధన్యవాదాలు తెలియజేశారు. ఈ గ్రేడ్ సాధించుటకు కళాశాల అభివృద్ధి కమిటీ, పూర్వ విద్యార్థుల సంఘం, కళాశాలలో పనిచేసిన పూర్వ ప్రిన్సిపాల్ లు , అధ్యాపకులు పుర ప్రముఖులు మరియు ఐటిసి సారపాక యాజమాన్యం వారి ఆర్థిక తోడ్పాటు ఎంతగానో కృషి చేసిందని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## హెచ్ 142 యూనియన్ ఆధ్వర్యంలో కమాండెంట్ జంగయ్యకు సన్మానం

పాల్వంచ టౌన్, మార్చి 31 (మనం న్యూస్): కేటీపీయస్ కాంప్లెక్స్ లో ఎస్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ గా విధులు నిర్వహిస్తు అడిషనల్ కమాండెంట్ గా పదోన్నతి పొందిన సి.జంగయ్య ని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్-142 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి రామారావు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కారించి,పుష్పగుచ్చం అందించి జాపికను బహుకరించారు. ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కె.వి రామారావు మాట్లాడుతూ.మున్ముందు ఇంకా ఉన్నతమైన పదవులను అందుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు డి.సత్యారాజ్ స్టీవెన్,వెంపటి వెంకటేశ్వర్లు,షేక్ సయ్యేద్, టి.గోపయ్య,పి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ టీచర్లకు యోగాపై అవగాహన

మధిర, మార్చి 31 (మనం న్యూస్): ఐసిడిఎస్ మధిర వారి ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డ్ వద్ద ఉన్న రైతు వేదికలో పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ టీచర్లకు యోగా తరగతులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ మొండితోక లతా జయకర్, సీనియర్ సిపిఎం నాయకులు వార్డు కౌన్సిలర్ కట్టా గాంధీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోని భాగంగా అంగన్వాడీ టీచర్లకు యోగా గురు ఉజ్వల యోగ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో శారీరక శ్రమ లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలను తలెత్తుతున్నాయని వీటిని అధిగమించడంలో ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగా చేస్తూ చిరుధాన్యాలను ఆహారంలో భాగంగా తీసుకోవాలని, ప్రాచీన కాలం నుండి వస్తున్న సాంప్రదాయ బద్ధమైన ఆహారాలను తీసుకోవడం వల్ల అందరం ఆరోగ్యంగా ఉంటామని, కుటుంబంలో ముఖ్యపాత్ర వహిస్తున్న మహిళలు ఆరోగ్యంగా ఉంటే సమాజమే ఆరోగ్యంగా ఉంటుందని కట్టా గాంధీ అన్నారు. ప్రతి ఒక్కరు పోషిక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకొని అంగన్వాడి టీచర్లు ఆరోగ్యంతో పాటు అంగనవాడి స్కూల్ కి వచ్చి చిన్న పిల్లల, గర్భిణీ స్త్రీల యొక్క ఆరోగ్యాలను కాపాడే విధంగా పోషక ఆహారాలను తీసుకునే విధంగా అవగాహన కల్పించాలని మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లతా జయాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి, ఎంపీపీ మెండెం లలిత, పీహెచ్సీ దెందుకూరు డాక్టర్ పృథ్వి, మధిర వన్ సెంటర్ వైద్యాధికారిని హేమలత, సూపర్వైజర్లు జ్యోతి కుమారి, సుజాత, జాన్ బి, నాగ సత్యవతి, అన్నపూర్ణ, శశి షర్మిల, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం

బోనకల్, మార్చి 31 (మనం న్యూస్): మండల పరిధిలోని బోనకల్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థుల వీడుకోలు సమావేశం ఘనంగా నిర్వహించుకున్నారు సమావేశమునకు ముందుగా సరస్వతి పూజను నిర్వహించి అనంతరం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో విద్యార్థులు ఇంతకాలం ఉన్నత పాఠశాలలో చదువుకున్నందుకుగాను మాకు ఎంతో గర్వకారణంగా ఉందని ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు ఈరోజు నుండి పాఠశాలకు రాకుండా ఉండాలంటే ఎంతో బాధగా ఉంటుందని ఆవేదనను వెలగొచ్చారు తొమ్మిదో తరగతి విద్యార్థులు, పదవ తరగతి విద్యార్థులు ఒకరికొకరు బహుమతులను ప్రధానం చేసుకొని ఆనందాలను పంచుకున్నారు అనంతరం బోనకల్ పాఠశాలకు ఈ విద్యా సంవత్సరము 10వ తరగతి విద్యార్థులకు శ్రీ. అయ్యప్ప టైర్స్ నంబూరి నరసింహారావు పరీక్ష ప్యాడ్ లను, స్కేల్, కంపాస్ బాక్స్ అందించారు ఈ సందర్భంగా. బి. రత్నకుమారి ,ఎస్ఎంసి చైర్మన్ గుగులోత్ నాగేశ్వరావు , మరియు కే. శ్రీనివాస్, శారదా , విజయలక్ష్మి ,అందరూ విద్యార్థులకు ఆశీస్సులు అందించారు. పరీక్షలు వ్రా యుటకు సూచనలిస్తూ (ఆల్ ద బెస్ట్) అభినందనలు తెలియజేశారు పరీక్షల నిర్వహణలో ఎవరు భయపడవద్దని బాగా చదువుకొని ధైర్యంగా పరీక్షలను వ్రాయాలని కోరినారు.పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, స్నేహితులు, తల్లిద ండ్రులు పెద్దలు గ్రామ ప్రజలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కరాటే ఆత్మరక్షణకు దోహదపడుతుంది

సత్తుపల్లి టౌన్, మార్చి 31 (మనం న్యూస్): కరాటే ఆత్మ రక్షణకు దోహదపడుతుంది. ప్రస్తుత పరిస్థితుల్లో శారీరక వ్యాయామం ఎంతో అవసరం. చదవంటే మార్కులు, ర్యాంకులు మాత్రమే కాదు. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పోటీ తత్వం, నైతిక, మానవీయ విలువలు పెంపొందించడం చదువులో భాగం కావాలని 15వ పోలీస్ బెటాలియన్ దళాధిపతి జమీల్ పాషా అన్నారు.కరాటే నేషనల్ రిఫరీ పిచ్చయ్య ఆధ్వర్యంలో సత్తుపల్లి విశ్వశాంతి విద్యాలయంలో కరాటే లో శిక్షణ ఇచ్చారు. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అధ్యక్షతన ముగింపు ఉత్సవంలో భాగంగా కరాటేలో శిక్షణ పొందిన విద్యార్థులకు శుక్రవారం పోలీస్ బెటాలియన్ దళాధిపతి జమీల్ భాష ముఖ్యఅతిథిగా హాజరై ప్రశంస పత్రాలు అందజేశారు. సహాయ దళాధిపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ... విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి పాఠశాల కేంద్ర బిందువు కావాలని సూచించారు.. కరాటే నేషనల్ రిఫరీ పిచ్చయ్య మాట్లాడుతూ... విశ్వశాంతి లో విద్యార్థులకు చదువుతో పాటు వ్యాయామం, వ్యక్తిత్వ వికాసంలో భాగంగా కరాటే ,డాన్స్, హ్యాండ్ రైటింగ్ తదితర కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు.జరిగిన కరాటే ప్రదర్శన తోటి విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఆకట్టుకుంది. సత్తుపల్లి బార్ అసోసియే షన్ కార్యదర్శి వెంకట్రావు తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

కారేపల్లి రూరల్, మార్చి 31 (మనం న్యూస్): మండల పరిధిలోని మాదారం పంచాయతీ గోవింద్ తండా గ్రామంలో శుక్రవారం పది లక్షల రూపాయలతో వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ మంజూరు చేసిన రెండు సిసి రోడ్లను కొబ్బరికాయ కొట్టి మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమాశంకర్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే రాములు నాయక్ కట్టుబడి ఉన్నాడని మరొకసారి ప్రస్తుతం మండల వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులతో రుజువైందన్నారు. వైరా నియోజకవర్గంలోని సింగరేణి మండలంలోని ప్రతి మారుమూల తండాను గ్రామాన్ని సైతం అభివృద్ధి చేయడమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్న ఎమ్మెల్యే రాములు నాయక్ ను ప్రజలందరూ ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు సింగరేణి మండలం లో జరగాలంటే రాముల నాయక్ ఎమ్మెల్యేగా గెలవడం అనివార్యమని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, స్థానిక ఎంపీటీసీ భాగం రూప నాగేశ్వరరావు, సొసైటీ వైస్ చైర్మన్ ధరావత్ మంగీలాల్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, నాయకులు అజ్మీర వీరన్న, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, దిశ కమిటీ సభ్యులు,నాయకులు బానోత్ నాగేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యులపై భారాలు

ఖమ్మం, మార్చి 31 (మనం న్యూస్): ఔషధాల (మందుల) ధరలు 12 శాతం, టోల్ గేట్ల వద్ద వసూలు చేసే చార్జీలు 5.5% పెంచటాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసరించుకోవాలని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే వైద్యం పచ్చి వ్యాపారంగా మారి పేదలకు భారమై పోతుంటే, 12% మందులు ధరలు పెంచి పేదల జీవితాలతో చెలగాట మాడటం దారుణ మన్నారు. కరోనా నేపథ్యంలో ఔషధ కంపెనీలు చేసిన దోపిడీ చరిత్రలో కనీవినీ ఎరగని దని అన్నారు.

# క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం

ఇల్లందు, మార్చి 31 (మనం న్యూస్): ఇల్లందు సింగరేణి యాజమాన్యం ప్రెస్ క్లబ్ సభ్యులతో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఏర్పాటు చేశారు సందర్భంగా జీఎం తెలిపిన వివరాల ప్రకారం ఎప్పుడూ ఏదో ఒక వార్త రాస్తూ బిజీగా ఉండే విలేకరులకు ఇదే తరుణంలో సింగరేణి యాజమాన్య అధికారులు తమ విధుల నిర్వహణలో బిజీ బిజీ జీవితాన్ని గడుపుతుంటారు. ఇరువురి శారీరక మానసిక ఉల్లాసానికి ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమం. ఫ్రెండ్లీ క్రికెట్. మ్యాచ్ క్రీడలు మానసిక ఉల్లాసానికి,శారీరక దారుణ్యానికి ఎంతగానో తోడ్పడతాయని సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ యం. షాలేము రాజు తెలిపారు.శుక్రవారం సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి అధికారులు,ఇల్లందు జర్నలిస్టులకు మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. క్రీడలలో గెలుపోటములు సహజమని, గెలిచినవారు గర్వపడకుండా ఓడిన వారు నిరుత్సాహ పడవద్దని సూచించారు. జర్నలిస్టులతో క్రికెట్ మ్యాచ్ ఏర్పాటు చేయడం సంతోషకరమని స్పష్టం చేశారు. ఇదేవిధంగా ప్రతి ఏడాది ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం లోనే ఈ సంవత్సరం శుక్రవారం నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు అనంతరం ఏరియా జియం క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేయగా సింగరేణి అధికారులు జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్నారు.ప్రెస్ జట్టు నిర్ణీత 12 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 92 పరుగులు చేశారు.ప్రెస్ జట్టులో బండారి శేఖర్ 6 ఫోర్లతో 38 పరుగులు చేయగా,సింగరేణి అధికారుల జట్టులో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కె.సాయి స్వరూప్ 8 ఫోర్లతో 46 పరుగులు చేయగా 11.2 ఓవర్లలో సింగరేణి అధికారుల జట్టు



గెలిపించారు.అనంతరం రన్నర్ జట్టు,విన్నర్ జట్టుకు ఏరియా జియం యం.షాలేము రాజు బహుమతులను అందజేశారు. ఎస్ఓటూ జియం మల్లారపు మల్లయ్య,డివైజియం (పర్సనల్) జీవి మోహన్ రావు,డిజియం (ఫైనాన్స్) వెంకట రామచంద్ర, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు జి.శ్రీహరి, కె.సాయి స్వరూప్, గుర్తింపు సంఘ ఉపాధ్యక్షులు ఎస్.రంగనాథ్,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుర్రం రాజేష్,ఎస్.శ్రావణ్ రెడ్డి,పలువురు సింగరేణి అధికారులు,ఉద్యోగులు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

### ఆత్మీయ సమ్మేళనానికి

# కుటుంబ సమేతంగా హాజరు కావాలి

**- సంక్షేమ పథకాల లబ్ధిదారులే ప్రచార సాధకులు అవ్వాలి**
**- సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య**

సత్తుపల్లి, మార్చి 31 (మనం న్యూస్): సత్తుపల్లి మండలంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు టిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనాలో భాగంగా సత్తుపల్లి శాసనసభ్యులు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన ఆహ్వానం పత్రికతో పాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సందేశ కరపత్రాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చేతుల మీదుగా మండల పరిధిలోని బేత్తుపల్లి గ్రామంలో ఆహ్వాన పత్రికలు పంచుతూ ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానం పలికారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ,



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమాలు లబ్ధిదారులు ను గుర్తించి వారి అభిప్రాయ సేకరణతో పాటు గ్రామాలలో ప్రజలకు నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామని, ఈ సందర్భంగా ఆయన తెలిపారు, ఈ సమ్మేళనానికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాత మధు, ఖమ్మం జిల్లా ఎంపీ నామ నాగేశ్వరరావు, జిల్లా చైర్మెన్ లు, ముఖ్య నాయకులు పాటు పలువురు హాజరవుతారని, ఏప్రిల్ 3 తేదిన వేంసూర్ మండలం బీరపల్లి అంకమ్మ దేవాలయం సమీపంలో మరో ఆత్మీయ సమ్మేళనానికి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి హాజరవుతారని, ఈ సమ్మేళనానికి కార్యకర్తలే తోపాటు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరావ్వాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, ఎంపీపీ హైమావతి శంకర్రావు, జడ్పిటిసి సభ్యులు కూసం పూడి రామారావు, శ్రీ లపురెడ్డి హరికృష్ణ రెడ్డి, బేతుపల్లి సర్పంచ్, పాకలపాటి శ్రీనివాసరావు, ఎంపీటీసీల మండల అధ్యక్షులు తుంబూరు కృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ మందపాటి వెంకటరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, గోగులముడి బాలాజీ రెడ్డి, కొండపల్లి రమేష్ రెడ్డి, పెనుబల్లి మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ జన్మ పుణ్యం వల్ల సంక్రమించేదే ఈ మానవ జన్మ

ఖమ్మం రూరల్, మార్చి 31 (మనం న్యూస్): ఖమ్మం రూరల్ మండలంలోని గోళ్లపాడు లోని అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం స్థానిక శ్రీమంతలు అక్షరభ్యత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం ఉమా విచ్చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ గర్భిణీలకు సీమంతం చేయడం అనేది భారతదేశంలో అనాదిగా వస్తున్న ఆచారం. స్త్రీ గర్భవతి అయిన ఏడో నెలలో గానీ సీమంతం వేడుకలు నిర్వహిస్తారు. కుదరని వాళ్ళు వేరే మాసాల్లో నిర్వహిస్తారు. ఎప్పుడూ ఏ శుభకార్యానికి లేని విధంగా ఈ సీమంతం వేడుకల్లో మాత్రం గర్భిణీకి ప్రతి ఒక్కరూ గాజులు తొడిగి.. పండంటి బిడ్డని కనమని ఆశీర్వదిస్తారు. తల్లి సౌభాగ్యాన్ని, పుట్టబోయే బిడ్డ దీర్ఘాయుష్షు కోరుతూ చేసే వేడుక ఈ సీమంతం.ఈ సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పండ్లు, పూలు అందజేసి వారిని ఆశీర్వదించారు. అంగన్వాడి, ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన ఆహార నియమాలు, ఆరోగ్య విషయాలను వారికి సూచించారు. సామలు, కొర్రలు, అరికెలు, జొన్న, సజ్జ రాగి తదితర చిరుధాన్యాల పోషకాలు కలిగిన ఆహారంపై అవగాహన కల్పించారు. పోషణ్ పక్వాడా లోని ప్రధానాంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కళ్లెం వెంకటరెడ్డి, ఎంపీటీసీ సంధ్యారాణి కొప్పుల ఆంజనేయులు, గుండు శ్రీను, ఉపేందర్, మినీ అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారులకు ఊపిరి పోస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్

**- నా చివరి రక్తపు బిందువు చొప్పదండి ప్రజల కోసమే**

**-బిజెపి నేతల అసత్యపు ప్రచారాలను తిప్పికొట్టాలి**

**-చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్**



చొప్పదండి, మార్చి31( మనంన్యూస్): తెలంగాణ ఉద్యమ కాలం నుండి పనిచేసిన యువ తెలంగాణ ఉద్యమకారులను ఎప్పటికప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తిస్తూ వారికి సరైన సమయంలో సరైన పదవులు ఇస్తూ వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఉద్యమకారులకు నేడు ఊపిరి పోస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమేనని చొప్పదండి

ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం చొప్పదండి నియోజకవర్గం లోని జి ఆర్ ఆర్ గార్డెన్స్ లో చొప్పదండి మండల రూరల్ ఆత్మీయుల సమ్మేళన సదస్సు మండల పార్టీ అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దీవెనలు చొప్పదండి నియోజకవర్గం ప్రజలపై ఉండడం వల్లే తాను ఇప్పటివరకు 12 వందల కోట్ల నిధులను తీసుకువచ్చి అభివృద్ధి చేయడం జరిగిందని పేర్కొన్నారు. దేశంలోనే కెసిఆర్ ప్రభుత్వం పని చేసే ప్రభుత్వమని ప్రజల కోసం పథకాలు ప్రవేశపెట్టి నిరుపేద ప్రజానీకానికి కావలసిన అవసరాలను అడగకుండానే ప్రజలకు పథకాలను అమలుపరిచిన ఘనత కేవలం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కు మాత్రమే చెందిందన్నారు. కేసీఆర్ చొప్పదండి ప్రజలపై ఉన్న మమకారంతో అత్యధిక నిధులను ఇచ్చి రాష్ట్రంలోనే చొప్పదండిని ఒక కోనసీమగా మార్చారని తెలిపారు. రాష్ట్రంలో పేరొందిన ప్రసిద్ధి చెందిన దేవాలయంగా గుర్తింపు పొందిన కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయానికి ఇన్నేళ్ల చరిత్రలో అభివృద్ధి చేసిన నాయకుడు గానీ పార్టీ గానీ ఉందా? అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ కొండగట్టు పర్యటనలో ఏకంగా 100 కోట్లు కేటాయించడమే కాకుండా ఇంకా 500 కోట్లు ప్రకటిస్తానని చెప్పడమే కాకుండా వెంటనే జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో 100 కోట్లకు సంబంధించిన జీవోను విడుదల చేసి చొప్పదండి ప్రజలపై ఉన్న, కొండగట్టు అంజన్న దేవాలయం పై ఉన్న ప్రేమను చాటుకున్నారని పేర్కొన్నారు. ఎంపీగా గెలిచిన బిజెపి బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంటుకు గాని చొప్పదండి నియోజకవర్గం కు గాని ఒక్క రూపాయి తెచ్చావా, కరీంనగర్ రైల్వే ఆర్ఓబి లేక ప్రజలు గేటు పడితే గంటల తరబడి ఇక్కడి ప్రజలు నరకయాతన అనుభవిస్తుంటే కనీసం ఆర్ ఓ వి బ్రిడ్జిని తేలేని దద్దమ్మ నీకు మా కెసిఆర్ ను విమర్శించే నైతిక అర్హత ఎక్కడిదని విమర్శించారు. ప్రజలకు ఉపయోగపడే పథకాలను అందిస్తుంటే వాటిపై తప్పుడు ప్రచారం చేస్తున్న బిజెపి కాంగ్రెస్ ఇతర పార్టీల నేతలకు సరైన గుణపాఠం చెబుతూ ఎప్పటికప్పుడు వారు చేసే అబద్ధపు ప్రచారాలను తిప్పికొట్టాలని చొప్పదండి కార్యకర్తలకు రవిశంకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్, మాజీ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, ఎంపీపీ చిలుక రవీందర్, జెడ్పిటిసి మాచర్ల సౌజన్య వినయ్ కుమార్, సింగిల్ విండో చైర్మన్లు వెల్మ మల్లారెడ్డి, మినుపాల తిరుపతిరావు, మార్కెట్ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బంధారపు అజయ్ కుమార్, సర్పంచులు వెల్మ నాగిరెడ్డి, గుంట రవి, తాళ్ల పెళ్లి సుజాత శ్రీనివాస్ గౌడ్, పెద్ది శంకర్, సురేష్, రైతు బంధు అధ్యక్షులు గుడిపాటి వెంకట రమణారెడ్డి, మచ్చ రమేష్ తో పాటు ఎంపీటీసీలు, సర్పంచులు, పలు విభాగాల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను సన్మానించిన మేయర్ పుష్పగుచ్చం అందజేత.....



జిడబ్ల్యూఎంసీ, మార్చి 31, మనం న్యూస్ : వరంగల్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి స్మార్ట్ సిటీ సమావేశంలో పాల్గొనడానికి (ఇంఛార్జి కమీషనర్ గా) ప్రధాన కార్యాలయానికి విచ్చేసిన కలెక్టర్ ప్రావీణ్య ను నగర మేయర్ గుండు సుధారాణి శుక్రవారం కౌన్సిల్ హాల్లో శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చం ను అందజేసి శుభాకాంక్షలు



తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో బల్దియా డిప్యూటీ కమిషనర్ అనిసుర్ రషీద్, జేఏసి అధ్యక్షులు గౌరీ శంకర్, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సిహెచ్ఓ శ్రీనివాస రావు, సిటీ ప్లానర్ వెంకన్న, ఈఈ లు రాజయ్య, బిఎల్ శ్రీనివాస రావు, సంజయ్ కుమార్, డిఈ లు రవి కుమార్, నరేందర్, సంతోష్ బాబు, సారంగం, రవి కిరణ్, స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ





పెద్దపల్లి,మార్చి31(మనంప్రతినిధి):జిల్లా కేంద్రంలో పోతులూరి శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ నిర్మాణానికి పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి శుక్రవారం భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాలాకాలంగా విశ్వబ్రాహ్మణుల చిరకాల కోరికగా నిలిచిపోయిన ఆలయ నిర్మాణ పనులకు పునాది వేయడం సంతోషంగా ఉందన్నారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా ఆలయ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కమిటి సభ్యులకు సూచించారు. ఈకార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ వేదపండితులు చిలుముల వీరాచారి, గొట్టిముక్కుల రామచంద్రంచారి, తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘంఆర్గనైజింగ్‌కార్యదర్శి కందుకూరి ప్రకాష్ (పెద్దన్న),కట్ట సదానందం ఎర్రోజు రాజేంద్రప్రసాద్, కాసర్ల శ్రీనివాస్, జిల్లా గౌరవ అధ్యక్షుడు బస్వపాత్రుని వెంకటనర్సయ్య, రంగు శ్రీనివాస్, భీమోజు సురేందర్, కందుకూరి పూర్ణచారి, శ్రీరామోజు రాజు, విజయగిరి శ్రీను, శ్రీరామోజు నీలయ్య, నూతి తిరుపతి, అధిక సంఖ్యలో విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

# కాలుష్యం వెదజల్లే పరిశ్రమ మాకొద్దు

**- కూచనపల్లి ప్రజల మరో ఉద్యమం**

**- నాడు క్రషర్..నేడు కాలుష్యం**

**- పరిశ్రమ నిర్మాణానికి ఎలాంటి అనుమతుల్లేవ్**

**- చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు**








హుస్నాబాద్,మార్చి 31, మనం న్యూస్: కాలుష్యం వెదజల్లే పరిశ్రమ మాకొద్దు అంటూ హుస్నాబాద్ మండలం కూచనపల్లి గ్రామప్రజలు నిరసన చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. వివరాల్లకెళితే ఏదైనా పరిశ్రమ నిర్మాణం చేపట్టాలంటే ఆయా శాఖల అధికారుల నుండి అనమతులు తీసుకొవాలి. కానీ ఎలాంటి అనుమతులు లేకుండానే హుస్నాబాద్ మండలం కూచనపల్లి గ్రామంలో ఓ భారీ పరిశ్రమకు శ్రీకారం చుట్టాడు ఓ వ్యాపారస్థుడు. దీనికి తోడు ఆయా శాఖ అధికారులు, సిబ్బంది వత్తాసు పలకడంతో గ్రామస్తులు ఉద్యమం చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుపుతున్న వ్యాపారి పై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమంటున్నరు గ్రామప్రజలు. ప్లాస్టిక్ సంబంధిత ఉత్పత్తి పరిశ్రమ పెడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. కానీ సదరు వ్యాపారి గ్రామపంచాయతీ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోలేదు. నిజానికి ఏదైనా పరిశ్రమ పెట్టాలంటే పొల్యూషన్, రెవెన్యూ, పోలీస్, ఫైర్, ఇతర 24 శాఖల నుండి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ అవేవి పట్టించుకోకుండా నన్ను అడిగేవారెవరు అన్నట్టు అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నాడు వ్యాపారి. ఈవిషయమై పలువురు మండల పంచాయతీ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదులు చేసినా వాటిని పట్టించుకోవడంలేదనే ఆరోపణలు లేకపోలేదు.ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న ఆ వ్యాపారి ఏకంగా పెద్ద గోదాంను నిర్మిస్తున్నారని గ్రామ స్తులు తెలుపుతున్నారు. అనుమతులు దేనికి ఇచ్చారో అదే నిర్మించుకోవాలి కానీ ఇలా అక్రమ నిర్మాణాలు చేస్తున్న ఆవ్యాపారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమంటున్నారు గ్రామప్రజలు.

**కూచనపల్లిలో మరో ఉద్యమం.......**

గతంలో ఇదే ప్రాంతంలో ఓ క్రషర్ ఉండేది. దీని కారణంగా 30 సంవత్సరాల పాటు డిటోనేటర్ల పేలుళ్లతో నివాస గృహాలు దెబ్బతిని ఇబ్బంది పడ్డారు. రైతులు కూడా ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారు. తీవ్రమైన కాలుష్యంతో పిల్లలు, మహిళలు, ప్రజలు నాన అవస్థలు పడి చివరికి గ్రామస్థులు ఫిర్యాదులతో క్రషర్ అనుమతులు మూడు సంవత్సరాల క్రితమే అధికారులు రద్దు చేసారు. ఇప్పుడిప్పుడే ఎలాంటి కాలుష్యం లేకుండా జీవిస్తున్నమనుకున్న సమయంలోనే కూచనపల్లి గ్రామప్రజలకు మరో షాక్ తగిలింది. గతంలో క్రషర్‌తో ఇబ్బంది పడితే ఇప్పుడు మళ్ళీ కాలుష్యంతో ఇబ్బంది పడలా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే అక్రమ నిర్మాణాలను తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**గ్రామసభలో తీర్మానం చేసిన అమలవ్వట్లేదు**

కూచనపల్లి గ్రామంలో చేపట్టిన భారీ అక్రమ నిర్మాణం, అక్కడ పెడుతున్న కాలుష్యం వెదజల్లే పరిశ్రమ నిలిపివేయాలని గ్రామ కార్యదర్శి, సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ప్రజలు ఫిర్యాదు చేసారు. గ్రామసభ నిర్వహించి ముక్తకంఠంతో గ్రామస్థులందరూ దీన్ని వ్యతిరేకిస్తూ తీర్మానం చేసిన అమలు మాత్రం అవ్వడంలేదు. ఆ వ్యాపారి ఏవరిని లెక్కచేయకుండా నిర్మాణం కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం దీని నిర్మాణం పూర్తయితే సుమారు 200 గ్రామాల నుండి పాత సమాను, ఇతర ముడి సరుకులు తీసుకువస్తారు. దీన్ని క్రషింగ్ చేసి పైపులు, ఇతర ముడి పదార్థాలు తయారుచేసేందుకు సిద్ధం అవుతున్నారు. దీంతో ఈ ప్రాంతంలో దుర్వాసన, దుమ్ము, దూళీ, వాయు, శబ్ధ కాలుష్యంతో పక్కనే ఉన్న జనవాసాల్లోని ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం లేకపోలేదు. ఈ భారీ అక్రమ నిర్మాణం మూలంగా దీన్ని అనుకుని ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన క్రీడాప్రాంగణం,పల్లెప్రకృతి వనం ఉన్నాయి. అక్రమ నిర్మాణాలతో వాటికి ప్రమాదం ఏర్పడే అవకాశం లేకపోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కూచనపల్లి గ్రామంలో అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని, తమను, తమ గ్రామాన్ని కాలుష్యం కోరల భారిన మళ్ళీ పడకుండాకాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

**పరిశ్రమ నిర్మాణాన్ని నిలిపివేయకపోతే ఆత్మహత్యలే శరణ్యం**

**- గ్రామరైతు కేసిరెడ్డి ప్రతాపరెడ్డి**

కూచనపల్లి గ్రామంలో ఓ వ్యాపారి అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న పరిశ్రమ గోదాం నిర్మాణాన్ని అధికారులు వెంటనే నిలిపివేయాలని లేదంటే మాకు ఆత్మహత్యలే శరణ్యం అవుతాయంటూ గ్రామరైతు కేసిరెడ్డి ప్రతాపరెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికే గ్రామంలో పర్యావరణం దెబ్బతిన్నది. గతంలో క్రషర్ కారణంగా ఎన్నో ఇబ్బందులు పడ్డాం. పర్యావరణం మరోసారి దెబ్బతినకుండా, రైతుల పొలాలకు ముప్పు లేకుండా చూడాల్సిన బాధ్యత గ్రామపంచాయితీ అధికారుల పైనా ఉందన్నారు. అధికారులు వెంటనే స్పందించి కాలుష్య పరిశ్రమ అనుమతులు ఇస్తే వాటిని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేసారు.

# దేశ ప్రజాస్వామ్యాన్ని నిర్మించడానికి గాంధీ కుటుంబం తన రక్తాన్ని చిందించింది

**-ప్రజల సొమ్ము దోపిడీ గురించి రాహుల్ వేసిన ప్రశ్నకు సమాధానం చెప్పలేక భయందోలనకు గురై నియంత తరహాలో అణిచివేసే ప్రయత్నం**

**-ఆదానీ ముసుగులో బిజెపి దేశాన్ని ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తోంది**

**-పార్లమెంటులో అక్రమాలపై చర్చించాలని పట్టుబడితే రాహుల్ పై రాజకీయ కక్షతో అనర్హత వేటు..**

**-మాజీ పార్లమెంట్ సభ్యులు, పిసిసి ప్రతినిధి పొన్నం ప్రభాకర్..**



హనుమకొండ, మార్చి 31, మనం బ్యూరో : హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ని బిజెపి ప్రభుత్వం కుట్ర పూరితంగా ఎంపీ గా అనర్హత ప్రకటించిన నేపథ్యంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో మాజీ పార్లమెంట్ సభ్యులు, పిసిసి ప్రతినిధి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, విద్వేషాలు తొలగిపోయి ప్రేమానురాగాలు పెరిగి దేశమంతా ఒకతాటిపై ఉంది దేశాబివద్ధి జరగాలని ఆకాంక్షిస్తూ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నిర్వహించడం జరిగింది రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర తర్వాతా ఆ అంశం ప్రజల దగ్గరికి తీసుకెళ్లాలని దేశ వ్యాప్తంగా హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహించడం జరిగింది అనేక కార్యక్రమాలతో పాటు ఇటీవలే హిండెన్ బర్గ్ ఆదాని యొక్క ఆస్తులు ఏవిధంగా డొల్ల కంపెనీలతో కత్రిమంగా సస్టించ బడ్డది దానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏవిధంగా సహకరించింది ఇలాంటి అనేక అంశాల మీది నివేదిక ఇవ్వడం జరిగింది ఆదానీ ముసుగులో బిజెపి దేశాన్ని ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తుందని రాహుల్ అప్పుడే చెప్పారన్నారు. హిండెన్ బర్గ్ నివేదికతో మోదీ, ఆదానీ బండారం బయటపడిందని తెలిపారు.మోదీ, అమిత్ షా లు డొల్ల కంపెనీలతో ఆదానీ కంపెనీలు పెట్టుబడులు పెట్టారని, దీనిపై ఈడీ విచారణ చేయాలని ఫిర్యాదు చేసేందుకు వెళితే రాహుల్ ను అడ్డుకున్నారని గుర్తు చేశారు. పార్లమెంటులో అక్రమాలపై చర్చించాలని పట్టుబడితే రాహుల్ పై రాజకీయ కక్షతో అనర్హత వేటు వేశారని చెప్పారు తీవ్రమైన నేర ఆరోపణలు ఎదుర్కొంటున్న బిజెపి ఎమ్మెల్యేలు, మంత్రులపై అనర్హత వేటు ఎందుకు వేయలేదని ప్రశ్నించారు ప్రజల సొమ్ము దోపిడీ గురించి రాహుల్ వేసిన ప్రశ్నకు సమాధానం చెప్పలేక భయందోలనకు గురై నియంత తరహాలో అణిచివేసే ప్రయత్నం మొదలు పెట్టారు పార్లమెంట్ వేదికగా రాహుల్ గాంధీ ఫిబ్రవరి 7 వ తేదిన 2023 న లోక్ సభ సభ్యునిగా సాక్షిగా ఒక ప్రశ్న భారత ప్రధాని నరేంద్ర మోడీని ఆగడం జరిగంది ప్రధాన మంత్రి మీరు ఆదాని ఫ్లైట్ లో వెళ్లి 2014 నుండి ఇప్పటి వరకు పర్యటించిన వివరాలు అంటే ఏ దేశానికి ఆదానిని తీసుకెళ్ళారు ? ఎన్ని దేశాల ద్వారా ఆదానికి మీ ద్వారా లబ్ది చేకూరింది అనే అంశాలను స్పష్టంగా ఫోటోలతో, పత్రికలతో సహా ఆదారాలు చూపెడితే నరేంద్ర మోడీ కి ఆదానికి అంటే బిజిపి చెప్పుకుంటది కదా డబల్ ఇంజన్ సర్కార్ కు భయం పుట్టింది.జరిగినఅటువంటి లావాదేవిలన్ని పూసగుచ్చినట్టు పార్లమెంట్ వేదికగా రాహుల్ గాంధి అదానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఉన్నటువంటి సంభందాలను, అంశాలను చెబితే ప్రధాన మంత్రి జవాబు చెప్పేలేదు. ఆ అంశం మీద మాట్లాడ లేదు, ఒక లోక్ సభ సభ్యునిగా ఉన్నటువంటి హక్కుతో మాట్లాడిన ప్రసంగాన్ని రికార్డింగ్ నుంచి తొలగించి అదాని గురించి లోక్ సభలో ఎక్కడ ప్రస్తావించకుండా చూడడం జరిగింది.లండన్ లొ అక్కడ ఒకరు అడిగిన ప్రశ్నకు రాహుల్ గాంధీ మాట్లాడుతూ మా దగ్గర ప్రజాస్వామ్యిక సమస్యలు ఉన్నాయిని వాటిని మేమే పరిష్కరించు కుంటాం అని అంటే సాక్షాత్తు ఈ దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భారత దేశ సర్వభౌమాదికారాన్ని దెబ్బ తీసున్నాడని అతనిని పార్లమెంట్‌లో మాట్లాడనివ్వకుండా ఒక కుట్ర పూరితంగా రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగా 24 మార్చి నాడు పార్లమెంట్ నుండి బహిష్కరించడం జరిగింది. ఫిబ్రవరి 16 2019 లో కర్నాటక లోని కోలార్ లో రాహుల్ గాంధీ ఎన్నికల ప్రసంగం చేస్తే పూర్ణేష్ మోడీ ఫిర్యాదు చేయడం జరిగింది. పార్లమెంట్ లో రాహుల్ గాంధీ మోడీ ని నిలదీస్తే 9 రోజులకే పూర్నవ్ మోడీ కేసును పునరుద్దరించారు. కర్ణాటకలోని కోలార్ లో ప్రసంగంలో చేసిన వ్యాఖ్యలు సూరత్ లో ఎలా ఉంటాయి ? రాహుల్ గాంధీ, కాంగ్రెస్ భయపడదు భారత్ జోడో యాత్ర సమయంలో నేరుగా ప్రజల వద్దకు వెళ్లి వారి ఆందోళనలు వినడం జరిగింది. మోడీ ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ధ్రువనత, అదాని మరి కొందరు కరోన క్యాపిటలిస్టులకు ప్రయోజనం చేకూర్చడానికి సంస్థలను స్వాదీనం చేసుకోవడం జరుగుతుంది. నేడు దేశ ప్రజలు గమనిస్తున్నారు దేశ విపక్షాలన్నీ దీనిని గమనిస్తున్నారు. నేడు దేశంలో ప్రతిపక్షాలన్నీ మోడీ నియంతత్వాన్ని వ్యతిరేకిస్తున్నాయి. బిజెపి మోడిలు ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్నాయి. ప్రజాస్వామ్యం బతికితేనే దేశం మనుగడ సాగిస్తుంది.

**మోడీ ప్రభుత్వానికి రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ అంటే భయం.....**

ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసేందుకు, నిజాలు మాట్లాడే వారి నోరు మూయించేందుకు పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేసారు. రాహుల్ గాంధీని పార్లమెంట్ నుండి తొలగించడం ద్వారా తమ సమస్య పరిష్కారమవుతుందని మోడీ ప్రభుత్వం భావిస్తున్నారు. ఈ రోజు మీరు నాశనం చేస్తున్న దేశ ప్రజాస్వామ్యాన్ని నిర్మించడానికి గాంధీ కుటుంబం తన రక్తాన్ని చిందించింది. ఈ కుటుంబం భారత దేశ ప్రజల గొంతులను పెంచింది తర తరాలుగా సత్యం కోసం పోరాడిందని అన్నారు.

ప్రధానమంత్రి, కేబినేట్ మంత్రులు, మొత్తం వ్యవస్థ కలిసి ఒక వ్యక్తిని కాపాడటానికి ఇంతగా ఎందుకు ప్రయ త్నిస్తున్నరనేది ప్రజలు ఆలోచించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, వర్ధన్నపేట నియోజకవర్గ కో-ఆర్డి నేటర్ నమిండ్ల శ్రీనివాస్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, ఏఐసిసి మాజీ ప్రధాన కార్యదర్శి బక్క జడ్సన్, మాజీ కార్పొరే టర్ నసీం జాహన్, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మహమ్మద్ అయూబ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఎస్.సి. డిపార్టుమె ంటు చైర్మన్ డాక్టర్ పి రామకష్ణ, జిల్లా ఐఎన్‌టి యుసి చైర్మన్ కూర వెంకట్, ఏఐపిసి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పులి అనిల్ కుమార్,జిల్లా ఒబిసి డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం, జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు పల్లకొండ సతీష్, నాయకులు మహమ్మద్ అంకుష్, తౌటంరవీం దర్,పల్లె రాహుల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, జిల్లా, నగర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వయస్సుతో నిమిత్తంలేకుండా గుండెపోట్లు: మంత్రి



సూర్యాపేట మార్చి 31 మనం ప్రతినిధి: ప్రస్తతం వస్తున్న గుండెపోట్లకు వయస్సుతో నిమిత్తంలేకుండాపోయిందని రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యలయంలో ఏర్పాటు చేసిన సిపిఆర్‌పై అవగాహన, శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... గుండె పోటుకు జీవన విధానంలో మార్పు, వాతవరణంలో మార్పులు, ఆహారపు అలవాట్లు, ప్రకృతికి వ్యతిరేకంగా జరుగుతున్న పరిణామాలు, పని ఒత్తిడి, చేసే పనులలో పోటీ తత్వం, మనిషి ఆశలు వంటి వాటి వలన ఇది సంభవిస్తుందని పేర్కొన్నారు. అయితే ఆకస్మికంగా వచ్చే గుండెపోటును సిపిఆర్ ద్వారా 50 శాతం మరణాన్ని ఆపవచ్చునన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగంలో వేగంగా మార్పులను తీసుకువస్తుందని,గతంతో పోల్చుకుంటే ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరిగిందని, అధిక సంఖ్యలో ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళుతున్నారని తెలిపారు. ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు నడుస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం అధనపు కలె క్టర్ హేమంత్ కేశవ్ మాట్లాడుతూ... కోవిడ్ వైరస్ తర్వాత మారిన పరిస్థితులకు మార్పులు చెందటంతో వయస్సుతో నిమిత్తంలేకుండా గుండెపోటుతో మరణిస్తున్నారని, దీనిని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం సిపిఆర్‌పై శిక్షణ కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, అధనపు కలెక్టర్ ఎస్ మోహన్‌రావు, డిఎంహెచ్ఓ కోటా చలం, డిప్యూటి డిఎంహెచ్ఓ హర్షవర్ధన్, డీఎస్పీ నాగభూషణం, ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్, జిల్లా అసంక్రమిత వ్యాధుల అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

**ధ్యానంతో వత్తిడి తగ్గి ప్రశాంతత లభిస్తుంది: ఎస్పీ**

ధ్యానంతో మనిషిలోని ఒత్తిడి తగ్గి ప్రశాంతత లభిస్తుందని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని అంతటి విజయ్ గార్డెన్‌లో శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో ఉచిత యోగా శిక్షణలో రిటైర్డ్ ఇంటర్‌మిడియట్ రీజనల్ డైరెక్టర్ సుహాసినితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఉరుకుల పరుగుల జీవితంలో పోటీ తత్వం పెరగడంతో ఆకస్మికంగా గుండె పోటుకు కారణం అవుతుందని, ఒత్తిడిని తగ్గించేందుకు ప్రజలు తప్పనిసరిగా యోగ, ధ్యానంచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగభూషణం, డిప్యూటి డిఎంహెచ్ఓ హర్షవర్ధన్, సంస్థ గోవర్ధనగిరి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**రేషన్ దుకాణాల ద్వారా పోస్టల్ బ్యాంకింగ్ సేవలు: అధనపు కలెక్టర్**

రేషన్ దుకాణాల ద్వారా పోస్టల్ బ్యాంకింగ్ సేవలు అందించనున్నట్లు అధనపు కలెక్టర్ ఎస్ మోహన్‌రావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యలయంలో జిల్లా రేషన్ డీలర్లతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు ద్వారా రేషన్ డీలర్లకు బిజినెస్ కరస్పాండెంట్‌గా ఏర్పరచడం జరిగిందని పేర్కొన్నారు. సెంట్రల్ పోస్టల్ డిపార్ట్‌మెంట్ తో రేషన్ డీలర్లతో లావాదేవిలు జరపడానికి సన్నాహం చేస్తుందని, గ్రామీణ ప్రాంతాలలో రేషన్ డీలర్లతో బ్యాంకు సేవలు నిర్వహించేందుకు ఆసక్తి కలిగిన వారు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ సుధర్శన్, ఎఎస్ఓ పుల్లయ్య, డిడిసిఎస్‌లు, రేషన్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని శాఖల సమన్వయంతో శ్రీరామనవమి మహోత్సవాలు విజయవంతం

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 31 (మనం ప్రతినిధి) : శ్రీరామనవమి మరియు సామ్రాజ్య పుష్కర పట్టాభిషేకం మహోత్సవాలు విజయవంతంగా నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్ అనుదీప్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహించి, భద్రాచలం లో రద్దీని తట్టుకోవడానికి అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకొని విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ వివరించారు. భద్రాచలంలో శ్రీరామ నవమి మరియు పుష్కర సామ్రాజ్య పట్టాభిషేకాలకు రెండు రోజులుగా దేశం నలుమూలల నుంచి లక్ష మందికిపైగా తరలివచ్చి ప్రత్యక్షంగా వేడుకలను తిలకించారు.జిల్లా యంత్రాంగం, అన్ని శాఖల సమన్వయంతో భక్తులకు ఎలాంటి చిన్న ఇబ్బంది కూడా కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసింది. భద్రత, పారిశుధ్యం మరియు ఆరోగ్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ఎంతో ప్రశాంత వాతావరణంలో జరిగిందని, దీనిని విజయవంతం చేయడానికి నిర్విరామంగా కృషి చేసిన అన్ని శాఖలకు జిల్లా అధికార యంత్రాంగం కృతజ్ఞతలు తెలియజేస్తోంది. పంచాయితీరాజ్, మిషన్ భగీరథ, ఎన్పిడిసిఎల్, రెవెన్యూ, ఇరిగేషన్, వైద్య, పోలీస్, ఎండోమెంట్ మరియు ఇతర శాఖల చురుకైన భాగస్వామ్యం ఈ కార్యక్రమాన్ని ఎంతో గొప్పగా విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించింది. వేలాదిమంది ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయడం వల్లనే ఇది సాధ్యపడింది.ఉత్సవాల ప్రాంగణాన్ని క్రమం తప్పకుండా శుభ్రపరచడం మరియు క్రిమిసంహారకం చేయడం, పారిశుద్ధ్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల భక్తులు ఎంతో సంతృప్తి ని వ్యక్తం చేశారు.భక్తుల భద్రత విషయంలో పోలీసు శాఖ ఎక్కడా రాజీ పడకుండా భద్రాచలం నలువైపులా పెద్దఎత్తున మోహరించి ఎలాంటి చిన్న సంఘటన చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.గతంలో కంటే చాలా మెరుగ్గా భక్తులకు ఉత్తమమైన అనుభూతిని, సంతృప్తిని అందించడంలో జిల్లా యంత్రాంగం నిబద్ధతతో కృషిచేయడం వల్లనే ఈ కార్యక్రమం విజయవంతం అయింది. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడానికి ఈ విజయం ఒక స్ఫూర్తిగా తీసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉంటుంది.ఈ కార్యక్రమానికి దేశం నలుమూలల నుండి విచ్చేసి విజయవంతం చేసిన భక్తులందరికీ జిల్లా యంత్రాంగం కృతజ్ఞతలు తెలియజేస్తోంది.కార్యక్రమ నిర్వహణకు సహకరించిన అన్ని విభాగాలు, సాంఘిక సంస్థలు, అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులుమరియు సహకరించిన వ్యక్తులు అందరికి జిల్లా కలెక్టర్ అనుదీప్ కృతజ్ఞతలు తెలిపారు.

# నిజామాబాద్

## ఏషియన్ అంతర్జాతీయ పోటీల్లో దుబ్బాక విద్యార్థుల ప్రతిభ

దుబ్బాక, మార్చి 31, మనం న్యూస్: అవకాశం వస్తే జిల్లా, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయే కాదు అంతర్జాతీయ స్థాయి పోటీల్లోనూ రాణిస్తామని మరోసారి నిరూపించారు దుబ్బాక కరాటే విద్యార్థులు. కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ నేతృత్వంలోని దుబ్బాకకు చెందిన విద్యార్థులు ఈనెల 29, 30 తేదీల్లో గోవాలని మనోహర్ పారికర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన మూడవ ఏషియన్ అంతర్జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని తమ సత్తా చాటారు. ఐదు దేశాల నుండి సుమారు నాలుగు వేల మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో దుబ్బాక పట్టణ విద్యార్థులు వివిధ విభాగాల్లో తమ సత్తా చాటి బంగారు పతకం, వెండి పతకాలను సాధించి ఔరా.. అనిపించారు. అండర్ – 12 విభాగంలో సుంకోజు అక్షయకు మతె అండ కాటస్‌లో రెండు బంగారు పతకాలు, ఎంగారి వర్షిణి గోల్డ్‌మెడల్, సిల్వర్ మెడల్, సామలేటి మనస్విని గోల్డ మెడల్, సిల్వర్ మెడల్‌లు సాధించారు. ఈమేరకు వారికి సినీ హీరో సుమన్ అభినందించారు. అనంతరం మాస్టర్ బురాని శ్రీకాంత్‌ను శాలువాతో సన్మానించి ఛాంపియన్‌షిప్ కప్పును అందించారు. అదేవిధంగా వీరిని మలేషియాలో జరిగే మరో అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికచేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మాస్టర్ బురాని శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తే మన దేశంలోనే కాకుండా ఇతర దేశాల్లోనూ బంగారు పతకాలు సాధిస్తామని, ఇందుకు విద్యార్థులకు ప్రభుత్వం తరుపున తగిన సహకారం అందిస్తే బాగుంటుందని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన విద్యార్థులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రైతులు అగ్గితెగులు నివారణకు చర్యలు తీసుకోవాలి

మిరుదొడ్డి, మార్చి 31, మనం న్యూస్: రైతులు వరి పంటను ఆశ్రయిస్తున్న అగ్గితెగులు నివారణకు చర్యలు తీసుకోవడం తప్పనిసరి అని ఏఈఓ సాయి అన్నారు. శుక్రవారం రోజున మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన పలువురు రైతుల పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వరిలో అగ్గితెగులు సోకడం జరుగుతుందని, ముందుగా రైతులు నత్రజని ఎరువులు వేయడం ఆపి ట్రై సైక్లోజోల్ ప్లస్ ప్రోఫి కోనజల్ 200 మి.లీ. ఒక ఎకరానికి 200 లీటర్లలో కలిపి పిచికారీ చేయాలన్నారు. అగ్గితెగులు ఉధృతి అధికంగా ఉన్నట్లయితే ఆజోక్సిస్ట్రోబిన్ ప్లస్ డెఫికనోజోల్ 200 మి.లీ. ఒక ఎకరానికి 200 లీటర్ల నీటి లో కలిపి పంటకు పిచికారీ చేయాలని సూచించారు. రైతుబంధు సమితి కో ఆర్డినేటర్ ప్రభాకర్‌రావు, రైతులు పాప ఆంజనేయులు, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## అర్ధాకలితో అలమటిస్తున్న పేదోడు

చిన్నకోడూరు, మార్చి 31, మనం న్యూస్: రేషన్ కార్డుల కోసం పేదలు చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. రేషన్ కార్డు లేకపోవడంతో రేషన్ బియ్యం తీసుకోలేక పేదోడు అర్ధాకలితో అలమటిస్తున్నాడు. 2017 జూన్ నుండి రాష్ట్ర ప్రభుత్వం ఆహార భద్రత కార్డుల జారీ ప్రక్రియ నిలిపివేయడంతో నిరుపేదలు రేషన్ అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటి వరకు వందల సంఖ్యలో రేషన్ కార్డులు పెండింగ్‌లో ఉన్నాయి. ఎప్పుడు కార్డులు వస్తాయో, ఎప్పుడు రేషన్ తీసుకుంటామో అని అర్హులైన లబ్ధిదారుల కుటుంబాలు ఎదురు చూస్తున్నారు. ఉమ్మడి కుటుంబాలో వేరు కాపురాలు పెట్టిన వారు, కొత్తగా పెళ్లయిన వారు ఇటు రేషన్ కార్డు రాక, అటు సరుకులు అందక ఇబ్బందులు పడుతున్నారు. కార్డులో పేరు మార్పిడి కోసం దరఖాస్తు చేసుకున్న వారికి సైతం ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయలేదు. నేడు కుటుంబ సభ్యుల సంఖ్య ఉన్న వరకు కూడా పూర్తి స్థాయిలో ఉచిత రేషన్ బియ్యం పేదలకు అందడం లేదు. నూతన కార్డులు రాక అర్హులైన పేదలు ఇబ్బందులు పడుతున్నారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ కొత్తగా రేషన్ కార్డులను మంజూరు చేసి ఆహార భద్రత కార్డులను అందించాలని కోరుతున్నారు. మండలంలో నూతన కార్డుల కోసం మీసేవ కేంద్రాలు, పౌరసరఫరాల శాఖ కార్యాలయాల్లో 2014 నుండి ఇప్పటి వరకు కొత్త రేషన్ కార్డుల కోసం 722 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీటిలో 564 రేషన్ కార్డులకు సంబంధించి అప్రూవల్ లభించింది. మిగత 158 దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. మండల పరిధిలో మొత్తంగా కొత్తగా లబ్ధిదారుల కుటుంబ సభ్యుల కోసం 3087 కార్డులలో 4184 మంది చేర్పులకు దరఖాస్తులు రాగా, 1548 మందికే అప్రూవల్ లభించింది. ఇందులో 62 కార్డులు తిరస్కరణకు గురి కాగా మిగిలిన 1477 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. మండల వ్యాప్తంగా 35 రేషన్ షాపులు ఉండగా రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారులు 13, 375, అంత్యోదయ కార్డులు ఉన్న వారు 846, ఆహార భద్రత కార్డులు ఉన్నవారు 12, 529 మంది ఉన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పేదోడి ఆకలిని గుర్తించి రేషన్ కార్డులను జారీ చేయాలని పలువురు కోరుతున్నారు.

## భాస్కరాచారి స్మారకార్థం పరీక్ష సామాగ్రి పంపిణీ

బెజ్జంకి, మార్చి 31, మనం న్యూస్: బెజ్జంకి మండల కేంద్రంలోని జెడ్పి ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు చీలాపూర్ మాజీ సర్పంచ్ భాస్కరాచారి జ్ఞాపకార్థం పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఆంగ్ల ఉపాధ్యాయులు నారోజు రాజగోపాలచారి హాజరై మాట్లాడారు. వ్యక్తి జీవితంలో విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని, విద్యార్థి జీవితానికి తొలిమెట్టు పదవ తరగతి అన్నారు. కావున విద్యార్థులు పట్టుదలతో చదివి పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలన్నారు. ఉత్తమ మార్కులు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద రొడ్డ మల్లేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ పావని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోషకాహారాలతో ఆరోగ్యం పదిలం



సిద్దిపేట అర్బన్, మార్చి 31, మనం న్యూస్: పోషకాహారాలు తీసుకోవడం ద్వారా వ్యాధులకు దూరమై శారీరకంగా ధృఢంగా ఉండడంతోపాటు ఆరోగ్యం పదిలంగా ఉంటుందని పొన్నాల గ్రామ సర్పంచ్ రేణుక శ్రీనివాస్ అన్నారు. పోషణ పక్షోత్సవాలలో భాగంగా సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల అంగన్‌వాడి కేంద్రంలో శుక్రవారం చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గర్భవులు, బాలింతలు, కిశోర బాలికలు చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలన్నారు. చిరుధాన్యాల ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవని, ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్, ఎంపిటిసి మమత యాదగిరి, అంగన్‌వాడి టీచర్లు సరోజన, విజయ, స్వప్న, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉరివేసుకొని వైద్య విద్యార్థి ఆత్మహత్య

- నిజామాబాద్ మెడికల్ కళాశాలలో కలకాలం..
- పూర్తిస్థాయిలో పోలీసుల విచారణ కొనసాగింపు.
- విద్యార్థి ఇంటి బంధువులకు శవం అప్పగింత
- ఇలాంటి సంఘటనలు జరగడం చాలా బాధాకరం
- వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా ఆవేదన



నిజామాబాద్ ప్రతినిధి మార్చి 31 (మనం న్యూస్): నిజామాబాద్ మెడికల్ కళాశాలలో మరో వైద్య విద్యార్థి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నిజామాబాద్ మెడికల్ కళాశాలలో సనత్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. కళాశాలలోని బాయ్స్ హాస్టల్ లో మూడవ అంతస్తులోని 318 నెంబర్ గల రూమ్ లో అర్ధరాత్రి బెడ్ షీట్ తో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వైద్య విద్యార్థులు అభ్యసిస్తున్న మూడు అంతస్తులు భవనం ఉంది. విషయం తెలుసుకున్న వన్ టౌన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. పెద్దపల్లి జిల్లా చెందిన విద్యార్థిగా పోలీసులు గుర్తించారు. కళాశాలలో హర్ష అనే విద్యార్థి మృతి చెంది నెల రోజులు గడవక ముందే మరో విద్యార్థి ఆత్మహత్య పాల్పడడం కళాశాలలో కలకలం లేపింది. విద్యార్థి మృతికి గల కారణాలపై పోలీసులు విచారణ చేపడుతున్నారు. విద్యార్థుల ర్యాగింగా, లేక ఆరోగ్య సమస్యల, ఇంకా ఏమైనా కారణాలు ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు చేపడుతున్నారు. నిజానికి నిజామాబాద్ మెడికల్ కళాశాలలో అభ్యసిస్తున్న వైద్య విద్యార్థులకు అన్ని విధాల వసతులు కలిగి ఉన్నప్పటికీ ఎందుకు ఈ విధంగా విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారని పలు అనుమానాలకు దారితీస్తున్నాయి. నిజామాబాద్ మెడికల్ కళాశాలలో వైద్య విద్యార్థుల సౌకర్యార్థం అన్ని విధాల సదుపాయాలు కల్పించినప్పటికీ, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రత్యేకంగా గదులు ఏర్పాటు చేసినప్పటికీ, ప్రతి సబ్జెక్టుకు సంబంధించిన వైద్య పుస్తకాలు అందుబాటులోకి ఉండడం, వైద్య విద్యార్థులు అనుకున్న సమయానికి పౌష్టికమైన ఆహారం నిజామాబాద్ మెడికల్ కళాశాల అధికారులు అన్ని విధాల అన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ ఇలాంటి సంఘటన జరగడం విచారకరంగా ఉందని మెడికల్ కళాశాల ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, వైద్యులు వైద్య సిబ్బందిలు భావిస్తున్నారు. గత మాసంలో మరో 20 రోజులైతే తన అభ్యసిస్తున్న వైద్య చదువులు పూర్తి కావాల్సి ఉండగానే ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే.

నెలరోజులు కూడా గడపకు ముందు మరో విద్యార్థి ఇలా ఆత్మహత్య చేసుకోవడం నిజామాబాద్ మెడికల్ కళాశాలకు చెడ్డ పేరు రావడం జరుగుతుందని, నిజామాబాద్ మెడికల్ కళాశాల విద్యార్థులకు ప్రత్యేకంగా కొన్ని ఆరోగ్య జాగ్రత్తతో పాటు మానసిక ఒత్తిళ్లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మెడికల్ కళాశాల ప్రొఫెసర్ ,అసిస్టెంట్ ప్రొఫెసర్ అసోసియేట్ ప్రొఫెసర్ ,వైద్యులు వైద్య సిబ్బంది చర్చించుకుంటున్నారు. నిజామాబాద్ మెడికల్ కళాశాల అధికారులు ఆత్మహత్యకు పాల్పడ్డ వైద్య విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం అందజేశారు. ఈ సమాచారాన్ని విన్న మరుక్షణం నుంచి ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు హుటాహుటిన నిజామాబాద్ మెడికల్ కళాశాల లో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి రూమ్ లోకి వెళ్లి చూసిన అనంతరం కన్నీరు ,మున్నీరై, స్పృహ కోల్పోయారు. కొద్దిసేపటికి స్పృహ వచ్చిన తర్వాత ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి తల్లిదండ్రులు ఆవేదనతో కన్నీళ్లు లోమునిగిపోయారు.

**ఇలా జరగడం**

చాలాబాధాకరం.. నిజామాబాద్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా....

భారతదేశంలో ఎక్కడ లేని విధంగా నిజామాబాద్ మెడికల్ కళాశాలలో విద్యార్థులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పిస్తున్నామని, ముఖ్యంగా ఆరోగ్య జాగ్రత్తలు పౌష్టిక ఆహారం, మౌలిక వసతులు, అనుబంధం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో శిక్షణ ఇవ్వడం గానీ, ప్రాక్టికల్స్ పరీక్షలు, థియరీ పట్ల ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, ఇంతటి విద్యార్థులకు సౌకర్యం కల్పించినప్పటికీ ఇలాంటి ఆత్మహత్య సంఘటన జరగడం చాలా బాధాకరమని నిజామాబాద్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనా జిల్లా పోలీస్ శాఖ అధికారులు కళాశాలలో జరుగుతున్న వైద్య విద్యార్థుల ఆత్మహత్యలపై స్పెషల్,(శూన్యంగా) విచారణ చేపట్టాలని వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇంద్రరా పోలీస్ అధికారులకు కోరారు. ఆత్మహత్య చేసుకున్న వైద్య విద్యార్థి శవాన్ని పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు. పోస్టుమార్టం నిర్వహించిన తర్వాత జిల్లా పోలీస్ శాఖ స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది జరుగుతున్న ఆత్మహత్యలపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది.

# రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి



తొగుట, మార్చి 31, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తుందని సొసైటీ ఛైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం తొగుట మండలం కాన్గల్ పిఏసిఎస్ కార్యాలయంలో ఛైర్మన్ హరికృష్ణారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022-2023 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సొసైటీ పరిధిలో రూ.30.37 లక్షలు కొత్తగా రుణాలు అందించినట్లు ఆయన తెలిపారు. గత వర్షాకాలంలో కాన్గల్, రాంపూర్, గుడికందుల, పెద్దమాసంపల్లి, లింగంపేట గ్రామాల్లో పిఏసిఎస్ ఆధ్వర్యంలో 46 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. త్వరలోనే యాసంగి ధాన్యం కొనుగోలు చేపడుతామన్నారు. రానున్న ఖరీఫ్ సీజన్‌లో రైతులకు కోర మాండల్ 20-20 యూరియా అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు యెర్రన్నగారి శ్రీనివాస్‌రెడ్డి, అల్వాల కృష్ణాగౌడ్, ఎన్నం మహిపాల్‌రెడ్డి, లంబాడి కిష్టు, పడిదం శ్రీనివాస్‌రెడ్డి, జీడిపల్లి అంజయ్య, చింతమడక శ్రీధర్, లింగాల నర్సవ్వ, పాతుకుల చిన్న ఎల్లయ్య, సిఈఓ గంగారెడ్డి, సూపర్‌వైజర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట

## ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం



దుబ్బాక టౌన్, మార్చి 31, మనం న్యూస్: దుబ్బాక మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా నిలుపుతామని దుబ్బాక మున్సిపల్ ఛైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి అన్నారు. శుక్రవారం రోజున టియుఎఫ్ఐడిసి నిధులు రూ.4.50 కోట్లతో దాదాపు 5.5 కి.మీ.ల మేర చేపట్టనున్న బిటి రోడ్డు పనులను మున్సిపల్ కమీషనర్ పాతూరి గణేష్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక పట్టణంలో అభివృద్ధి పనుల్లో భాగంగా పట్టణంలో సుమారు 5.5 కి.మీ.ల మేరకు బిటి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, దీని ద్వారా ప్రజలకు రవాణా సదుపాయం మరింత సాఫీగా సాగనుందన్నారు. ఇప్పటికే పట్టణంలో చేపట్టిన మురుగు కాలువల నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయన్నారు. రానున్న రోజుల్లో దుబ్బాక మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ పులిగారి కల్పన, 14వ వార్డు కౌన్సిలర్ ఆస యాదగిరి, మున్సిపల్ ఏఈ పృథ్వీరాజ్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఆస స్వామి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించాలి

నంగునూరు, మార్చి 31, మనం న్యూస్: విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని భూలక్ష్మి మెమోరియల్ ట్రస్టు ఛైర్మన్ శనిగరం కనకయ్య అన్నారు. శుక్రవారం రోజున పాలమాకుల జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ట్రస్టు ఆధ్వర్యంలో ఏఎంసి ఛైర్మన్ రాగుల సారయ్య, రాజగోపాల్‌పేట ఎస్ఐ రాజుగౌడ్‌ల చేతుల మీదుగా పరీక్ష సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వంతోపాటు ఇతర సామాజిక సంస్థలకు చెందిన వారు తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందిస్తున్నారని, వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దాతలు చేసిన సహాయాన్ని మర్చిపోకుండా మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అదేవిధంగా క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నర్మెటలో తాళ్లపల్లి లక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారులు తాళ్లపల్లి శ్రీనివాస్ సహకారంతో 70 మంది విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు, హాల్ టికెట్లను అందించారు. అదేవిధంగా రాజ్‌గోపాల్‌పేట గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో 2011-2012 తరగతి బ్యాచ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు జామెట్రీ బాక్స్, పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌రావు, సర్పంచ్ పంగ కుమార స్వామి, ఎంపిటిసి తులసి పరమేశ్వర్, ఎస్ఎంసి ఛైర్మన్ కవిత, భూలక్ష్మి మెమోరియల్ ట్రస్టు సభ్యులు అంజనీ ప్రసాద్, క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, ఎస్ఎంసి ఛైర్న్ వెంకటేశ్వర రాజు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఎన్ స్వప్నకు గ్లోబల్ ఫ్యాకల్టీ అవార్డు

డిచ్పల్లి మార్చి 31 ( మనం న్యూస్): ఈ సంవత్సరం జాతీయస్థాయిలో బోధనలో, పరిశోధనలలో ప్రతిభకనపరిచిన ఎకనామిక్స్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. స్వప్నను గ్లోబల్ అవార్డు వరించడం తెలంగాణ విశ్వవిద్యాలయానికే గర్వకారణంగా ఉందని ఉపకులపతి ప్రొ. డి. రవీందర్ గుప్తా తెలిపారు.ఈ సందర్భంగా ఆమెను శాలువా, మెమొంటో మరియు పూలమాలతో ఘనంగా సత్కరించారు.భవిష్యత్తులో మరిన్ని అవార్డులు తను అందుకోవాలని విద్యారంగానికి మరింత సేవలందించాలని తెలిపారు.ఈ అవార్డు పట్ల అప్లైడ్ ఎకనామిక్స్ విభాగాధిపతి డా. సంపత్, ఛైర్మన్, బి ఓ ఎస్. డా. ఏ. పున్నయ్య అసోసియేట్ ప్రొఫెసర్ లు డా. నాగరాజు డా. రవీందర్ రెడ్డిలు మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. శ్రీనివాస్ డా. దత్తహరి, న్యాయ శాస్త్ర విభాగాధిపతి డా. స్రవంతి ప్రోగ్రామర్ నవ్య తదితరులు అభినందనలు తెలియజేశారు.

# రాహుల్ గాంధీపై అనర్హత వేటు ముమ్మాటికి కక్ష సాధింపు చర్యే

- నరేంద్రమోడీపై విరుచుకుపడ్డ
- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



నిజామాబాద్ ప్రతినిధి మార్చి 31 (మనం న్యూస్): రాహుల్ గాంధీ పై అనర్హత వేటుకు నిరసనగా జిల్లా కేంద్రాలలో పత్రిక సమావేశాలు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కాంగ్రెస్ భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పత్రిక సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగాలు చేస్తే దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశ సమగ్రతను కాపాడడానికి ఈ దేశాన్ని అభివృద్ధి చేయడానికి ప్రాణాలు అర్పించిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబమని, కానీ ఇప్పుడు దేశంలో బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో మత విద్వేషాలు రెచ్చగొడుతూ నియంతృత్వ ధోరణితో పాలన కొనసాగిస్తున్నారని, దేశాన్ని విచ్ఛిన్నం కాకుండా ఏకం చేయడానికి ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేశారని దానికి ప్రజల నుండి వచ్చిన స్పందనను జీర్ణించుకోలేక నరేంద్ర మోడీ రాహుల్ గాంధీ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నాడని, నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తొమ్మిది సంవత్సరాలుగా నిరుపేద కుటుంబాలు బాగుపడడానికి కావలసిన ఒక్క పని కూడా చేయకుండా, విదేశాలలో ఉన్న నల్లధనాన్ని దేశానికి తీసుకురావడంలో విఫలం అవ్వడమే కాకుండా బడా వ్యాపారవేత్తలైన అదానీ, అంబానీలకు, లలిత్ మోడీ, నీరవ్ మోడీ లకు అండగా నిలిచే విధంగా బిజెపి ప్రభుత్వం పాలన కొనసాగుతుందని ఆయన అన్నారు.మోడీ అధికారంలోకి రాకముందు 50 వేల కోట్ల పెట్టుబడులతో ఉన్న అదాని ఇప్పుడు 10 లక్షల కోట్ల విలువకు ఆయన పెట్టుబడులు పెరగడానికి మోడీ కారణమని ,అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థల నుండి ప్రైవేటు రంగ సంస్థలలో పెట్టుబడులు పెట్టించి ప్రజల ధనన్ని దుర్వినియోగం చేశారని, అదానీ యొక్క షెల్ కంపెనీలలో పెట్టుబడులు పెట్టించి ప్రభుత్వ సంస్థలు నష్టానికి గురికావడాన్ని దేశ ప్రజలు గమనిస్తున్నారని, దాని గురించి పార్లమెంటులో రాహుల్ గాంధీ తో పాటు ప్రతిపక్ష పార్టీలన్నీ జాయింట్ పార్లమెంట్ కమిటీ వేసి ఏ విధంగా బోగస్ కంపెనీలకు అనేకౌంటెడ్ మనీ 23 వేల కోట్లు ఏ విధంగా పెట్టుబడులు పెట్టారో అనే విషయాన్ని ప్రశ్నిస్తారని జాయింట్ పార్లమెంట్ కమిటీని వేయకుండా ఆపడానికి రాహుల్ గాంధీ వాణిని పార్లమెంటులో ఆపడానికి ,రాహుల్ గాంధీ ఎప్పుడో గత శాసనసభ ఎన్నికలలో కర్ణాటకలో చేసిన వాక్యాలను తీసుకొని కేసు పెట్టారని, ఆ సమయంలో లలిత్ మోడీ పంజాబ్ నేషనల్ బ్యాంక్ పెట్టుబడులు దారి మళ్లించాడని,నీరవ్ మోడీ ఐపీఎల్ కుంభకోణంలో పాల్గొని దేశం నుండి పారిపోయాడని వారికి అండగా నిలబడిన మోడీని నిలదీయడానికి రాహుల్ గాంధీ రాజకీయ ఉపన్యాసంలో భాగంగా దొంగలందరికీ మోడీ ఇంటి పేరు ఎందుకు ఉంటుందో అని రాహుల్ గాంధీ ప్రసంగించారని, కర్ణాటకలో రాహుల్ గాంధీ రాజకీయ ప్రసంగంలో భాగంగా ఆ మాటలు అంటే గుజరాత్ లో పూర్ణేష్ మోడీ అనే బిజెపి నాయకుడు 2019లో సూరత్ కోర్టులో 504 కేసు నమోదు చేశాడని, ఆ కేసు చివరికి వచ్చిన సమయంలో పూర్ణేష్ మోడీనే హైకోర్టుకు వెళ్లి కేసుపై స్టే తీసుకువచ్చాడని, కానీ ఆ కేసులో నిందితుడిగా పేర్కొన్న రాహుల్ గాంధీ స్టేట్ తెచ్చుకోవాలా కానీ ఆశ్చర్యంగా కేసు నమోదు చేసిన ఫిర్యాదు దారుడు పూర్ణేష్ మోడీనే హైకోర్టుకు వెళ్లి స్టే తీసుకువచ్చాడని, కానీ ఇప్పుడు పార్లమెంటులో అదానీ మోడీకి ఉన్న సంబంధం గురించి రాహుల్ గాంధీ ప్రశ్నిస్తే ప్రస్తుతం అప్పుడు తీసుకున్న స్టే ని పూర్ణేష్ మోడీ విత్ డ్రా చేసుకొని ఒక నెలలోనే రాహుల్ గాంధీకి శిక్ష పడే విధంగా చేశారని, కానీ రాహుల్ గాంధీ అనుకుని ఉంటే హైకోర్టు నుండి స్టే తెచ్చుకునే వారని, వాయిదాలకు వెళ్లేవారని కానీ ఒక చట్టం పట్ల గౌరవమున్న వ్యక్తిగా రాహుల్ గాంధీ ఎలాంటి స్టేలకు వెళ్లలేదని ఆయన అన్నారు. అదేవిధంగా పార్లమెంటులో సభ్యత్వం రద్దు చేయడానికి రెండు సంవత్సరాల శిక్ష అర్హుడై ఉండాలని కానీ సూరత్ కోర్టు శిక్ష వేస్తూ బెయిల్ ఇచ్చిన కూడా 24 గంటలు గడవక ముందే పార్లమెంటు సభ్యత్వం రద్దు చేశారని, నా రాజకీయ జీవిత అనుభవంలో ఇలాంటి సందర్భం ఎప్పుడు చూడలేదని, ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తున్నారని, ఈ విషయాన్ని కాంగ్రెస్ యేతర విపక్ష పార్టీలన్నీ కూడా ఖండిస్తున్నాయని ఆయన అన్నారు. అంతే కాకుండా రాహుల్ గాంధీ గౌరవానికి ఆటంకం కలిగించే విధంగా ఆయనను రోడ్డుకు ఈడ్చే విధంగా ఏప్రిల్ 22 లోగా ఇల్లు ఖాళీ చేయమనడం అనేది అనేది కుట్రపూరిత చర్యఅని ఆయన అన్నారు. రైతులకు ఏకకాలంలో 72,000 కోట్ల రుణమాఫీ ని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, రైతు కూలీలకు ఉద్యోగ భద్రత కల్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ,కానీ బిజెపి ప్రభుత్వం బడా వ్యాపారులకు 12 లక్షల కోట్ల అప్పులు మాఫీ చేశారని ,బడా వ్యాపారులే అప్పులు చెల్లించలేని పరిస్థితిలో ఉంటే మరి రైతులు ఎలా చెల్లిస్తారని, రైతులకు రుణమాఫీ చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకదానిపై ఒకటి పడుతున్నాయని, రైతులకు కనీస మద్దతు ధర లేదని, రైతులు నష్టపోయే విధంగా నల్ల చట్టాలు రూపొందించారని ,అంతర్జాతీయ పరంగా బ్యారిల్ క్రూడ్ ఆయిల్ ధర 106 రూపాయలు ఉన్న సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పెట్రోల్ 70 రూపాయలు డీజిల్ 50 రూపాయలకు అందించిందని ,కానీ ఇప్పుడు బ్యారిల్ క్రూడ్ ఆయిల్ ధర 60 రూపాయలకు తగ్గిన కూడా బిజెపి ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించకుండా డీజిల్ 100 రూపాయలకు ,పెట్రోల్ 110 రూపాయలకు పెంచిందని, అంతేకాకుండా వంటగ్యాస్ 400 రూపాయలు ఉన్నదానిని 1200 రూపాయలు చేసిందని ఆయన అన్నారు రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయగలరని ,ఆయనను ఇంటి నుండి బయటకు పంపించగలరు కానీ దేశంలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబం రాహుల్ గాంధీ కి ఆశ్రయం కల్పించడానికి సిద్ధంగా ఉందని, మత విద్వేషాల రాజకీయాలను దూరం కొట్టడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, నిన్న నీరవ్ మోడీ రాహుల్ గాంధీ ని లండన్ కోర్టుకు తీసుకువెళ్తానని వాక్యానించాడని అంటే నీరవ్ మోడీకి భారత దేశ న్యాయ వ్యవస్థపై నమ్మకం లేదా అని ఆయన ప్రశ్నించారు.నీరవ్ మోడీకి ఇండియాకు వచ్చే అవకాశం లేదని నీరవ్ మోడీ తడిపా అని ,దేశం నుండి పారిపోయిన ఆర్థిక నేరగాడని,నీరవ్ మోడీ కి ధైర్యం ఉంటే భారత గడ్డమీదికి వచ్చి రాహుల్ గాంధీ గారి పై కేసు పెట్టాలని దానిని చట్ట పరంగా కాంగ్రెస్ పార్టీ ఎదుర్కొంటుందని ఆయన అన్నారు . ప్రస్తుతం ప్రజాస్వామ్య వాదులంతా ఐక్యంగా ఉండాలని ,ప్రజాస్వామ్య పరిరక్షణకు మేధావులందరి అండదండలు కావాలని జీవన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ హందాన్, పిసిసి సీనియర్ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, పిసిసి ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి ,నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు, జగిత్యాల్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ గిరి నాగభూషణం, ముప్ప గంగారెడ్డి, నీరడ్డి భాగ్య, విక్కీ యాదవ్ ,వేణు రాజ్ ,రాజ నరేంద్ర గౌడ్, గడుగు రోహిత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆ జట్టుదే ఐపీఎల్ 16వ సీజన్ టైటిల్: మైకెల్ వాన్



న్యూఢిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్ మెగా టోర్నీ 16వ సీజన్ ఇవాళ సాయంత్రం నుంచి ప్రారంభం కానుంది. సినీ స్టార్ల ప్రదర్శనలతో నరేంద్ర మోదీ స్టేడియం హోరెత్తనుంది. తొలి మ్యాచ్ గుజరాత్ టైటాన్స్ - చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య జరిగింది. కొత్తగా వచ్చిన గుజరాత్ గతేడాది ఛాంపియన్గా నిలిచిన సంగతి తెలిసిందే. అయితే, ఈసారి ఎవరు విజేతగా నిలుస్తారనేది ఆసక్తిగా మారింది. జట్లలో పెనుమార్పులు చోటు చేసుకోవడంతో అభిమానుల్లో ఉత్కంఠ మరింత పెరిగింది. ఈ క్రమంలో ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైకెల్ వాన్ టైటిల్ను ఎగరేసుకుపోయే జట్టేదో వెల్లడించాడు. గతేడాది ఫైనల్లో గుజరాత్ చేతిలో ఓటమిపాలైన రాజస్థాన్ రాయల్స్ ఈసారి విజేతగా నిలుస్తుందని జోస్యం చెప్పాడు. ''ఐపీఎల్ మ్యాచ్ల ప్రారంభం కోసం ఆత్రుతగా ఉన్నా. క్రిక్బజ్తో జట్టు కట్టేందుకు ఎదురుచూస్తున్నా. ఈ సంవత్సరం రాజస్థాన్ రాయల్స్దే. ఈసారి ఐపీఎల్ ట్రోఫీని సొంతం చేసుకునే జట్టు రాజస్థాన్'' అని మైకెల్ వాన్ ట్వీట్ చేశాడు. తొలి ఐపీఎల్ టైటిల్ను రాజస్థాన్ రాయల్స్ గెలుచుకున్న విషయం తెలిసిందే. అప్పటినుంచి ఇప్పటి వరకు మరోసారి విజేత గా నిలవలేకపోయింది. గతేడాది ఫైనల్కు చేరినప్పటికీ.. ఉత్కంఠభరితంగా సాగిన ఆ మ్యాచ్లో గుజరాత్ విజయం సాధించి టైటిల్ను ఎగరేసుకుపోయింది. సంజూ శాంసన్ నాయకత్వంలోని రాజస్థాన్ ఈసారి మాత్రం గట్టిపోటీదారుగా ఉంటుందని, టైటిల్ను సాధించే అవకాశం ఉందని మైకెల్ వాన్ తెలిపాడు. తొలిసారి ఇంగ్లాండ్ సీనియర్ ఆటగాడు జో రూట్ ఐపీఎల్లో ఆడబో తున్నాడు. మిడిలార్డర్లో కీలకమవు తాడని రాజస్థాన్ భావిస్తోంది. ఏప్రిల్ 2న హైదరాబాద్ వేదికగా సన్రైజర్స్ తో రాజస్థాన్ తొలి మ్యాచ్లో తలపడనుంది.

# విరాట్ సమాధానంతో ఆశ్చర్యపోయా..

నేను మాత్రం అలా ముగించా: సర్ఫరాజ్

న్యూఢిల్లీ: టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లితో జరిగిన ఓ సంఘటనను పాకిస్థాన్ మాజీ కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్ తాజాగా గుర్తు చేసుకున్నాడు. 2019 వన్డే ప్రపంచకప్ భారత జట్టుకు విరాట్ కోహ్లి సారథ్యం వహించిన విషయం తెలిసిందే. పాక్కు సర్ఫరాజ్అహ్మద్ కెప్టెన్గా వ్యవహరించాడు. టోర్నీకి ముందు అన్ని జట్ల కెప్టెన్లు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత్ -పాక్ మ్యాచ్పై విలేకర్లు ప్రశ్నలు సంధించారు. అయితే విరాట్ కోహ్లి మాత్రం సుదీర్ఘంగా సమాధానం ఇవ్వగా.. సర్ఫరాజ్ మాత్రం కేవలం ఆరు పదాల్లోనే ముగించేశాడట.''భారత్ - పాక్ జట్ల మధ్య మ్యాచ్లకు హైప్ ఎందుకు ఉంటుంది..? అభిమానులు టికెట్ల గురించి అడిగితే మీరు ఎలా స్పందిస్తారు..? అని మమ్మల్ని అడిగారు. తొలుత విరాట్ను అడగండని నేను చెప్పా. బ్రదర్ తొలుత నువ్వు సమాధానం ఇవ్వొచ్చుగా అని విరాట్ను అడిగా. ఇక విరాట్ కోహ్లి సమాధానం ఇవ్వడం ప్రారంభించాడు. అలాగే కొనసాగుతూ ఉన్నాడు. దీంతో నేను సదరు విలేకరి వైపు తిరిగి.. అతడు




(విరాట్) ఎప్పుడు ఆగుతాడు? అని అడిగా. ఎందుకంటే కోహ్లి పెద్ద పదాలతో ఇంగ్లిష్లో అనర్గళంగా మాట్లాడుతూనే ఉన్నాడు. దీంతో ఇదంతా ఇప్పుడు ఎవరు ట్రాన్స్లేట్ చేస్తారు? అని ఆ సమయంలో అనుకున్నా. చివరికి నేను కూడా 'నా సమాధానం కూడా అదే' అని చెప్పేశా. ఎంతో తెలికైన ప్రశ్న కదా.. ఎందుకు విరాట్ అంత భారీ సమాధానం ఇచ్చాడని ఆలోచించా'' అని సర్ఫరాజ్ తెలిపాడు.

**విరాట్ సమాధానం ఇదీ..**

దాయాదుల పోరుపై ఉత్కంఠను ఎలా చూస్తారనే ప్రశ్నకు విరాట్ కోహ్లి ఇచ్చిన సమాధానం ఏంటంటే.. ''భారత్, పాక్ మ్యాచ్ అంటే ఎప్పుడూ ఆసక్తికరంగా ఉంటుంది. అభిమానులు చూసే దృష్టికోణానికి మేం (ఆటగాళ్లం) చూసే విధానానికి చాలా వ్యత్యాసం ఉంటుంది. మైదానంలోకి అడుగు పెట్టేవరకే భావోద్వేగంతో ఉంటాం. ఎప్పుడైతే మ్యాచ్ కోసం బరిలోకి దిగుతామో ప్రొఫెషనల్ గేమ్ ఆడేందుకు మాత్రమే ప్రయత్నిస్తాం. బౌలర్లు, బ్యాటర్లు తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తారు. ఇతర జట్లతో ఆడినట్లే భావించి మరీ బరిలోకి దిగుతాం. అయితే, స్టేడియంలోని అభిమానుల కేరింతలు, అరుపులు మాపై కొంత ఒత్తిడి తీసుకొస్తుందనడంలో సందేహం లేదు. ఇరు జట్ల సభ్యులం ఇలాగే ఫీల్ అయి మ్యాచ్ ఆడతాం'' అని కోహ్లి చెప్పాడు. చివరికి సర్ఫరాజ్ కూడా ''నా సమాధానం కూడా అదే' అని బదులిచ్చేశాడు.

# ఆ కల తీరిపోయింది.. ఇక అదే మా లక్ష్యం

## కెప్టెన్ హర్దిక్ పాండ్య

న్యూఢిల్లీ: అత్యంత ప్రజాదరణ పొందిన లీగుల్లో ఐపీఎల్ ముందుంటుంది. ప్రస్తుతం ఐపీఎల్ 16వ సీజన్ సిద్ధమవుతోంది. గతేడాది ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య మొదటి మ్యాచ్తో మెగా టోర్నీ ప్రారంభం కానుంది. కెప్టెన్ హర్దిక్ పాండ్య నాయకత్వంలోని గుజరాత్ మరోసారి అత్యుత్తమ ప్రదర్శనతో రాణించాలని ఆశిస్తోంది. ఈ క్రమంలో కెప్టెన్ హర్దిక్ తమ జట్టు ప్రయాణం గురించి మాట్లాడిన వీడియోను గుజరాత్ టైటాన్స్ తన యూట్యూబ్ ఛానల్లో ఉంచింది. తమ ప్రాక్టీస్ను, గతేడాది గుజరాత్ సాధించిన విజయాలను, ఈ సీజన్లో ఎలా ఆడాలని అనుకుంటున్నామనే విషయాలను హర్దిక్ తెలిపాడు.''చిన్నప్పుడు నేను క్లాస్రూమ్లో చేసిన




పనులకు టీచర్ మా నాన్నకు ఫిర్యాదు చేశారు. హర్దిక్ క్లాస్లో ఎప్పుడూ నిద్రపోతుంటాడని చెప్పారు. అయితే మా నాన్న మాత్రం అలాంటి వాటిని కొట్టిపడేశారు. నేను నిద్ర పోవడం లేదు. కల కంటున్నట్లు చెప్పారు. ఎప్పుడూ కలలు కంటూ ఉంటాడన్నారు. మ్యాచ్లు గెలవాలని, అందరి మనసులను గెలవాలని, భారత్ తరపున ఆడాలని, ఐపీఎల్ విజేతగా నిలవాలని, కెప్టెన్గా టైటిల్ను ఎత్తుకోవాలని.. ఇలా కలలు కనేవాడిని. నాకిష్టమైనవారి మార్గదర్శకంలో ఒకదాని తర్వాత మరొకటి కలలు నెరవేరాయి. గత సీజన్ ముగిసిన సంవత్సరం తర్వాత మళ్లీ ఇక్కడికి (ఐపీఎల్) వచ్చా. నా గుజరాత్ టైటాన్స్ ఫ్యామిలీతో కలిశా. ఆటగాళ్లు, కోచ్, సహాయక సిబ్బంది, మేనేజ్మెంట్ మదిలో ఒకటే విషయం ఇప్పుడు మెదులుతోంది. మనం గతేడాదే ట్రోఫీని గెలిచాం. మన కల నెరవేరింది. మరి ఇప్పుడు ఇంకేం సాధించాలి. గతంలో ఏం జరిగిందనేది గుర్తుంచుకోవాలి. ఐపీఎల్ ట్రోఫీని గెలవడం ప్రతి ఒక్కరి కల. అందులో ఎలాంటి అనుమానం లేదు. అది నెరవేర్చుకున్నాం. అయితే కొనసాగించాల్సిన మరో కీలకమైన విషయం మరొకటి ఉంది. అదే నాణ్యమైన క్రికెట్ను ఆడాలి. ఇలాంటి కలకు ముగింపు ఉండదు. ఇప్పుడు ఇదే లక్ష్యంతో ముందుకు సాగుతాం'' అని హర్దిక్ చెప్పాడు.

# తారల తళుకుబెళుకులతో ఘనంగా ప్రారంభమైన ఐపీఎల్-16

## చెన్నై, గుజరాత్ మధ్య తొలి మ్యాచ్

అహ్మదాబాద్: అహ్మదాబాద్ నరేంద్ మోదీ స్టేడియంలో ఓపెనింగ్ సెర్మనీ అరిజిత్ సింగ్ గాన మాధుర్యం, తమన్నా, రష్మిక డ్యాన్స్ పెర్ఫార్మెన్స్తొలి మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ వర్సెస్ చెన్నై సూపర్ కింగ్స్క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన ఐపీఎల్ 16వ సీజన్ కు తెరలేచింది. అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో ఐపీఎల్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ప్రముఖ గాయకుడు అరిజిత్ సింగ్ పఠాన్, బ్రహ్మాస్త్ర తదితర చిత్రాల్లోని గీతాలను ఆలపించి ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. ఆ తర్వాత మిల్కీ బ్యూటీ తమన్నా, అందాల రష్మిక మందన్న తమ డ్యాన్స్ పెర్ఫార్మెన్స్ తో అదరగొట్టారు. పలు హిందీ గీతాలతో పాటు ఊ అంటావా పాటకు తమన్నా ఉత్సాహంగా స్టెప్పులేయగా... ఆ తర్వాత రష్మిక పుష్ప హిట్ సాంగ్స్ తో స్టేడియంలో జోష్ పుట్టించింది. అనంతరం, ఐపీఎల్ ఆరంభ మ్యాచ్ లో తలపడుతున్న చెన్నై సూపర్ కింగ్స్,



గుజరాత్ టైటాన్స్ కెప్టెన్లు మహేంద్ర సింగ్ ధోనీ, హర్దిక్ పాండ్యాలను ప్రత్యేక శకటాలపై స్టేడియం మధ్యలోని వేదిక వద్దకు తీసుకువచ్చారు. అప్పటికే వేదికపై ఉన్న ఐపీఎల్ పాలకమండలి చీఫ్ అరుణ్ సింగ్ ధుమాల్, బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, బీసీసీఐ కార్యదర్శి జై షా.... ఇరు జట్ల కెప్టెన్లకు స్వాగతం పలికారు.

## 'వరల్డ్ కప్ రేసు' నుంచి లంక అవుట్!




కొలంబో: 1996 వరల్డ్ కప్ ఛాంపియన్స్.. 2007, 2011 ప్రపంచకప్ రన్నరప్.. ఇవీ వన్డే క్రికెట్లో శ్రీలంక సాధించిన అద్భుతాలు. అయితే ఇదంతా గతం. కట్చేస్తే .. 2023 వన్డే వరల్డ్ కప్నకు నేరుగా అర్హత సాధించని జట్టుగా లంక అప్రతిష్టను మూటగట్టుకుంది. అర్జున రణతుంగ, అరవింద డిసిల్వా, సనత్ జయసూర్య, మహేళ జయవర్దనే, కుమార సంగక్కర, చమిందా వాస్ సహా ఎందరో హేమాహేమీలను అందించిన శ్రీలంక క్రికెట్ ఇప్పుడు కనీసం వన్డే వరల్డ్కప్కు నేరుగా అర్హత సాధించడంలో విఫలమవ్వడం అందరిని విస్మయపరిచింది.44 ఏళ్ల తర్వాత లంక మళ్లీ వన్డే వరల్డ్కప్లో అడుగుపెట్టడం కోసం క్వాలిఫయర్స్ ఆడాల్సిన దుస్థితి ఏర్పడింది. వరుస ఓటములు లంక అవకాశాలను దెబ్బకొట్టాయి. కాగా రెండు టెస్టులు, మూడు వన్డేలు, మూడు టీ20 మ్యాచ్ల సిరీస్ ఆడేందుకు శ్రీలంక న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లింది.

**అప్పుడలా.. ఇప్పుడిలా అడ్డుకున్న కివీస్**

ఇందులో భాగంగా రెండు టెస్టుల్లో పోరాడి ఓడిన లంక జట్టు.. టీమిండియా-ఆస్ట్రేలియా మధ్య బోర్డర్- గావస్కర్ ట్రోఫీ ఫలితం నేపథ్యంలో ప్రపంచ టెస్టు చాంపియన్షిప్ ఫైనల్ చేరే అవకాశాలను కోల్పోయింది. తొలి మ్యాచ్లో కేవలం రెండు వికెట్లతో ఓటమి పాలైన కరుణ రత్నె బృందం.. రెండో టెస్టులో ఇన్నింగ్స్ 58 పరుగుల తేడాతో పరాజయం పాలైంది.ఇక శ్రీలంక డబ్ల్యూటీసీ ఫైనల్ ఆశలపై నీళ్లు చల్లిన కివీస్.. తాజాగా వన్డే ప్రపంచకప్లో నేరుగా అడుగుపెట్టే అవకాశం లేకుండా చేసింది. తొలి వన్డేలో 198 పరుగులతో ఘన విజయం సాధించిన న్యూజిలాండ్.. శుక్రవారం నాటి మూడో మ్యాచ్లో 6 వికెట్ల తేడాతో జయకేతనం ఎగురవేసింది.

**షనక బృందం అవుట్**

కాగా రెండో వన్డే వర్షం కారణంగా రద్దు కావడంతో సిరీస్ 2-0తో సొంతం చేసుకుంది. దీంతో వన్డే సిరీస్ కోల్పోయిన దసున్ షనక బృందం ప్రపంచకప్-2023 టోర్నీకి నేరుగా అర్హత సాధించే అవకాశం కూడా చేజార్చుకుంది. ఈ క్రమంలో జింబాబ్వేలో జూన్లో జరుగనున్న ఐసీసీ మెన్స్ క్రికెట్ వరల్డ్కప్ క్వాలిఫయర్ ఆడాల్సి ఉంటుంది.కాగా కివీస్తో మూడో వన్డేలో ఓటమితో ఐసీసీ వన్డే సూపర్లీగ్ పాయింట్ల పట్టికలో శ్రీలంక తొమ్మిదోస్థానంలో నిలిచింది. ఇదిలా ఉంటే.. ఎనిమిదో స్థానంలో ఉన్న వెస్టిండీస్కు సౌతాఫ్రికా నుంచి ప్రమాదం పొంచి ఉంది. నెదర్లాండ్స్తో సిరీస్లో సత్తా చాటితే ప్రొటిస్ విండీస్ను వెనక్కినెట్టి రేసులో మరో ముందడుగు వేస్తుంది. కాగా భారత్ వేదికగా అక్టోబరులో వన్డే వరల్డ్కప్-2023 ఈవెంట్ ఆరంభం కానుంది.

## బంగ్లాదేశ్కు షాకిచ్చిన ఐర్లాండ్..



ఛటోగ్రామ్: చటోగ్రామ్ వేదికగా బంగ్లాదేశ్తో జరిగిన మూడో టీ20లో 7వికెట్ల తేడాతో ఐర్లాండ్ సంచలన విజయం సాధించింది. వరుసగా మూడో టీ20లో గెలిచి సిరీస్ను క్లీన్స్వీప్ చేయాలన్న బంగ్లా ఆశలకు ఐరిష్ జట్టు కళ్లెం వేసింది. 125 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఐర్లాండ్.. మూడు వికెట్లు కోల్పోయి కేవలం 14 ఓవర్లలోనే ఛేధించింది.ఐర్లాండ్ బ్యాటర్లలో పాల్ స్టిర్లింగ్ విధ్వంసం సృష్టించాడు. 41 బంతులు ఎదుర్కొన్న స్టిర్లింగ్ 10 ఫోర్లు, 4 సిక్సులతో 77 పరుగులు చేశాడు. ఇక తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ కేవలం 124 పరుగులకే కుప్పకూలింది. బంగ్లా బ్యాటర్లలో షమీమ్ హొస్సేన్(51) మిగితా బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు.ఐర్లాండ్ బౌలర్లలో మార్క్ అదైర్ మూడు వికెట్లతో బంగ్లా పతనాన్ని శాసించగా.. మాథ్యూ హంఫ్రీస్ రెండు, హాండ్, హ్యారీ టెక్టర్, వైట్, డెలానీ తలా వికెట్ సాధించారు. ఇక తొలి రెండు మ్యాచ్లో విజయం సాధించిన బంగ్లాదేశ్.. మూడు మ్యాచ్ల సిరీస్ను 2-1 తేడాతో సొంతం చేసుకుంది.కాగా టోర్నీ ఆసాంతం అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన బంగ్లా కెప్టెన్ షకీబ్కు ప్లేయర్ ఆఫ్ది మ్యాచ్ అవార్డు లభించింది. కాగా ఐర్లాండ్కు బంగ్లాదేశ్పై 14 ఏళ్ల తర్వాత ఇదే తొలి టీ20 మ్యాచ్ విజయం. బంగ్లాపై చివరగా 2009 టీ20 వరల్డ్కప్లో ఐర్లాండ్ విజయం సాధించింది.

# స్టార్ హీరోల రికార్డులు గల్లంతు

లవ్ స్టోరీలు చేస్తూ హిట్స్ ఇస్తూ పక్కింటి కుర్రాడి ఇమేజ్ తోనే స్టార్ హీరో అయ్యాడు నాని. నేచురల్ స్టార్ నానిగా సినీ అభిమానులతో ప్రేమగా పిలిపించుకునే నాని, ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ అయ్యాడు. కథని నమ్మి, కొత్త దర్శకుడిని నమ్మి, కెరీర్ హైయెస్ట్ బడ్జెట్ తో రిస్క్ చేసిన నానికి సాలిడ్ హిట్ దొరికేసింది. దసరా సినిమాతో ఆడియన్స్ ముందుకి వచ్చిన నాని, మొదటి రోజు సెన్సేషనల్ ఓపెనింగ్స్ ని రాబట్టాడు. ముందు నుంచే అంచనాలు భారీగా ఉండడం, నాని అగ్రెసివ్ గా దసరా సినిమాని ప్రమోట్ చెయ్యడం, స్టెల్లార్ కాస్టింగ్ పెర్ఫార్మెన్స్, హ్యూజ్ టెక్నికల్ సపోర్ట్, రా ఎమోషన్స్, రూటెడ్ స్టోరీ, క్యాచీ సాంగ్స్, డెబ్యు డైరెక్టర్ సాలిడ్ మేకింగ్ ఇన్ని కలిసి దసరా సినిమాని 'ది బెస్ట్' గా మార్చాయి. క్లైమాక్స్ ఇచ్చిన గూస్ బంప్స్ స్టఫ్ నుంచి బయటకి వచ్చిన ఆడియన్స్ అదే టాక్ ని స్ప్రెడ్ చెయ్యడంతో, దసరా ఈవెనింగ్ అండ్ నైట్ షోస్ కంప్లీట్ గా ప్యాక్ అయ్యాయి. దీంతో నాని ఓవరాల్ గా 38 కోట్ల గ్రాస్ ని రాబట్టి సెన్సేషన్ క్రియేట్ చేశాడు. స్టార్ హీరోల రేంజ్ కలెక్షన్స్ ని నాని ఒక కొత్త దర్శకుడితో రాబట్టడం అంటే మాటలు కాదు.ఓవర్సీస్ లో వన్ మిలియన్ ని చేరువలో ఉన్న దసరా సినిమా ఒక మాస్





ఉపోరియానే క్రియేట్ చేసింది. తెలుగు రాష్ట్రాలలోని కొన్ని సెంటర్స్ లో అయితే కొంతమంది స్టార్ హీరోల రికార్డులని దసరా సినిమా బ్రేక్ చేసి, నానిని టైర్-2 నుంచి టైర్ 1 లోకి ఎంటర్ అయ్యేలా చేసింది. ఓవర్సీస్ లో భారి బడ్జెట్ తో రూపొందిన, స్టార్ హీరోల సినిమాలని మించి దసరా సినిమా రాబట్టింది. థియేటర్ బిజినెస్ 50 కోట్ల వరకూ జరిగింది, మొదటి రోజే ఆల్మోస్ట్ సగం రికవర్ అయిపోయింది కాబట్టి బ్రేక్ ఈవెన్ మార్క్ ని రీచ్ అవ్వడానికి దసరా సినిమాకి ఎక్కువ టైం పట్టకపోవచ్చు. రేపు, ఎల్లుండి కూడా వీకెండ్ డేస్ కాబట్టి దసరా బుకింగ్స్ మరింత పెరిగే ఛాన్స్. సో ఇప్పుడున్న ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం దసరా సినిమా మండే నుంచి ప్రాఫిట్స్ లోకి ఎంటర్ అవ్వనుంది. ఎట్లైతే, అట్లయ్యింది చూసుకుందాం అని డేర్ చేసిన నాని మొత్తానికి పాన్ ఇండియా హిట్ ని గుంపగుత్తగా లేపేసాడు.

## బతుకమ్మ పాటలో

# సందడి చేసిన పూజ హెగ్డే!

సల్మాన్ ఖాన్ హీరోగా 'కిసీ కా భాయ్ కిసీ కి జాన్' సినిమా రూపొందింది. ఇది 2014లో అజిత్ చేసిన 'వీరమ్' సినిమాకి రీమేక్. శివ దర్శకత్వం వహించిన ఈ సినిమా, తమిళంలో భారీ విజయాన్ని సాధించింది. అత్యధిక వసూళ్లను సాధించిన అజిత్ సినిమాలలో ఇది ఒకటిగా నిలిచింది. మాస్ యాక్షన్ తో పాటు బలమైన ఫ్యామిలీ ఎమోషన్స్ ఉన్న సినిమా ఇది. అలాంటి ఈ సినిమానే సల్మాన్ హీరోగా హిందీలో రీమేక్ చేశారు. ఏప్రిల్ 21వ తేదీన ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయను న్నారు. సల్మాన్ సొంత బ్యానర్లో నిర్మితమైన ఈ సినిమాకి, ఫర్హాద్ దర్శకత్వం వహించాడు. తాజాగా ఈ సినిమా నుంచి ఒక పాటను రిలీజ్



చేశారు. 'బతుకమ్మ' నేపథ్యంలోఈపాట సాగడం విశేషం. సల్మాన్ .. వెంకటేశ్ .. పూజ హెగ్డే .. భూమికపై ఈ పాటను చిత్రీకరించారు. కలర్ఫుల్ గా సాగిన ఈ పాటకి కొరియోగ్రఫీ బాగుంది. జగపతిబాబు.. భాగ్యశ్రీ..మాళవికనాయర్ ముఖ్యమైన పాత్రలను పోషించిన ఈ సినిమా లో,ఒక పాటలో చరణ్ మెరవనుండటం విశేషం.

మనం సినిమా

## ఉస్తాద్ డైరెక్టర్కు పవన్ స్పెషల్ విషెస్




షాక్ సినిమాతో డైరెక్టర్గా టాలీవుడ్లో అడుగుపెట్టాడు హరీష్ శంకర్. మొదటి సినిమానే మంచి థ్రిల్లింగ్ గా తీసి.. పర్వాలేదు అనిపించుకు న్నాడు. ఈ సినిమా ఆశించినంత ఫలితాన్ని అయితే అందుకోలేదు కానీ.. హరీష్ కు మంచి అవకాశాలను అందించింది. ఇక హరీష్ కెరీర్ లోనే బిగ్గెస్ట్ హిట్ గా నిలిచింది గబ్బర్ సింగ్. పవన్ కళ్యాణ్ ఈ సినిమా కన్నా ముందు వరుస ఫ్లాపులతో ఉన్నాడు. ఒక్క హిట్.. ఒకేఒక్క హిట్ కోసం పవన్ అభిమానులు సైతం ఎదురుచూస్తున్న తరుణంలో హరీష్ శంకర్.. గబ్బర్ సింగ్ ను అనౌన్స్ చేశాడు. అప్పటికే హరీష్ రవితేజతో మిరపకాయ్ సినిమా తీసి మంచి మాస్ హిట్ ను అందుకున్నాడు. దీంతో గబ్బర్ సింగ్ పై అంచనాలు ఆకాశాన్నీ తాకాయి. అనుకున్నట్లే ఆ అంచనాలను హరీష్ అందుకున్నాడు. పవన్ కెరీర్ లో బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ తో పాటు భారీ కలక్షన్లను రాబట్టింది గబ్బర్ సింగ్.నేను ట్రెండ్ ఫాలో అవ్వను.. ట్రెండ్ సెట్ చేస్తాను అని పవన్ తోనే ట్రెండ్ సెట్ చేశాడు హరీష్ శంకర్. ఇక ఆ సినిమా తరువాత మళ్లీ పవన్ తో హరీష్ జత కట్టిన సినిమా ఉస్తాద్ భగత్ సింగ్. ప్రస్తుతం ఈ సినిమా సెట్స్ పై ఉంది. త్వరలోనే పవన్ ఈసినిమా షూటింగ్ లో పాల్గొననున్నాడు. ఇకపోతే నేడు హరిశ శంకర్ పుట్టినరోజు. కాగా, పవన్ కళ్యాణ్, తన ఉస్తాద్ డైరెక్టర్ కు స్పెషల్ గా విష్ చేశాడు. ప్రేక్షకుల నాడీ.. నవతరం అభిరుచులు తెలిసిన దర్శకుడు శ్రీ హరీష్ శంకర్. ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. తెలుగు భాష, రచనలపైనా, కళల గురించి చక్కటి అవగాహన ఉన్న దర్శకుడు శ్రీ హరీష్ శంకర్. భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షిస్తున్నాను అంటూ ట్వీట్ చేశాడు. ప్రస్తుతం ఈ ట్వీట్ నెట్టింట వైరల్ గా మారింది. మరి ఈ సినిమాతో హరీష్ శంకర్ ఎలాంటి విజయాన్ని అందిస్తాడో చూడాలి.

## అలాంటివాళ్లను చూస్తే నాకు నవ్వొస్తుంది: రవితేజ



ఈ మధ్య కాలంలో ఆసక్తిని రేకెత్తిస్తున్న ప్రాజెక్టుగా రావణాసుర' కనిపిస్తోంది. రవితేజ హీరోగా ఈ సినిమాను సుధీర్ వర్మ రూపొందించాడు. ఈ సినిమా అప్ డేట్స్ చూస్తే, రవితేజ మార్క్కి భిన్నమైన రూట్లో ఈ సినిమా ఉందనే విషయం అర్థమవుతుంది. నెగెటివ్ షేడ్స్ కలిగిన పాత్రను రవితేజ చేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఏప్రిల్ 7వ తేదీన ఈ సినిమా రిలీజ్ కావడంతో, ప్రమోషన్స్ తో రవితేజ బిజీగా ఉన్నారు. తాజా ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ ... 'గతంలో జరిగిన అవమానాలుగానీ .. ఫెయిల్యూర్ లు గానీ .. సక్సెస్ లుగానీ ఇవేమీ నేను పట్టించుకోను .. గుర్తుపెట్టుకోను. ఆ రోజున నన్ను ఇలా అన్నారు అనేసి ప్రతీకారాలు తీర్చుకునే పనులు పెట్టుకోను' అని అన్నారు. 'చాలామంది చాలా కష్టాలు పడ్డామని చెప్పుకుంటూ ఉంటారు .. అంతకు మించిన కామెడీ మరొకటి లేదు. ఎవరి కోసం ఎవరు కష్టపడ్డారు? .. ఎదగడం కోసం ఎవరి కష్టాలు వారు పడ్డారు. దానివలన వేరే వాళ్లకి ప్రయోజనం ఏముంటుంది? అందుకే అలా చెప్పుకునేవారిని చూస్తే నాకు నవ్వొస్తూ ఉంటుంది' అని చెప్పుకొచ్చారు.

# రామారావు విశ్వరూపానికి సిద్ధమవ్వండి..





ఎన్టీఆర్ 30 అనౌన్స్ చేసిన రోజు నుంచే అంచనాలు భారీగా ఉన్నాయి. ఆచార్య ఫ్లాపైనా దాని ప్రభావం మాత్రం ఈ పై పడకుండా చూసుకుంటున్నారు కొరటాల. పైగా తారక్ కూడా ఈ దర్శకుడిని పూర్తిగా నమ్మేసారు. మార్చ్ 31 నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుంది. హై ఓల్టేజ్ యాక్షన్ డ్రామాగానే ఈ చిత్రం వస్తుంది.ముందు పాన్ ఇండియన్అనుకున్నా.. ఇప్పుడది పాన్ వరల్ మూవీ అవుతుంది. హాలీవుడ్ టెక్నీషియన్స్ ఒక్కొక్కరుగా వచ్చి ఎన్టీఆర్ 30లో జాయిన్ అవుతున్నారు. ఆ మధ్య మిషన్ ఇంపాజిబుల్ స్టంట్ కొరియోగ్రఫర్ కెన్నీ బేట్స్ జాయిన్ అవ్వగా.. ఈ మధ్యే ఆక్వామెన్ సహా చాలా సీ బ్యాక్ డ్రాప్ లకు పని చేసిన వీఎఫ్ఎక్స్ సూపర్వైజర్ బ్రాడ్ మిన్నిచ్ జాయిన్ అయ్యారు. కథ ఎంత బలంగా ఉన్నా.. దాన్ని స్క్రీన్ మీద చూపించడానికి అంతే బలమైన టీం ఉండాలని నమ్ముతున్నారు కొరటాల. అందుకే క్వాలిటీ విషయంలో తగ్గట్లేదీయన. ఈ నేపథ్యంలోనే ఇండియాలోనే బెస్ట్ టెక్నీషియన్స్తో పాటు.. హాలీవుడ్ నుంచి తీసుకొస్తున్నారు. ఇదంతా పాన్ వరల్ స్థాయిలో ఎన్టీఆర్30 విడుదల చేయడానికే అని అర్థమవుతుంది.కొరటాల గత లతో పోలిస్తే ఇందులో హింస కూడా ఎక్కువగానే ఉండబోతుంది. తాజాగా దీనికోసం ఓ ట్యాంకర్ నిండా ఫేక్ బ్లడ్ తీసుకొచ్చారు. ఇప్పటి వరకు తారక్ కెరీర్లోనే లేనంత మాస్ బొమ్మ లోడింగ్ అవుతుందని ఇవన్నీ చూస్తుంటే అర్థమవుతుంది. ఏప్రిల్ 5, 2024న రిలీజ్ కానుంది. జాన్వీ కపూర్ ఇందులో హీరోయిన్.

## బాలీవుల్లో నైతిక విలువలు లోపించాయి: కాజల్



బాలీవుడ్ చిత్ర పరిశ్రమపై కీలక వ్యాఖ్యలు చేశారు నటి కాజల్ అగర్వాల్. బాలీవుడ్లో నైతికత లోపించిందని.. దక్షిణాది చిత్ర పరిశ్రమలో ఉన్న విలువలు అక్కడ లేవని అన్నారు. ఓ జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న కాజల్ 'దక్షిణాది సినిమాలు వర్సెస్ బాలీవుడ్' అనే అంశంపై ఈ మేరకు స్పందించారు. టాలెంట్ ఉంటే దక్షిణాది ప్రేక్షకులు తప్పకుండా అంగీకరిస్తారని అన్నారు.''నేను ముంబయి అమ్మాయిని. పుట్టి, పెరిగిందంతా ఇక్కడే. అయితే.. నా కెరీర్ మొదలైంది హైదరాబాద్లో. తమిళం, తెలుగు సినిమాల్లోనే నేను ఎక్కువగా పనిచేశాను. బాలీవుడ్లో కొన్ని సినిమాలు చేసినప్పటికీ హైదరాబాద్, చెన్నై నగరాలనే నివాసంగా భావిస్తుంటా. అది ఎప్పటికీ మారదు. దక్షిణాది చిత్రపరిశ్రమలో స్నేహపూర్వక వాతావరణం ఉంటుంది. టాలెంట్ ఉంటే ఎవరినైనా ప్రేక్షకులు ఆదరిస్తారు. అద్భుతమైన దర్శకులు, టెక్నీషియన్స్ అక్కడ ఉన్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో మంచి కంటెంట్ వస్తుంటుంది. హిందీ మా మాతృభాష. బాలీవుడ్ సినిమాలు చూస్తూ పెరిగాం. బీటౌన్లోనూ నేను మంచి సినిమాల్లో నటించా. కానీ, దక్షిణాది పరిశ్రమలో ఉన్న నైతికత, విలువలు, క్రమశిక్షణ బాలీవుడ్లో లోపించాయని నేను భావిస్తున్నా'' అని కాజల్ అన్నారు. కాజల్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. పలువురు బీటౌన్ అభిమానులు ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోషల్మీడియా వేదికగా ట్రోల్స్ చేస్తున్నారు.

## నటిని అవుతానంటే ఇంట్లోవాళ్లు సపోర్ట్ చేయలేదు: మృణాల్ ఠాకూర్



ఇండస్ట్రీలో అడుగుపెడ తానంటే కుటుంబసభ్యులు తనకు సపోర్ట్ చేయలేదని నటి మృణాల్ ఠాకూర్ తెలిపారు. పరిశ్రమలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతాయోనని వాళ్లు భయపడ్డారని ఆమె అన్నారు. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈరోజు నేను ఈ స్థాయిలో ఉన్నానంటే అందుకు నా తల్లిదండ్రులకు ధన్యవాదాలు చెప్పాలి. ఎందుకంటే, సినిమా పరిశ్రమ, ఇక్కడి వాతావరణంపై వాళ్లకు ఎన్నో భయాలు ఉన్నాయి. దాంతో నేను పరిశ్రమలోకి వస్తానంటే మొదట్లో అంగీకరించలేదు. ఆ తర్వాత వాళ్లకు నా ఇష్టం అర్థమైంది. టీవీ సీరియల్స్లో మంచి పాత్రలు పోషించి, అనంతరం మరాఠీ సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చాను. నేను పోషించే పాత్రల పట్ల ఇంట్లో వాళ్లు సంతోషంగా ఉన్నారు. నా విషయంలో గర్వపడుతున్నారు'' అని ఆమె తెలిపారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.